సూర్య 18వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

గురువారం | 2 జనవరి 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 72
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, పుష్యమి మాసం శుద్ధ తదియ రా.తె.1.8 వరకు, శ్రవణం రా.11.10, వర్జ్యం రా.తె.3.2 నుంచి 4.35 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.10.29 నుంచి 11.14 వరకు తిరిగి మ.2.56 నుంచి 3.40 వరకు

## తొలిరోజే రైతన్నపై కేంద్రం
# వరాల జల్లు



- పీఎం ఫసల్ బీమా యోజన కేటాయింపులు పెంపు
- కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం
- ప్రధాని నేతృత్వంలో సీసీఈఏ భేటీ
- ఎరువుల బస్తాను రూ.1,350 చొప్పున ఇచ్చేందుకు రూ.3,850 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ
- 2025 మొదటి క్యాబినెట్ భేటీ రైతుల శ్రేయస్సు కోసం అంకితం అంటూ మోడీ ట్వీట్లు

6లో

నూతన ఏడాది ప్రారంభమైన తొలి రోజే దేశవ్యాప్తంగా రైతన్నలపై కేంద్రం వరాల జల్లు కురిపించింది. రైతాంగ సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృా ఎష్టిసారించి, కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది. దీనివల్ల దేశవ్యాప్తంగా రైతన్నలకు మేలు చేకూరుతుందని చెప్పవచ్చు.



## 2025 లాభాల్లో
# స్టాక్ మార్కెట్లు



5లో

- 368 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 98 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- 3.26 శాతం లాభపడ్డ మారుతి షేరు విలువ

## సైబర్ నేరాలకు
# అడ్డా వాట్సప్



6లో

కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖ నివేదికలో వెల్లడి

ఈ ఇంటర్నెట్ యుగంలో సైబర్ నేరాలు నానాటికీ పెరిగిపోతున్నాయి. రోజుకో కొత్త పంథాలో నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. భారీ లాభాల పేరుతో ఆశజూపడం లేదా డిజిటల్ అరెస్టుల పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తూ డబ్బులు గుంజుతున్నారు.

# సంజయ్ రౌత్‌పై కార్యకర్తల దాడి?



6లో

- ఉద్ధవ్ థాక్రే నివాసంలోనే ఘటన
- రౌత్ ను గదిలో బంధించిన కార్యకర్తలు!
- వార్తలపై స్పందించని మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్

## జమిలి ఎన్నికలు ఫెడరల్ స్ఫూర్తికి
# వ్యతిరేకం కాదు

- యుసిసి కూడా త్వరలోనే అమలు
- రాజ్యాంగాన్ని, దేశాన్ని గౌరవించనివారు అర్థం చేసుకోలేరు
- కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్

జమిలి ఎన్నికలు దేశానికి చాలా అవసరమని.. ప్రాక్టికల్ గా చూస్తే దేశ హితం కోసం అలా చేయక తప్పదని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ అన్నారు. జనవరి 8, 2025 న జాయింట్ పార్లమెంటరి కమిటీ జమిలి ఎన్నికల అంశంపై చర్చలు ప్రారంభిస్తుందని ఆయన తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృాఎత్వంలోని కేంద్ర ప్రభుత్వం యూనిఫామ్ సివిల్ కోడ్ ని కూడా అమలు పరిచేందుకు కసరత్తు చేస్తోందని చెప్పారు.



6లో

## దేవాలయాల ధ్వంసానికి గవర్నర్ ఆదేశాలు



6లో

- ఎల్‌జిపై ఢిల్లీ సిఎం సంచలన ఆరోపణలు
- ఆతిషి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని తిప్పి కొట్టిన గవర్నర్

ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిషి మార్లేనా సింగ్ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాపై సంచలన ఆరోపణలు చేశారు. గవర్నర్ సక్సేనా ఏర్పాటు చేసిన ఒక కమిటీ హిందూ, బౌద్ధ దేవాలయాలను ధ్వంసం చేసేందుకు ఆదేశాలు జారీ చేసిందని ఆమె చెప్పారు.

## తెలంగాణలో రికార్డ్ స్థాయిలో మద్యం అమ్మకాలు




- డిసెంబర్ నెలలో రూ.3,805 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు
- డిసెంబర్ 23 నుంచి 31 వరకే రూ.1,700 కోట్ల అమ్మకాలు
- డిసెంబర్ 30న ఒక్కరోజే రూ.402 కోట్ల సేల్స్

వివరాలు-3లో

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

# ట్రాక్‌లోకి పోలవరం

- 2024 హిస్టారికల్ ఇయర్
- సినిమా గురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదు
- ఆరు నెలల్లో వేల కోట్ల పెట్టుబడులు
- మీడియాతో సీఎం చిట్ చాట్
- రూ. 24 కోట్ల సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదల
- నూతన సంవత్సరంలో సీఎం చంద్రబాబు తొలి సంతకం
- 1,600 మంది పేదలకు అందనున్న ఆర్థికసాయం

2024 చాలా హిస్టారికల్ ఇయర్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌పై మరోసారి విరుచుకుపడ్డారు.



2లో

## బీసీ ఉద్యమానికి కవితకు
# సంబంధం ఏమిటి



2లో

- బీసీల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్ వాళ్లకు లేదు
- తెలంగాణలో జరుగుతున్న బీసీ ఉద్యమాన్ని హైజాక్ చేసే ప్రయత్నం
- ఒకటి రెండు మినహా మూడవ బిసి మంత్రిని అవమానించింది మీరు కాదా
- బిజెపి ఎంపీ రఘునందన్ రావు సంచలనాత్మక ప్రకటన

## 21 నుంచి సీఎం రేవంత్
# దావోస్ పర్యటన

- మూడు రోజుల పాటు కొనసాగనున్న పర్యటన
- దావోస్‌లో 20 నుంచి 24వ తేదీ వరకూ 5 రోజుల పాటు ప్రపంచ ఆర్థిక వేదిక 55వ వార్షిక సదస్సు
- పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా బృందం పర్యటన



3లో

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం జనవరి 21 నుంచి 23 వరకూ స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో పర్యటించనుంది. దావోస్‌లో 20 నుంచి 24వ తేదీ వరకూ 5 రోజుల పాటు ప్రపంచ ఆర్థిక వేదిక 55వ వార్షిక సదస్సు జరగనుంది.

## అంతా ఇంతే!




నీకు ఎన్ని సార్లు చెప్పాలి, వాట్సాప్‌లో మేసేజ్‌లు పెట్టొదని

## గురుకుల పాఠశాలల
# ఆకస్మిక తనిఖీ

- విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి
- విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న వైనర్
- పరీక్షలు దగ్గర పడుతున్నా నేపథ్యంలో అందరూ బాగా చదువుకోవాలని సూచించిన మంత్రి పొన్నం ప్రభాకర్



3లో

## బీసీల వాటా కోసం
# పోరాటం

- బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య వారసుడిగా ఉద్యమం
- నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేసే బీసీ నేత
- విజనరీ లీడర్‌కు ప్రతీక గుజ్జ సత్యం
- బీసీలకు రాజ్యాధికారం వచ్చేంతవరకు పోరాటానికి ప్రతిన బూనిన సత్యం
- అన్ని వర్గాలకు ఏకం చేసి రాజ్యాధికారంలో వాటా సాధిస్తాం
- వాటా సాధించేందుకు గల్లీ నుంచి ఢిల్లీ స్థాయి వరకు ఉద్యమం
- న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తామని స్పష్టం చేసిన గుజ్జ సత్యం

బీసీల కోసం రావాల్సిన వాటా కోసం తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమ సమరం మొదలైంది. అందులో భాగంగా బీసీ ఉద్యమాన్ని నడుపుతున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షునిగా కొనసాగుతున్న ఆర్ కృాఎష్ణయ్య ను స్ఫూర్తిగా తీసుకొని బీసీ ఉద్యమంలో మమకమయ్యారు గుజ్జ సత్యం.




వివరాలు లోపలి పేజీల్లో

## సమగ్ర అభివృద్ధి నివేదిక పేరిట
# రిపోర్టు విడుదల

- 2 కోట్ల అంచనా వ్యయంతో టీటీడీ కళ్యాణ మండపం
- రాష్ట్రానికి తానేం చేశాననే వివరాలను షేర్ చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



2లో

## అవినీతే లేనప్పుడు.. కేసు ఎక్కడది?



3లో

- ఏసీబీ ఎఫ్ఐఆర్ తప్పు
- 7న ఈడీ విచారణకు హాజరుపై మా లాయర్లు నిర్ణయిస్తారన్నారు
- ఫార్ములా ఈకేసులో హైకోర్టులో ఏం తీర్పు వస్తుందో చూద్దాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

సూర్య
విజయవాడ
గురువారం
2 జనవరి 2025



# దావోస్ సదస్సుకు హాజరుకానున్న ఏపీ సీఎం చంద్రబాబు, నారా లోకేశ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : స్విట్జర్లాండ్ లోని దావోస్ లో ప్రతి ఏడాది ప్రపంచ ఆర్థిక వాణిజ్య సదస్సు నిర్వహిస్తుండడం తెలిసిందే. 2025లో జనవరి 20 నుంచి 24 వరకు దావోస్ సదస్సు జరగనుంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు ఏపీ సీఎం చంద్రబాబు హాజరవుతున్నారు. ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా ఈ సదస్సులో పాల్గొననున్నారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను అంతర్జాతీయ సంస్థలకు వివరించేందుకు దావోస్ వేదికను ఉపయోగించుకోవాలని చంద్రబాబు భావిస్తున్నారు.

ఇందుకోసం 'షేపింగ్ ద ఇంటెలిజెంట్ ఏజ్' థీమ్ తో ఏపీ బృందం దావోస్ లో ప్రదర్శన ఏర్పాటు చేయనుంది. దావోస్ పర్యటన కోసం చంద్రబాబు బృందం ఈ నెల 19న రాష్ట్రం నుంచి బయల్దేరనుంది. సీఎం వెంట పరిశ్రమలు, ఏపీ ఆర్థికాభివృద్ధి బోర్డు అధికారులు కూడా దావోస్ పర్యటనకు వెళ్లనున్నారు.

ఈ సదస్సులో పాల్గొనే దిగ్గజ పారిశ్రామిక సంస్థలకు ఏపీలో అందుబాటులో ఉన్న వనరులు, పెట్టుబడులకు గల అవకాశాలను సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ వివరించనున్నారు.

ఏపీలో టెక్నికల్ అడ్మినిస్ట్రేషన్, రెన్యూవబుల్ ఎనర్జీ తదితర అంశాలపై వివరించనున్నారు. రాష్ట్రంలో స్మార్ట్ సిటీలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గురించి అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులకు పరిచయం చేయనున్నారు.

# ట్రాక్‌లోకి పోలవరం

**• 2024 హిస్టారికల్ ఇయర్ • సినిమా గురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదు • ఆరు నెలల్లో వేల కోట్ల పెట్టుబడులు • మీడియాతో సీఎం చిట్ చాట్ • సీఎంకు తిరుమల శ్రీవారి ఆశీస్సులు • రూ. 24 కోట్ల సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదల • నూతన సంవత్సరంలో సీఎం చంద్రబాబు తొలి సంతకం • 1,600 మంది పేదలకు అందనున్న ఆర్థికసాయం**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : 2024 చాలా హిస్టారికల్ ఇయర్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్‌పై మరోసారి విరుచుకుపడ్డారు. తాము అధికారంలోకి రాకముందు ప్రజలకు బాగా ఇబ్బంది కలిగిందని.. దీంతో జనం నచ్చిన విధంగా తీర్పు ఇచ్చారన్నారు. ఇప్పుడు ఆరు నెలల్లో జనానికి ఒక హోప్ వచ్చిందన్నారు. తనకు నాలుగవ సారి సీఎం అయ్యాక కొత్త అనుభవం ఎదురైందన్నారు. ఎందుకంటే లోతుకు వెళ్ళే కొద్దీ ఇంకా లోతు తెలుస్తుందని తెలిపారు. అధికారులు అందరికీ చాలా వింత అనుభవాలు కలిగాయన్నారు. చాలామందిని లోతుగా ముంచేశారని విమర్శించారు. వ్యవస్థల విధ్వంసం జరిగాయన్నారు. ఫైనాన్స్ కమిషన్ డబ్బులు అన్ని డ్రా చేశారన్నారు. అమరావతికి చిక్కుముడులు వేశాడు జగన్.. నేను వాటిని విప్పదీసి ట్రాక్‌లో పెట్టాను. పోలవరాన్ని కూడా ట్రాక్‌లోకి తీసుకువచ్చాను. ఇవుడిప్పుడే ట్రాక్‌లో పెడుతున్నాను. అమరావతికి డబ్బులు తీసుకువచ్చాను. పోలవరంను కూడా త్వరలో నిర్మాణం ప్రారంభిస్తాం అని ముఖ్యమంత్రి అన్నారు. నాలుగవ సారి సీఎం అయ్యాక కొత్త అనుభవం ఎదురైందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఎందుకంటే లోతుకు వెళ్ళే కొద్దీ ఇంకా లోతు తెలుస్తుందని తెలిపారు. అధికారులు అందరికీ చాలా వింత అనుభవాలు కలిగాయన్నారు. చాలామందిని లోతుగా ముంచేశారని విమర్శించారు. వ్యవస్థల విధ్వంసం జరిగాయన్నారు. దీంతో జనం నచ్చిన విధంగా తీర్పు ఇచ్చారన్నారు. ఇప్పుడు ఆరు నెలల్లో జనానికి ఒక హోప్ వచ్చిందన్నారు. తనకు నాలుగవ సారి సీఎం ఆయ్యాక కొత్త అనుభవం ఎదురైందన్నారు. ఎందుకంటే లోతుకు వెళ్ళే కొద్దీ ఇంకా లోతు తెలుస్తుందని తెలిపారు. అధికారులు అందరికీ చాలా వింత అనుభవాలు కలిగాయన్నారు. చాలామందిని లోతుగా ముంచేశారని విమర్శించారు. వ్యవస్థల విధ్వంసం జరిగాయన్నారు. ఫైనాన్స్ కమిషన్ డబ్బులు అన్ని డ్రా చేశారన్నారు. అమరావతికి చిక్కుముడులు వేశాడు జగన్.. నేను వాటిని విప్పదీసి ట్రాక్‌లో పెట్టాను. పోలవరాన్ని కూడా ట్రాక్‌లోకి తీసుకువచ్చాను. ఇవుడిప్పుడే ట్రాక్‌లో పెడుతున్నాను. అమరావతికి డబ్బులు తీసుకువచ్చాను. పోలవరంను కూడా త్వరలో నిర్మాణం ప్రారంభిస్తాం అని ముఖ్యమంత్రి అన్నారు.



**సినిమాలపై...**

అలాగే ఇటీవల తెలుగు చిత్ర పరిశ్రమలో నెలకొన్న పరిస్థితులపై, సినిమాలపై మీడియా ప్రతినిధులు పలు ప్రశ్నలు అడుగగా సీఎం ఈ విధంగా సమాధానం ఇచ్చారు. సినిమాలకు సంబంధించి చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సినిమాకు హైదరాబాద్ ఇప్పుడు హబ్‌గా మారిందని.. ఇప్పుడు ఓవర్సీస్ మార్కెట్ సినిమాకు బాగా పెరిగిందన్నారు. ఇప్పుడు దేని మీద ఫోకస్ చేయాలో దాని మీద చేయాలని.. మనకు ఇప్పుడు సినిమా గురించి అంత అవసరం లేదని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**షెల్టర్ కోసమే వారి రాక..**

ఏ రాష్ట్రంలో కూడా 6 నెలల్లో ఇన్ని వేల కోట్లు పెట్టుబడులు రాలేదన్నారు. జగన్ సీపీఎస్ అమలు చేయలేదని, తనకు తెలియక హామీ ఇచ్చాను అని చెప్పారని విమర్శించారు. మద్య నిషేధం వంటి పలు హామీలు అమలు చేయలేదన్నారు. మొదటిసారి ఏపీ చీఫ్ సెక్రటరీగా బీసీకి ఇచ్చానన్నారు. మా పార్టీ ప్రెసిడెంట్ బీసీ, కేంద్ర మంత్రి బీసీ ... నేను మాత్రమే ఇచ్చాను. సోషల్ రీ ఇంజనీరింగ్ నేను చేస్తున్నాను. చీఫ్ సెక్రటరీకి కాలిబర్, బీసీ రెండు విజయానందకు అర్హతలు. వైసీపీలో ఉన్నవారు షెల్టర్ తీసుకోవడానికి ఈ మూడు పార్టీల్లోకి వస్తున్నారు. దీనిపై మూడు పార్టీలలో చర్చ జరుగుతుంది. సంకీర్ణం ఉన్నప్పుడు ఇటువంటివి జరుగుతుంటాయి. అన్ని విషయాలు మాట్లాడుకుంటాం అని తెలిపారు. పార్టీ సభ్యత్వం 94 లక్షలకు చేరిందని.. టీడీపీ కేడర్‌లో హోప్స్ ఎక్కువగా ఉన్నాయన్నారు. వాళ్ళ హోప్స్‌కు రీచ్ కావాలన్నారు. గతంలో టీడీపీ నేతలను హతమార్చారు.. జగన్ హయాంలో మా పార్టీ వాళ్ళు బాగా ఇబ్బంది పడ్డారు. అందరినీ మేము చాలా వరకు సర్దుబాటు చేస్తున్నాను. అందరికీ పదవులు ఇవ్వలేం కదా. ఈ సారి జాగ్రత్తగా ఉన్నాము... అందరి అభిప్రాయాలు తీసుకుంటాను. నేను సభ్యత్వం, పదవులు పంపిణీ మీద అన్ని క్రాస్ చెక్ చేసుకుంటున్నాను. నా ఓన్ మెకానిజమ్ నాకు ఉంది... అందుకే ప్రతి విషయం క్రాస్ చేసుకుంటున్నాను. గంతలోలా నేను లేను... అన్ని విషయాలు నేను చూసుకుంటున్నాను అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**శుభాకాంక్షల వెల్లువ**

మరోవైపు నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబును పలు శాఖల అధిపతులు, అనేక మంది అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏపీ సీఎంను సీఎస్, డీజీపీ, ఇతర అధికారులు కలిసి న్యూఇయర్ విషెస్ తెలిపారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో చంద్రబాబును పార్టీ నేతలు, కార్యకర్తలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. చంద్రబాబును చూసేందుకు భారీగా కార్యకర్తలు తరలివచ్చారు.

నూతన సంవత్సరం తొలిరోజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు లబ్ధి చేకూర్చేలా సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదలకు సంబంధించిన ఫైలుపై మొదటి సంతకం చేశారు. దీంతో 1,600 మంది దరఖాస్తుదారులకు రూ. 24 కోట్ల మేర నిధులు విడుదల కానున్నాయి. గత ఏడాది అధికారం చేపట్టిన దగ్గర నుంచి డిసెంబర్ 31 వరకు రూ. 100 కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ నిధులు పేదవర్గాలకు ఇచ్చారు. 7,523 మందికి లబ్ధి కలిగింది. బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు తాజాగా చేసిన సంతకంతో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు సీఎంఆర్ఎఫ్ కోసం విడుదల చేసిన నిధుల మొత్తం రూ. 124.16 కోట్లకు చేరింది. 9,123 మంది మొత్తం మీద ప్రయోజనం పొందినట్లయ్యింది.

# సమగ్ర అభివృద్ధి నివేదిక-2024 పేరిట రిపోర్టు విడుదల

**• 2 కోట్ల అంచనా వ్యయంతో టీటీడీ కళ్యాణ మండపం • 72 లక్షలతో గొల్లప్రోలులో తాగునీటి సౌకర్యం • రాష్ట్రానికి తానేం చేశాననే వివరాలను షేర్ చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పిఠాపురానికి నేనేం చేశానంటే.. అనే వివరాలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. తాను ఈ ఆరున్నర నెలల కాలంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను వెల్లడించారు. కాగా, ప్రగతి, పారదర్శకత, సుస్థిరత, జవాబుదారీతనం నాలుగు స్తంభాలుగా ప్రజలు ఎన్నుకున్న మంచి ప్రభుత్వంలో తాను ఉండడం సంతోషంగా ఉందన్నారు. ఇక.. పిఠాపురం ఎమ్మెల్యేగా, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖా మంత్రిగా పవన్ కల్యాణ్ నేతృత్వంలో ఆరున్నర నెలల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను 'సమగ్ర అభివృద్ధి నివేదిక-2024' పేరిట విడుదల చేశారు.

**పేదలకోసం పలు పనులు..**

ఈ మేరకు పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆరున్నర నెలల్లో తాను ఏం చేశాననే వివరాలను డిప్యూటీ సీఎం షేర్ చేశారు. ఇందులో భాగంగా ?2 కోట్ల అంచనా వ్యయంతో పేదల పెళ్లిళ్ల కోసం టీటీడీ కళ్యాణ మండపం, ?72 లక్షలతో గొల్లప్రోలులో తాగునీటి సౌకర్యం, 32 స్కూళ్లకు క్రీడా కిట్ల పంపిణీ, సీహెచ్ సీని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్, పాఠశాలలు, కాలేజీల్లో ఆర్ఓ ప్లాంట్లు సహా మరికొన్ని అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పారు. అలాగే డిప్యూటీ సీఎంగా రాష్ట్రానికి చేసిన పనుల వివరాలను తెలిపారు.

# బీసీ ఉద్యమానికి కవితకు సంబంధం ఏమిటి

**• బీసీల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్ వాళ్లకు లేదు • తెలంగాణలో జరుగుతున్న బీసీ ఉద్యమాన్ని హైజాక్ చేసే ప్రయత్నం • బీసీ ఉద్యమాన్ని తమదే అన్నట్లు తమదన్నట్లు ప్రయత్నంలో కవిత • అధికారంలో ఉన్నప్పుడు పది మంత్రి పదవులు ఎందుకు ఇవ్వలేదు • ఒకటి రెండు మినహా మూడవ బిసి మంత్రిని అవమానించింది మీరు కాదా • కేటీఆర్ వ్యవస్థలను తప్పుపట్టే విధంగా మాట్లాడుతున్నారు • మీరు చేసిన తప్పులకు బిజెపికి సంబంధం ఏమిటి • మోడీ, ఈడి, బోడి అంటూ మాట్లాడిన కవిత జైలుకు వెళ్లక తప్పలేదు తప్పు చేస్తే కేటీఆర్ సైతం జైలుకు వెళ్లక తప్పదు • బిజెపి ఎంపీ మాధవనేని రఘునందన్ రావు సంచలనాత్మక ప్రకటన**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీసీ ఉద్యమానికి భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సంబంధం ఏమిటని భారతీయ జనతా పార్టీ మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ప్రశ్నించారు. తెలంగాణ అస్తిత్వం తెలంగాణ నేపథ్యం అంటేనే ఉద్యమాలకు ప్రతీక ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న బీసీ సోదరులు చైతన్యవంతంగా తమ అస్తిత్వాన్ని నిలుపుకుంటూ తమకు రావాల్సిన వాటా గురించి జరుగుతున్న పోరాటస్తిత్వం విధితమే. అయితే బీసీలకు తామేమో చేస్తామని మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత బీసీ ఉద్యమంలో తరచు పాల్గొంటూ తామేము బీసీలకు ఒరగబెడతామని మాట్లాడుతున్న తీరును ఎంపీ తప్పుపట్టారు. కేసీఆర్ కుమారుడు కల్వకుంట్ల తారకరామారావు, కుమార్తె కల్వకుంట్ల కవిత తప్పులు చేస్తూ ఈడి, బోడి, మోడీ అంటూ వెటకారవు మాటలు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఈ విధంగా మాట్లాడిన సోదరీమణి కల్వకుంట్ల కవిత జైలుకు వెళ్లక తప్పలేదని గుర్తు చేశారు. అయితే అధికారం కోల్పోయిన ఆవేదనతో వారిద్దరూ వ్యవస్థలను నిర్వీర్యం చేసే విధంగా మాట్లాడుతూ అందరిని తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ప్రస్తుత రాజకీయాల నేపథ్యాన్ని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తామేదో బీసీలకు మేలు చేశామన్న విధంగా ప్రకటనలు ఇస్తూ ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. ఇదే పదేళ్లు మీరు అధికారంలో ఉండి బీసీలకు ఏమి చేశారో బహిరంగంగా చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకరిద్దరు మినహా మంత్రులు తప్పితే మూడో మంత్రి ఉండకూడదన్న దురుద్దేశంతో ఈటెల రాజేందర్ ను తప్పించి ఆయనపై తప్పుడు కేసులు పెట్టిన ఘనత మీది కాదా అని ప్రశ్నించారు.

తెలంగాణ రాష్ట్రంలో ఇక మీ రాజకీయాలకు ప్రజలు సెలవు ప్రకటించారని అయితే ఇంకా మీరేదో రాజకీయ అధికారంలో ఉన్నట్లు భ్రమలో ఉన్నారని అందుకే ఆ విధంగా మాట్లాడుతున్నారని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. తప్పులు చేసిన వారు ఎవరైనా చట్టం ముందు తలవంచాల్సిందేనని కేటీఆర్ సైతం విచారణ ఎదుర్కొని, విచారణలో నిజమని తేలితే రిమాండ్ తప్పదని ఆ తర్వాత జైలు శిక్ష అనుభవించాల్సిందేనని గుర్తు చేశారు. ఏ ఎండకు ఆ గొడుగు పట్టే విధంగా కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత వ్యవహరిస్తున్నారని ఆ వ్యవహార తీరును మార్చుకోకపోతే భవిష్యత్తులో వారి కుటుంబానికి రాజకీయ శూన్యత తప్పదని ఎంపీ రఘునందన్ రావు సూచించారు.

# 1995 నాటి ముఖ్యమంత్రిని మీరు మళ్లీ చూస్తారు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి :1995లో సీఎంగా నా పనితీరు చూశారు. ఇక ముందుకు కూడా ఆనాటి సీఎంను చూస్తారు. సోషల్ మీడియాలో ఇదివరకు లాగా ఇష్టమొచ్చినట్టు అసభ్యకరమైన పోస్టులు పెడితే కఠిన చర్యలు ఉంటాయి. సెకి ఒప్పందం మాకు లడ్డూలా దొరికిన విషయం వాస్తవమే. అయినప్పటికీ చట్టం ప్రకారమే ముందుకు వెళతాం. రికార్డులను పరిశీలించి చర్యలు తీసుకుంటాం. 2004లో నన్ను ఎవరూ ఓడించలేదు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేశా. నేను చేసిన అభివృద్ధి ప్రజల్లోకి సుకెళ్లలేకపోయాం. ఈసారి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ... ప్రజలను నాతోపాటే తీసుకెళతాను. ఆరు నెలలల్లో వేల కోట్లు పెట్టుబడులు వచ్చాయి. గత ప్రభుత్వ హయాంలో ఇన్ని వేల కోట్లు పెట్టుబడులు రాలేదు. ఇచ్చిన హామీలైన సీపీఎస్ రద్దు, మద్య నిషేధం అమలు చేస్తామని అబద్ధాలు చెప్పాడు. అధికారంలోకి వచ్చాక... 'నాకు తెలియదు, ఇంత ఖర్చు అవుతుందని అనుకోలేదు' అంటూ మాట మార్చారు. ఎంతమంది ఉన్నా అమ్మఒడి ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదు. మేము మాత్రం ఇచ్చిన సూపర్ 6 హామీలను కచ్చితంగా అమలు చేస్తాం.

**మేం వచ్చాక ప్రజల్లో భరోసా కలిగింది**

జగన్ రెడ్డి ఐదేళ్ల ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు ఎంతో భరోసా కలిగింది. జగన్ అరాచక విధానాలతో అన్ని వ్యవస్థలను విధ్వంసం చేశారు. అమరావతి, పోలవరం, ఇతర సాగునీటి ప్రాజెక్టులను సమస్యల వలయంలో నెట్టివెళ్లాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగు సార్లకుపైగా ఢిల్లీ వెళ్లి కేంద్రం నుంచి నిధులు తేవడంతో పాటు సాంకేతిక పరమైన సమస్యలను పరిష్కరించుకున్నాం. ఉన్మాదంతో సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టిన వారిని కట్టడి చేస్తున్నాం. సమస్యల సుడిగుండంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను గట్టెక్కించేందుకు ఒక్కో చిక్కుముడిని విప్పుకుంటూ ముందుకు వెళుతున్నాం. జగన్ రెడ్డి ప్రభుత్వ తప్పిదాలు రాష్ట్ర ప్రజలకు శాపాలుగా మారాయి. వాటిని సరిచేసేందుకు ఈ ఆరు నెలల పాటు కసరత్తు చేశాం. గత ఐదేళ్ల పాలన నేరాలు ఘోరాలకు అడ్రస్‌గా మారింది. కూటమి ప్రభుత్వం రాగానే శాంతి భద్రతలను సక్రమంగా అమలు చేస్తూ నేరాలను తగ్గించేందుకు కృషి చేస్తున్నాం.

**గత పాలనంతా విధ్వంసం...మేము రిపేర్లు చేస్తూ వెళుతున్నాం**

మా ప్రభుత్వానికి కొన్ని ప్రాధాన్యతలు ఉన్నాయి. అందుకు అనుగుణంగానే మేం పాలన సాగిస్తున్నాం. ధ్వంసమైన వ్యవస్థలను రిపేర్ చేసుకుంటూ వేళ్తూ ప్రజల ఆశలకు అనుగుణంగా పాలన సాగిస్తున్నాం. పోలవరం ప్రాజెక్ట్, అమరావతి నిర్మాణానికి జగన్ అనేక చిక్కుముడులు వేశాడు. వాటిని విడదీస్తూ అభివృద్ధి చేసుకుంటూ వెళ్తున్నాం.

పోలవరం ప్రాజెక్టుకు టెక్నికల్ కమిటీ ఫిజిబిలిటీ రిపోర్ట్ ఇచ్చింది. కేంద్రం నుంచి నిధులు రాబట్టి త్వరలో పోలవరం ప్రాజెక్ట్ పనులు ప్రాంభించి అనుకున్న సమయానికే పూర్తి చేస్తాం. నేను ఎప్పుడూ రాజకీయ కక్షలు తీర్చుకోను... తప్పు చేసిన వారిని మాత్రం వదిలేది ప్రసక్తి లేదు. ఎంతటి వారైనా చట్టం ముందు నిలబడాల్సిందే... అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# నేటి నుంచి 12 వరకు బుక్ ఫెస్టివల్




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విజయవాడలో పుస్తక ప్రదర్శన చాలా ప్రసిద్ధి చెందింది. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అనే స్వచ్ఛంద సంస్థ ప్రతి సంవత్సరం జనవరిలో నిర్వహిస్తుంది. పుస్తక ప్రదర్శన గతంలో పిడబ్ల్యుడీ గ్రౌండ్ లో జరిగేది. ప్రస్తుతం అక్కడ అంబేద్కర్ స్మృతివనం కట్టడంతో గత సంవత్సరం వేరే ప్రదేశంలో పెట్టారు. ఈ సంవత్సరం ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియంలో ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నారు. పుస్తక ప్రదర్శన ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ను ఆహ్వానించారు. ఆయన ఈ నెల 2న సాయంత్రం 5 గంటలకు ప్రారంభిస్తారు. వారితో పాటు కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి కె శ్రీనివాస్ హాజరవుతారు. ఇప్పటికే 200కు పైగా ప్రచురణ సంస్థలు స్టాల్స్ ఏర్పాటుకు పేర్లు నమోదు చేసుకున్నారు. విజయవాడ, గుంటూరు, మచిలీపట్నం, ఏలూరు సహా చుట్టుపక్కల అన్ని ప్రాంతాల నుంచి పుస్తక ప్రియులు వేల సంఖ్యలో నిత్యం తరలి వస్తుంటారు. 11 రోజుల్లో కనీసం 10 లక్షల మంది పుస్తక ప్రియులు ఏటా తరలి వస్తుంటారు. ఈ మహోత్సవంలో పుస్తకాలు కొనుక్కునేందుకు ఏడాదంతా డబ్బులు దాచుకుని మరీ చాలామంది వస్తారు. పుస్తక మహోత్సవం ప్రాంగణం, వేదికలకు దివంగతులైన ప్రముఖుల పేర్లు పెట్టారు.

# సిఎస్ విజయానంద్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం రాష్ట్ర సచివాలయంలో పలువురు ఉన్నతాధికారులు,వివిధ శాఖాధిపతులు,సచివాలయం,ఇతర విభాగాల అధికారులు ఉద్యోగులు, పలు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తదితరులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.సిఎస్ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ప్రధానంగా డిజిపి ద్వారకా తిరుమల రావు,పత్ర్యేక ప్రధాన కార్యదర్శులు కృష్ణబాబు,ముఖ్య కార్యదర్శులు ముఖేష్ కుమార్ మీనా,కాంతిలాల్ దండే, జయలక్ష్మి,సునీత,శశిభూషణ్ కుమార్,కార్యదర్శులు,కలక్టర్లు,జెసిలు,వివిధ శాఖాధిపతులు, సచివాలయ ఉద్యోగులు,ఎపి రెవెన్యూ సర్వీసెస్,ఎపి ఎన్జిఓ తదితర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

# పోలీసుల విచారణకు హాజరైన పేర్ని జయసుధ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మచిలీపట్నం ప్రైవేట్ గోదాం నుంచి రేషన్ బియ్యం మాయం కేసులో వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి జయసుధ విచారణకు నేడు పోలీస్ ల ఎదుట హాజరయ్యారు.. బెయిల్ మంజూరు సమయంలో పోలీసుల విచారణకు సహకరించాలని న్యాయమూర్తి సూచించిన ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి పోలీసులు పేర్ని నాని సతీమణికి నోటీస్ లు ఇచ్చేందుకు ఇంటికి వెళ్లారు. అయితే పేర్ని నాని కుటుంబ సభ్యులు ఎవ్వరూ ఇంట్లో లేకపోవడంతో ఇంటి తలుపులకు నోటీసులు అంటించి వచ్చేశారు. ఆర్ పేట పోలీస్ స్టేషన్ లో బుధవారం హాజరుకావాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. దీంతో ఆమె నేటి మధ్యాహ్నం తన న్యాయవాదితో కలసి పోలీస్ స్టేషన్ కు వచ్చారు. అనంతరం పోలీసులు రేషన్ బియ్యం మాయంపై ఆమె నుంచి వివరాలు సేకరిస్తున్నారు.

# రాష్ట్రంలో మూడు రోజుల పాటు వాలంటీర్ల నిరసన




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వాలంటీర్లకు న్యాయం చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ వాలంటీర్లు మూడు రోజుల పాటు నిరసన కార్యక్రమాలను చేపట్టబోతున్నారు. ఎన్నికల సమయంలో తమకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరుతూ నిరసన చేపట్టనున్నట్టు స్టేట్ వాలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జి. ఈశ్వరయ్య ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమాల్లో భాగంగా జనవరి 2వ తేదీన గ్రామ, వార్డు సచివాలయం అడ్మిన్ లకు వాలంటీర్లు వినతి పత్రాలను అందజేయనున్నారు. 3వ తేదీన జిల్లా కేంద్రాల్లో మోకాళ్ల మీద కూర్చొని భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బ్యాక్ వాక్ చేస్తున్నారని గుర్తు చేస్తూ 4వ తేదీన బ్యాక్ టు వాక్ పేరుతో వాలంటీర్లు వెనుకకు నడుస్తూ నిరసన కార్యక్రమాలను చేపట్టనున్నట్టు ఈశ్వరయ్య తెలిపారు.

# తప్పుడు పనులు చేయొద్దని ఎమ్మెల్యేలను పదే పదే హెచ్చరిస్తున్నా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి :నూతన సంవత్సరాది వేళ సీఎం చంద్రబాబు మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయం ఎన్టీఆర్ భవన్ కు విచ్చేశారు. మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యేలకు దశలవారీగా కౌన్సెలింగ్ చేస్తున్నానని తెలిపారు. తప్పుడు పనులు చేయొద్దని ఎమ్మెల్యేలను పదే పదే హెచ్చరిస్తున్నా అని స్పష్టం చేశారు. కొన్ని అంశాల్లో పార్టీ శ్రేణుల అభిప్రాయాలకు, తన ఆలోచనలకు తేడా ఉంటోందని చంద్రబాబు పేర్కొన్నారు. ఇక, సమాజానికి హానికరమైన వారిని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని అన్నారు. గతంలో రౌడీయిజం, మతకలహాలను అణచివేసినట్టే ఇప్పుడు కూడా పనిచేస్తానని తెలిపారు. 2024 చరిత్ర తిరగరాసిన సంవత్సరం అని అభివర్ణించారు. గత ఐదేళ్లు ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారని, మీడియా కూడా ఇబ్బందులు పడిందని... ఆ ఇబ్బందుల నుంచి ఇప్పుడు విముక్తి కలిగిందని చెప్పారు. గత 6 నెలలుగా అందరికీ భవిష్యత్తుపై భరోసా వచ్చిందని అన్నారు. అధికారులను కూడా గత ఐదేళ్లు బురదలోకి నెట్టారని, కొందరు అధికారులు జగన్ మాటలు విని పనిచేశారని చంద్రబాబు వెల్లడించారు. అమరావతి గురించి మాట్లాడుతూ, ఏపీ రాజధానిగా అమరావతికి ఉజ్వల భవిష్యత్తు ఉందని ధీమా వ్యక్తం చేశారు.

సూర్య
విజయవాడ
గురువారం
2 జనవరి 2025



TSTET
Telangana State Teacher Eligibility Test

# నేటి నుంచి టీజీ టెట్ 2024 పరీక్షలు

తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: టీజీ టెట్ 2024 అర్హత పరీక్షలను ఈ నెల 2వ తేదీ నుంచి 20 వరకు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించనున్నారు.

టెట్ పరీక్షలకు 2.75 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. టెట్ హాల్ టికెట్లు అనే వెబ్సైట్లో అందుబాటులో ఉన్నాయి. జనవరి 2వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పది రోజుల పాటు 20 సెషన్లలో పరీక్షలను నిర్వహించనున్నారు. ప్రతి రోజు రెండు సెషన్లు అంటే సెషన్ 1 ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, సెషన్ -2 మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

పేపర్-1 పరీక్షలను జనవరి 8, 9, 10, 18 తేదీల్లో నిర్వహించనున్నారు. పేపర్ -2 పరీక్షలను జనవరి 2, 5, 11, 12, 19, 20వ తేదీల్లో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

**అభ్యర్థులు పాటించాల్సిన నిబంధనలు ఇవే..**

ఉదయం సెషన్కు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 7.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం సెషన్కు హాజరయ్యే వారిని మ. 12.30 గంటల నుంచి అనుమతించనున్నారు.

ఇక పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేట్లను క్లోజ్ చేయనున్నారు. అంటే ఉదయం సెషన్లో ఉ. 8.45కు, మధ్యాహ్నం సెషన్లో 1.45 గంటలకు గేట్లను మూసివేయనున్నారు.అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్తో పాటు బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్, గుర్తింపు కార్డు(ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్, పాన్ కార్డు, ఓటర్ ఐడీ) తీసుకెళ్లాలి.

స్మార్ట్ వాచీలతో పాటు ఎలాంటి ఎల్రక్టానిక్ పరికరాలకు అనుమతి లేదు

# ఈ నెల 21 నుంచి సీఎం రేవంత్ దావోస్ పర్యటన

● మూడు రోజుల పాటు కొనసాగనున్న పర్యటన ● దావోస్‌లో 20 నుంచి 24వ తేదీ వరకూ 5 రోజుల పాటు ప్రపంచ ఆర్థిక వేదిక 55వ వార్షిక సదస్సు ● పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి బృందం పర్యటన



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంతడ్డి బృందం జనవరి 21 నుంచి 23 వరకూ స్విట్జర్లాండ్లోని దావోస్లో పర్యటించనుంది. దావోస్లో 20 నుంచి 24వ తేదీ వరకూ 5 రోజుల పాటు ప్రపంచ ఆర్థిక వేదిక 55వ వార్షిక సదస్సు జరగనుంది. సీఎంతోపాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ఇతర ఉన్నతాధికారులు మూడు రోజుల పాటు పాల్గొననున్నారు. 2024లో దావోస్ పర్యటన సందర్భంగా సుమారు రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం వేర్వేరు కంపెనీలతో కుదుర్చుకుంది. అవి కార్యరూపం దాల్చే ప్రక్రియ వేర్వేరు దశల్లో ఉన్నట్లు పరిశ్రమలశాఖ వర్గాలు తెలిపాయి. ప్రస్తుత పర్యటనలోనూ మరిన్ని పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంతడ్డి బృందం కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి విదేశీ పర్యటన దావోస్ కంటే ముందే ప్రారంభం కానుంది. జనవరి 13 లేదా 15న ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. ముందస్తు షెడ్యూల్ ప్రకారం 13నే పర్యటనకు ఏర్పాట్లుచేయాలని భావించినా.. సంక్రాంతి పండగ తర్వాత 15న బయలుదేరే ఆలోచన కూడా చేస్తున్నట్లు సమాచారం. ఆస్ట్రేలియా పర్యటనలో సీఎం వెంట ప్రభుత్వ సలహాదారు జితేందర్రెడ్డి, క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ శివసేనారెడ్డి, ఎండీ సోనీ బాల, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ తదితరులు వెళ్లనున్నారు. ఆస్ట్రేలియాలో క్వీన్స్లాండ్ క్రీడా విశ్వవిద్యాలయాన్ని పరిశీలించనున్నారు. అక్కడ 3-4 రోజుల పాటు పర్యటించిన అనంతరం.. సీఎం రేవంత్ బృందం జనవరి 19న సింగపూర్కు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. అక్కడ రెండు రోజుల పాటు షాపింగ్మాల్స్ క్రీడా ప్రాంగణాల నిర్మాణాలను పరిశీలిస్తారు. సింగపూర్లో పారిశ్రామికవేత్తల సమావేశంలోనూ మంత్రి శ్రీధర్బాబుతో కలిసి సీఎం రేవంతడ్డి పాల్గొంటారు. అనంతరం దావోస్కు చేరుకొని ప్రపంచ ఆర్థికవేదిక సదస్సులో పాల్గొంటారు.

### విశ్వవేదికపై విజయ గీతికగా తెలంగాణ ప్రస్థానం ఉండాలి

తెలంగాణ సీఎం రేవంతడ్డి రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

నవ వసంతంలో విశ్వవేదికపై విజయ గీతికగా తెలంగాణ స్థానం, ప్రస్థానం ఉండాలి. ప్రతి ఒక్కరి జీవితంలో ఈ నూతన సంవత్సరం శుభ సంతోషాలను నింపాలని మనసారా కోరుకుంటున్నా.

అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు అని రేవంతడ్డి తెలిపారు.

## తెలంగాణలో రికార్డ్ స్థాయిలో
# మద్యం అమ్మకాలు

● డిసెంబర్ నెలలో రూ.3,805 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు
● డిసెంబర్ 23 నుంచి 31 వరకే రూ.1,700 కోట్ల అమ్మకాలు
● డిసెంబర్ 30న ఒక్కరోజే రూ.402 కోట్ల సేల్స్



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః తెలంగాణలో గత ఏడాది చివరి నెల... డిసెంబర్లో మద్యం అమ్మకాలు రికార్డ్ స్థాయిలో జరిగాయి. డిసెంబర్ 1 నుంచి 31 వరకు రూ.3,805 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. ముఖ్యంగా డిసెంబర్ 23 నుంచి డిసెంబర్ 31 వరకు అమ్మకాలు రోజు రోజుకూ పెరిగాయి. ఈ కొద్ది సమయంలోనే రూ.1,700 కోట్ల అమ్మకాలు జరిగాయి. 2023లో ఇదే సమయంతో పోలిస్తే రూ.200 కోట్ల పెరుగుదల నమోదైంది.

డిసెంబర్ 30న అయితే ఏకంగా సగటున రోజువారీ సేల్స్ కంటే రెండింతల ఎక్కువ సేల్స్ జరిగాయి. 23వ తేదీ నుంచి 31 వరకు రోజువారీగా మద్యం అమ్మకాలు ఇలా ఉన్నాయి. డిసెంబర్ 23న రూ.193 కోట్లు, డిసెంబర్ 24న రూ.197 కోట్లు, డిసెంబర్ 24న రూ197 కోట్లు, డిసెంబర్ 26న రూ.192 కోట్లు, డిసెంబర్ 27న రూ.187 కోట్లు, డిసెంబర్ 28న రూ.191 కోట్లు, డిసెంబర్ 30న రూ.402 కోట్లు, డిసెంబర్ 31న రూ.282 కోట్ల విలువైన అమ్మకాలు జరిగాయి.

# గురుకుల పాఠశాలల ఆకస్మిక తనిఖీ

● విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ● విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న వైనం ● పరీక్షలు దగ్గర పడుతున్నా నేపథ్యంలో అందరూ బాగా చదువుకోవాలని సూచించిన పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః నవంబర్ 1 నుండి అమలు చేస్తున్న కామన్ మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని అధికారలను ఆదేశించారు మంత్రి పొన్నం ప్రభాకర్. బుధవారం పలు గురుకుల పాఠశాలలను ఆకస్మికంగా మంత్రి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మంత్రి మాట్లాడారు. జనవరి 26 లోపు ఐరన్ ర్యాక్స్, బెడ్స్ అందిస్తామని అలాగే త్రాగునీటీ సరిగా సరిపోవడంలేదని విద్యార్థులు వివరించగల వెంటనే బోర్ ఏర్పాటు చేపట్టాలని ఆదేశించారు అదేవిదంగా పోటీ పరీక్షలకు కావాల్సిన వుస్తకాలను అందించాలని ఆదేశించారు. ప్రభుత్వం విద్యావ్యవస్థలో ఎన్నో మార్పులు తేవడం జరిగిందని గుణత్మకమైన విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో అద్దె భవనాలలో ఉన్న అన్ని సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల అద్దెలను 50 శాతం చెల్లించామని పిల్లల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. వంట గది, డైనింగ్ హాల్, అలాగే లాగిన్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డిప్యూటీ మేయర్ శోభన్ రెడ్డి ల తో కలసి కూర్చొని వారి సమస్యలను విని అక్కడికక్కడే అధికారులకు సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ తిరుపతి, అసిస్టెంట్ బి. సి వెల్ఫేర్ అధికారులు నర్సింహులు, కృాఎష్ణమాచారి, వార్డెన్ స్వర్ణలత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**జూబ్లీ బస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**

సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. జేబీఎస్ (జూబ్లీ బస్ స్టాండ్)లో ప్రయాణికులతో ముచ్చటించారు మంత్రి పొన్నం ప్రభాకర్. బస్ స్టేషన్లో టాయిలెట్స్ పరిశీలించారు.. రోడ్డు భద్రతా మాసంలో భాగంగా డ్రైవర్లతో మాట్లాడి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని సూచించారు.. క్యాంటీన్ లో ఆర్టీసీ ఉద్యోగులతో మాట్లాడారు.. క్యాంటీన్ లో నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. ఉన్న కార్గో సెంటర్ ను పరిశీలించారు.. రోజూ ఇక్కడి నుండి వెళ్ళే ప్రయాణికులు సంఖ్య కార్గో ,పార్శిల్ లు ఎన్ని తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు..జేబీఎస్లో శానిటేషన్ సిబ్బందితో మాట్లాడారు బస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండలని సూచించారు. బస్ స్టేషన్‌లో ఉన్న షాపులను పరిశీలించారు . షాపులలో నాణ్యమైన ఆహార వస్తువులు ఉండాలని,కాలం చెల్లిన ఆహార వస్తువులు ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.. స్టాల్స్ లో అదనపు రేట్లకు వస్తువులు



అమ్మరాదని ఒకవేళ అలాంటి పిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.. డ్రింకింగ్ వాటర్ ను పరిశీలించారు.. ఫ్లాట్ ఫాంలను పరిశీలించారు. ఫ్లాట్ ఫాం లపై డిస్ ప్లే బోర్డులు కనిపించే విధంగా ఉండాలని సూచించారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.. మంత్రి పొన్నం ప్రభాకర్ వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురషెట్టి ఇతర అధికారులు ఉన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లాలో16 మంది
## ప్రభుత్వ ఉపాధ్యాయులు సర్వీస్ నుండి తొలగింపు

తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: యాదాద్రి భువనగిరి జిల్లాలో సుదీర్ఘ కాలం పాటు విధులకు గైర్హాజరయ్యే ఉపాధ్యాయులను, విద్యాశాఖ సీరియస్ గా పరిగణించి చర్యలు తీసుకుంది. ఈ నేపథ్యంలో 16 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులను వారి సర్వీస్ ల నుండి తొలగించాలని నిర్ణయించారు. ఈ ఉపాధ్యాయుల్లో 9 మంది మహిళ ఉపాధ్యాయులు కూడా ఉండగా, మొత్తం 16 మంది ఎస్జిటి (స్కూల్ జూనియర్ టీచర్స్) లు సర్వీస్ నుండి తొలగింపుకు గురయ్యారు. ఈ ఉపాధ్యాయులు, సుదీర్ఘ కాలం పాటు విద్యా సంస్థల విధులకు హాజరుకావడం లేదని అధికారులు గుర్తించారు. అలాగే విద్యాశాఖ నుండి పంపిన నోటీసులకు కూడా వారు ఎలాంటి స్పందన ఇవ్వకపోవడంతో డిఈఓ (డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్) వారిని సర్వీస్ నుండి తొలగించే నిర్ణయం తీసుకున్నారు.

విద్యాశాఖ అధికారుల ప్రకటన ప్రకారం, ఉపాధ్యాయుల గైర్హాజరు అనేది విద్యా వ్యవస్థను ముప్పు కు గురిచేసే అంశంగా మారింది. ముఖ్యంగా, విద్యార్థుల చదువు పై తీవ్ర ప్రభావం చూపిస్తుంది.

ఉపాధ్యాయుల చేసిన పనికి గాను విద్యాశాఖ ఈ చర్యను తీసుకుంది. ఉపాధ్యాయులు సర్వీస్ నుండి తొలగింపుకు గురైన తర్వాత, వారికి సంబంధించి అన్ని విధులు నిలిపి వేయబడుతాయి. విద్యాశాఖ విద్యార్థుల సీరియస్‌గా తీసుకుని తగిన చర్యలు తీసుకోవడం అన్నది సమాజంలో ప్రశంసనీయ అమాసంగా మారింది.

## నూతన సంవత్సరం వేళ ఆలయాలు కిటకిట
# యాదాద్రికి పోటెత్తిన భక్తులు

**శ్రీశైలం, వేముల వాడ, కొమురవెల్లి మల్లన్న దేవాలయాలకు భక్తుల రద్దీ**



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః తెలంగాణలో నూతన సంవత్సరం వేళ ఆలయాలకు భక్తుల రద్దీ పెరిగింది. ప్రముఖ పుణ్య క్షేత్రాలైన యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి, శ్రీ శైలం మల్లన్న స్వామి, వేముల వాడ రాజరాజేశ్వర స్వామి, కొమురవెల్లి మల్లన్న స్వామిలను దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. వేలాదిగా తరలి వచ్చిన భక్త జనంతో దేవాలయాలు కిక్కిరిసి పోయాయి. కాగా..ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రం బుధవారం భక్తులతో కిటకిటలాడింది. స్వామి వారిని దర్శించుకునేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి సుమారు 20వేల మందికి పైగా భక్తులు కొమురవెల్లికి తరలివచ్చినట్లు ఆలయవర్గాలు తెలిపాయి. కొత్త సంవత్సరం మొదటి రోజు కావడంతో సైతం బచ్చన్నపేట, చేర్యాల, సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్, జనగామ, కరీంనగర్ తదితరల ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చారు.

కాగా, ప్రతి ఏటా మొక్కులు చెల్లించుకునే భక్తులు వేకువజామునే మల్లన్న క్షేత్రానికి చేరుకున్నారు. కోనేటిలో పవిత్ర స్నానం ఆచరించి, నేరుగా స్వామి వారి దర్శనం కోసం క్యూలైన్లలో గంటల పాటు వేచి ఉన్నారు. స్వామి వారిని దర్శించుకుని కోరికలు తీర్చాలని వేడుకున్నారు. మరికొంత మంది భక్తులు అర్చన, ప్రత్యేక పూజలు, కేశఖండన, నజరు, మహామండపం, చిలుక పట్నం, బోనం, టెంకాయలు, హుండీలలో కానుకలు వేసి మొక్కులు తీర్చుకున్నారు . గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు

**రేజింతల్ సిద్ధి వినాయక ఆలయంలో హరీ[శావు పూజలు**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గతంలో స్వయంభూ సిద్ధివినాయక ఆలయాన్ని ఎంతో అభివృఎద్ధి చేశారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా రేజింత్లో స్వయంభూ సిద్ధివినాయక 225వ జయంతి ఉత్సవాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ పాలక మండలి ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..స్వయంభూ సిద్ధి వినాయక జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. సిద్ధి వినాయకుడు దినదినము ఆకారం పెంచుకుంటూ ఇక్కడికి వచ్చే భక్తుల కోరికలు నెరవేరుస్తూ వస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక మహారాష్ట్ర, ఆస్ట్రేలియా నుంచి భక్తులు పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చి స్వామి దర్శనం చేసుకుంటున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం సిద్ధి వినాయక జయంతి ఉత్సవాలు గొప్పగా జరగడం సంతోషకరమైన విషయం. స్వామివారి పుష్పార్చన కార్యక్రమంలో పాల్గొనడం మరింత సంతోన్ని చ్చిందన్నారు. ఇలాంటి విశిష్టత ఉన్న సిద్ధి వినాయకుడిని మరెక్కడా మనం చూసి ఉండమన్నారు. నూతన సంవత్సర సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థించానన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నేతలు, తదితరులు ఉన్నారు

## అవినీతే లేనప్పుడు.. కేసు ఎక్కడదిి?



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: ఫార్ములా ఈకేసులో హైకోర్టులో ఏం తీర్పు వస్తుందో చూద్దామని, అవినీతే లేనప్పుడు.. కేసు ఎక్కడదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ తప్పు అని, 7న ఈడీ విచారణకు హాజరుపై మా లాయర్లు నిర్ణయిస్తారన్నారు. ఏసీబీ కేసులో అస్సలు పస లేదని, నాకు న్యాయస్థానాల మీద నమ్మకం ఉందని, ఫార్ములా ఈ కేసు లొట్టపీసు కేసు అని ఆయన విమర్శించారు. పాపం.. నన్ను ఏదో రకంగా జైలుకు పంపాలని ప్రభుత్వం చూస్తోందని, నాపై ఇది ఆరో ప్రయత్నం.. రేవంత్ కు ఏమి దొరకటం లేదన్నారు కేటీఆర్. 600కోట్లు సంగతి అటుంచితే.. ఒక్క పైసా కూడా అవినీతి లేదని, జడ్జి గారు అడిగే ప్రశ్నలకు ఏజీ దగ్గర సమాధానం లేదన్నారు. రేసు కావాలని నేను నిర్ణయం తీసుకున్న.. వద్దనేది రేవంత్ నిర్ణయం.. ఇద్దరి నిర్ణయాలపై కేబినెట్లో చర్చ జరగలేదన్నారు. నాపై కేసు పెడితే.. రేవంత్ పై కూడా కేసు పెట్టాలని, రేవంత్ రెడ్డి.. ఒక ముఖ్యమంత్రినా? పల్లెటూరు భాష లో చెప్పాలంటే ఇది ఒక లొట్టపీసు కేసు అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అంతేకాకుండా..కేసీఆర్ ప్రజల్లో ఎప్పుడూ రావాలో అప్పుడే వస్తారు.. ఎన్నికల ముందు కేసీఆర్ చెప్పారు. ఓడిపోతే ఏంట అని. స్పీకర్ బాధ్యత కేసీఆర్‌కి ఫోన్ చేయడం. పార్టీ మరీనా ఎమ్మెల్యే ల పై సంక్రాంతి తరువాత సుప్రీంకోర్టు కి వెళ్తాము. ఈ సంవత్సరం ఉప ఎన్నికల రావొచ్చు.. ఆర్ఆర్ఆర్ లో 12 వేల కోట్ల కుంభకోణం జరుగబోతుంది.. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కుంభకోణం చేయబోతున్నారు. ఖాజా గూడ లో ఉన్న పేద వాళ్ళను రోడ్ పై వేశారు.. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం. సుప్రీంకోర్టు నుంచి ఇప్పటికే ముఖ్యమంత్రి కి తిట్లు పడ్డావి. లక్ష 38 వేల కోట్ల అప్పులో వేల కోట్ల రూపాయలు ఢిల్లీ కి పోతున్నవి. పెద్ద పెద్ద కాంట్రాక్టర్ల తో డబ్బులు వసూలు చేసి ఢిల్లీ కి పంపుతున్నారు? బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ. ఏడాది మెదటి హాఫ్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమం. తర్వాత గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి కమిటీలు పూర్తి చేస్తాం. పార్టీ అధ్యక్షుడి ఎన్నికకు వచ్చే అక్టోబర్ వరకు సమయముంది. పార్టీ నేతలకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తాం. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చూపిస్తాం. రైతుభరోసాతో రేవంత్ సర్కార్ పై ప్రజల్లో తిరుగుబాటు రాబోతుంది. రైతుభరోసా కొందరకికే ఇచ్చే ప్రయత్నం జరుగుతుంది. రైతులకు సెల్ఫ్ డిక్లరేషన్ ఎందుకు? బ్యాంకులను ముంచేటోళ్ళకే సెల్ఫ్ డిక్లరేషన్ లేదు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజిస్ట్రేషన్లు ఇవ్వాలని రేవంత్ కు లేదు. 42శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వమే కోర్టులో కేసులు వేయిస్తోంది. ఉద్యోగస్తులు, పాన్ కార్డ్ ఉన్నవాళ్ళకు రైతుబరోసా ఎగ్గొట్టే ప్రయత్నం అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# బీసీలకు రావాల్సిన వాటా కోసం పోరాటం

● బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య వారసుడిగా ఉద్యమం ● నమ్మిన సిద్ధాంతాన్ని కట్టుబడి పని చేస బీసీ నేత ● విజనరీ లీడర్ కు ప్రతీక గుజ్జసత్యం ● తక్కువ జనాభా ఉన్న అగ్రకులాల అధిపత్యంపై ఆలోచనత్మకంగా పోరాటం ● బీసీ రాజ్యాధికారం వచ్చేంతవరకు పోరాటమైనను ప్రతిన బూనిన సత్యం ● ఆ నేపథ్యాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్న గుజ్జ సత్యం ● అన్ని వర్గాలు ఏకం చేసి రాజ్యాధికారంలో వాటా సాధిసమని ధీమా ● వాటా సాధించేందుకు గల్లీ నుంచి ఢిల్లీ స్థయి వరకు ఉద్యమం ● న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తామని స్పష్టం చేసిన గుజ్జ సత్యం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీల కోసం రావాల్సిన వాటా కోసం తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమ సమరం మొదలైంది. అందులో భాగంగా బీసీ ఉద్యమాన్ని నడువుతున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షునిగా కొనసాగుతున్న ఆర్ కృాఎష్ణయ్య ను స్ఫూర్తిగా తీసుకొని బీసీ ఉద్యమంలో మమకమయ్యారు గుజ్జ సత్యం. అత్యధిక జనాభా ఉన్నప్పటికీ బీసీలకు అన్యాయం జరుగుతుందన్న ఉద్దేశంతో సామాజిక స్ఫూాఎహ గల విద్యార్థిగా ఉన్న గుజ్జ సత్యం నిరంతరంగా పోరాటం చేస్తూ బీసీల హక్కుల కోసం ప్రశ్నించే వేదికగా మారారు. ప్రపంచంలో, తక్కువ అదృాఎష్టవంతుల హక్కుల కోసం పోరాడటానికి తమ జీవితాలను అంకితం చేయడానికి సిద్ధంగా ఉన్న నిజమైన దార్శనికులను కనుగొనడం చాలా కష్టం. అయితే, ఈ లక్షణానికి ఉదాహరణగా ఉన్న నేత గుజ్జ సత్యం. తెలంగాణలోని పోచంపల్లిలో చేనేత కుటుంబంలో జన్మించిన సత్యం, సెక్యూరిటీ అనాలిసిస్ మరియు పోర్ట్ఫోలియో మేనేజ్మెంట్లో స్పెషలైజేషన్తో కామర్స్లో మాస్టర్స్ డిగ్రీని పొందడమే కాకుండా కంప్యూటర్ అప్లికేషన్స్లో పీజీ డిప్లొమా మరియు లైబ్రరీ సైన్స్లో బ్యాచిలర్స్ డిగ్రీతో పాటు హాస్పిటల్ మేనేజ్మెంట్లో పీజీ డిప్లొమా కూడా సాధించారు. తన కెరీర్ మొత్తంలో, సత్యం గేమింగ్ సాఫ్ట్వేర్ పరిశ్రమ నుండి డిజిటల్ ఎడ్యుకేషనల్ కంటెంట్ క్రియేటర్ నుండి హెల్త్కేర్ ప్రొవైడర్ వరకు అనేక పరిశ్రమలలో అగ్రగామిగా ఉన్నారు - 100 దేశాలలో విస్తరించి ఉన్న విస్తారమైన యూజర్ బేస్తో 500 విద్యా కోర్సులను సృాఎష్టించారు - మొత్తం 30 మిలియన్ల మంది వినియోగదారులు! కానీ మరీ ముఖ్యంగా అతను జాతీయ బీసీ సంక్షేమ సంఘంలో జాతీయ ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్నాడు, అక్కడ వెనుకబడిన తరగతుల కోసం ఆయన చేసిన కృాఎషిని గుర్తించిన శ్రామిక శక్తి అవార్డు వంటి వివిధ కార్యక్రమాల ద్వారా వెనుకబడిన తరగతులకు శక్తి మరియు బలాన్ని అందించడానికి అతను అవిశ్రాంతంగా పనిచేస్తున్నాడు; ఫ్లిప్కార్ట్ నుండి ఫ్లిప్స్టార్ అవార్డు, ఇ-కామర్స్లో అతని నైపుణ్యాన్ని ప్రశంసించింది; మరియు ఆరోగ్య సంరక్షణ పరిశ్రమలో అందించిన సేవలకు ఇండియన్ అచీవర్స్ అవార్డు.సత్యం యొక్క ఆశయం మరియు ప్రశంసనీయమైన వ్యవస్థాపక స్ఫూర్తితో కూడిన తెలివిగల పరిష్కారాలు ప్రజల జీవితాన్ని ఆర్థికంగా విద్యాపరంగా సుసంపన్నం చేయడంలో సహాయపడతాయని స్పష్టమైంది - సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడుతున్న రాజకీయ నాయకులందరిలో అతనిని నిజంగా గుర్తించదగిన లక్షణాలు. ఇతరులు వారి సామర్థ్యాన్ని చేరుకోవడం కోసం అంకితం చేసిన తన కష్టానికి సత్యం గుర్తింపు పొందాడని చెప్పనవసరం లేదు.సత్యం యొక్క ఆశయం మరియు తక్కువ అదృాఎష్టవంతులకు మంచి భవిష్యత్తును సృాఎష్టించాలనే నిబద్ధత అతని కెరీర్లో అనేక నాయకత్వ పాత్రలను పోషించేలా చేసింది. అతను గేమ్ ఎక్స్ ఎల్లెస్ అనే రెండు గేమింగ్ కంపెనీలను స్థాపించడమే కాకుండా ప్రముఖ విద్యా వేదిక అయిన కాంప్రెంట్ ఫస్ట్ ర్యాంక్ ని కూడా స్థాపించాడు. ఈ ప్లాట్ఫారమ్ ద్వారా, సత్యం ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది వినియోగదారులకు నాణ్యమైన విద్యా వనరులు మరియు కంటెంట్ను సులభంగా యాక్సెస్ చేయగలిగింది.

సత్యం గుజ్జా ఒక భారతీయ వ్యాపార నాయకుడు మరియు వైద్య వ్యాపారవేత్త, అతను అవసరమైన వారికి ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడానికి తన జీవితాన్ని అంకితం చేశాడు. అతను సత్యం హోమియోపతిని స్థాపించాడు, ఇది పేద వర్గాలకు తక్కువ-ధర ఆరోగ్య చికిత్సలను అందించే ప్రాథమిక సంరక్షణ సదుపాయం., సత్యం హోమియోపతి గ్రామీణ ప్రాంతాలు మరియు పట్టణ మురికివాడలకు సరసమైన ధరలకు హోమియోపతి నివారణలను అందిస్తుంది. ఈ ఔట్లెట్ల ద్వారా, వెనుకబడిన ప్రజలకు టీకాలు, రోగనిర్ధారణ పరీక్షలు మరియు నివారణ సంరక్షణ వంటి ప్రాథమిక ఆరోగ్య అవసరాలు అందుబాటులో ఉండేలా చూడడం ద్వారా వారి జీవన నాణ్యతను మెరుగుపరచడానికి అతను ప్రయత్నిస్తాడు. ఆర్థిక లేదా సామాజిక స్థితిగతులతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ సమాన అవకాశాలతో ఆరోగ్యవంతమైన జీవితాలను గడపగలిగే ప్రదేశంగా భారతదేశాన్ని తీర్చిదిద్దడమే సత్యం యొక్క దృాఎష్టి.వెనుకబడిన లేదా ఆర్థికంగా వెనుకబడిన వారి స్థితిగతులను మెరుగుపరచడానికి సత్యం గుజ్జ యొక్క అంకితభావం విజయవంతమైన వ్యాపారాలను స్థాపించడంలో ఆగదు. అతను చేనేత కమ్యూనిటీ కోసం వీవర్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్, బలహీన నేపథ్యాల పిల్లలకు విద్యను అందించడానికి పని చేసే పద్మశాలి ఫౌండేషన్ తో పాటు చట్టబద్ధమైన రిజర్వేషన్ల కోసం భారతదేశం అంతటా వెనుకబడిన తరగతులను బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం వంటి సంస్థలలో కూడా క్రియాశీల సభ్యుడు. అతని అవిశ్రాంత ప్రయత్నాలు సామాజిక



బాధ్యత కార్యక్రమాల ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి అతని నిబద్ధతను ప్రదర్శిస్తాయి, అయితే ప్రతి ఒక్కరూ జీవితాలను నెరవేర్చడానికి ప్రాప్యత కలిగి ఉన్న మరింత సమానమైన సమాజాన్ని సృాఎష్టించాలనే అతని దృాఎష్టి పెట్టారు. సత్యం గుజ్జా వ్యాపార నాయకుడు, వైద్య వ్యాపారవేత్త మాత్రమే కాదు, వినూత్న విద్యా సంస్కర్త కూడా. నర్సరీ స్కూల్ నుంచి 10వ తరగతి వరకు అన్ని స్థాయిల విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో సత్యం టెక్నో స్కూల్ను స్థాపించారు. సరసమైన ధరలలో నాణ్యమైన అభ్యాసానికి అతని నిబద్ధత, క్లిష్టమైన ఆలోచన, సమస్య పరిష్కారం మరియు సహకార నైపుణ్యాలు వంటి పాఠ్యాంశాల్లో సార్వత్రిక భావనలను చేర్చడానికి కృాఎషి చేయడంతో పాటు అదనంగా, అతను తన విద్యార్థులకు చక్కటి విద్యా అనుభవాన్ని సృాఎష్టించడానికి క్రీడలు మరియు సంగీతం వంటి పాఠ్యేతర కార్యకలాపాలను అందించడంపై దృాఎష్టి పెడతాడు. జ్ఞాన వ్యాప్తి మరియు ఆరోగ్య ప్రమోషన్ కార్యక్రమాలలో పెట్టుబడి పెట్టడం ద్వారా, సత్యం భారతదేశాన్ని మరింత సమానమైన సమాజంగా మార్చడానికి ప్రయత్నిస్తుంది, ఇక్కడ ప్రతి ఒక్కరూ సంతృాఎప్తికరమైన జీవితాలను పొందవచ్చు. వెనుకబడిన తరగతులకు సంబంధించిన సామాజిక సమస్యలపై విస్తృాఎతమైన జ్ఞానంతో పాటు బహుళ పరిశ్రమలలో 20 సంవత్సరాల అనుభవంతో, ఈ రోజు మన సమాజంలో ప్రబలంగా ఉన్న అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడుతున్న ఇతర రాజకీయ నాయకులలో సత్యం గుజ్జ ప్రత్యేకంగా నిలుస్తాడు అనడంలో సందేహం లేదు. బలమైన అమలుతో అతని విప్లవాత్మక ఆలోచనలు అతన్ని నిజంగా గొప్పగా చేస్తాయి. భవిష్యత్తులో సైతం గుజ్జ సత్యం లాంటి నాయకుల పోరాటానికి న్యాయం జరగాలని మనము ఆశిద్దాం.

## షరతుల పేరిట రైతుల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం

**కాంగ్రెస్ ప్రభుత్వం పై మాజీ మంత్రి, హరీశ్‌రావు ధ్వజం**



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: షరతుల పేరిట రైతుల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం చేస్తున్నారని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీ[శావు ధ్వజమెత్తారు. బుధవారం సంగారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పత్తి, చెరకు, పసువు పంటలకు ఒకసారి మాత్రమే రైతు భరోసా ఇస్తామంటున్నారు. కొండలు, గుట్టలు సాగు చేసే వారికి రైతు భరోసా రాదని చెబుతున్నారు. ఇప్పుడు రైతు భరోసాకు కూడా షరతులు పెడుతున్నారు. రైతు భరోసా కోసం రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్ తీసుకుంటారంట. బడా కంపెనీలు, కార్పొరేట్ వ్యాపారులకు మాత్రం ఎలాంటి షరతులు ఉండవు. రైతులను దోషిగా నిలబెట్టే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారు? రైతులను మళ్లీ కార్యాలయాల చుట్టూ తిప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఏ దరఖాస్తు లేకుండా భారాస ప్రభుత్వం రైతుబంధు ఇచ్చింది. కాంగ్రెస్ నాయకుల చుట్టూ రైతులు తిరగాలని ఈ ప్రభుత్వం చూస్తోంది. వరంగల్ డిక్లరేషన్లో చెప్పినట్టు ఎకరానికి రూ.15వేల చొప్పున ఇవ్వాలి. వానాకాలం, యాసంగి పంటలకు కలిపి ఒకేసారి రూ.15వేల చొప్పున ఇవ్వాలి అని హరీ[శావు డిమాండ్ చేశారు.

ఏదైనా ఒక సామాజిక సమస్య ఏర్పడ్డప్పుడు దానిపై ప్రజలు మాట్లాడుతారు, విభిన్న కోణాలలో చర్చిస్తారు. ఇలాంటి సమయంలో వార్తాపత్రికలలో, సామాజిక మాధ్యమాలలో, టి.వి లాంటి ప్రసార సాధనాలలో ఆ సమస్య కొన్నాళ్లు నలుగుతుంది. ఇక్కడ రెండు రకాలుగా ఆ సమస్య సమాజం నుండి మాయమవుతుంది. ఒకటి సమస్యకు తగిన పరిష్కారం దొరకడం, రెండు పరిష్కారం లభించకుండానే నీరుగారిపోవడం. ఇప్పుడు ఎందుకు ఈ ప్రస్తావన అంటే ఈ మధ్యన 'పుష్ప 2' సినిమా అనేక రకాలుగా హల్చల్ చేస్తూనే ఉంది. ఈ సినిమా 'బెనిఫిట్ షో'లో జరిగిన సంఘటనలపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో చేసిన ప్రసంగం నిజంగా ' నిజాలు ' ను ప్రతిబింబించింది. ఇటువంటి తరుణంలోనే తెలుగు 'సినిమా' సమస్యలకు పరిష్కారం వెతకవలసిన బాధ్యత ఇటు సమాజం, అటు ప్రభుత్వాలపైన ఉంది. దేశ వ్యాప్తంగా మన తెలుగు సినిమాకు ప్రత్యేకత ఉంది. సామాజిక దురాచారాలను అణచివేయడంలో పాత్రలను రూపొందించిన ఘన చరిత్ర మన తెలుగు సినిమాది. తెలుగువాడి 'వాడిని, వేడిని ' తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచ స్థాయిలో ఇనుమడింపజేసే మహోన్నతుడు నందమూరి తారకరామారావు లాంటి వారిని అందించింది. అనేక పేరుపొందిన నటులను, దర్శకులను, స్వరకర్తలను, గాయకులను, రచయితలను, అనేక సాంకేతిక నిపుణులను పరిచయం చేసిన చరిత మన తెలుగు సినిమాదే. ఇప్పటికీ ఆ పేరు ఉంది. కానీ కొన్ని సినిమాలు చేసే ' సిత్రాల ' మూలాన ఆ చరిత్ర కొంచెం మసకబారే పరిస్థితి కనిపిస్తోంది. ఇటువంటి తరుణంలో తెలుగు సినిమా పేరును నిలబెట్టుకోడానికి సంస్కర ణలు చేయవలసిన సమయం ఆసన్నమైంది. మనం అవునన్నా, కాదన్నా సమాజంలో ఉన్న ప్రజలపైనే కాకుండా వివిధ వర్గాలపై, వ్యవస్థలపై సిని మా ప్రభావం మెండుగా ఉం

## సినిమా సంస్కరణలకు సరైన సమయం ఇదే

టుంది. అది మంచినా లేదా చెడైనా సరే !

విలువలతో సందేశాత్మక సినిమాలు అవసరమే! టికెట్ కొనుక్కుని ప్రేక్షకు డు థియేటరుకు ఎందుకు వస్తాడు? హాయిగా, సంతోషంగా వినోదాన్ని పొందటానికి! సినిమా ప్రధాన లక్ష్యం ప్రేక్షకులకు విలువలతో కూడిన వినో దాన్ని, ఆనందాన్ని అందించడం. కొన్ని సామాజిక సమస్యలను స్పృశించి ప్రజలలో మార్పు తేవడం. సమాజానికి ' మంచి సందేశాన్ని ' అందించ డం. కానీ ప్రస్తుతం వస్తున్న కొన్ని సినిమాలలో వినోదం మాట దేవుడెరుగు ! యువత పెడ త్రోవను పట్టిస్తున్నాయి. ఇప్పుడు సినిమా పక్కా వ్యాపారం. అధిక లాభాలు సంపాదించే ఒక అందమైన బిజినెస్. ప్రజాస్వామ్య సమాజాలలో ప్రభుత్వ వ్యవస్థలే పట్టుగొమ్మలు. అటువంటి వ్యవస్థలను తప్పుదారి చూపించే కథాంశంగా ఉండే సినిమాలు వస్తున్నాయి. వీటిలో వాస్తవానికి దూరంగా ఉండే అంశాలు ఉ ంటున్నాయి. " సిని మాలో హీరో అన్నింటికీ అతీతుడు. ఎంతమందినైనా ఒంటి చేత్తో కొడ తాడు. అలా కొడితేనే మరి హీరో! ఎన్నో వికృత చేష్టలు చేసినా తప్పులేదు. అశ్లీల పదాలు వాడొచ్చు. తప్పుచేసే వ్యక్తులను న్యాయస్థానాలతో పనిలేకుం డా శిక్షిస్తాడు. విలనైతే ఆగ్రహావేశాలతో చంపేస్తాడు. ఇటువంటి చిత్రాలు వలన వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం పోయేలోపే ఒక నెగెటివ్ భావనను కలిగిస్తున్నాయి. హీరో పాత్ర సమాజం దృష్టిలో పాజిటివ్గా ఉండాలి. అంతే తప్ప ఒక స్మగ్లర్ కూడా హీరోగా చూపిస్తే సమాజానికి ఆ సినిమా ఇచ్చే ' సందేశం ' ఏమిటి ? విద్యాపరంగా ఉన్నత స్థానాల్లో ఉండే ఉపాధ్యాయులపై సెటైర్లు, కౌంటర్లు వేస్తూ గురువులను ఒక జోకర్ల చూపించే పాత్రలను మన దర్శకులు సృష్టిస్తున్నారు. ఇదేనా చిత్రాలు గురువులకు ఇచ్చే గౌరవం ? ఇటువంటివి విద్యార్థులు చూసి నిజ జీవితంలో ఆచరించారా ? గురువు మాట వినేదెవరు. ఒక హీరో ( స్మగ్లర్ ) తన తోటి స్మగ్లర్ను జైలు నుండి తీసుకుపోడానికి పోలీస్ స్టేషన్లో ఉన్న పోలీసులను కొంటాడా? ఇది దుర్మార్గమైన చర్య కాదా ? వ్యవస్థలను డబ్బుతో కొనే స్తాడా? ఒక ముఖ్యమంత్రి తనతో కలిసి ఫోటో తీయించుకోలేదని సియం నే మార్చు తాడా? ఈ చర్యకోసం ఎర్ర చందనాన్ని విదేశాలకు అక్రమంగా తరలించి సంపాదించిన డబ్బును ఉపయోగించడమా? వారి దృష్టిలో ఒక ప్రజానాయకుడును డబ్బుతో మార్చే స్తారా! వాళ్ళకే తెలియాలి. దేశ చరిత్రలో ఇలా ఎక్కడైనా, ఎప్పుడైనా జరిగిందా?కొన్ని సినిమాలలో జుగుప్సాకరమైన, ద్వంద్వర్థాలు వచ్చే భాషను వాడుతున్నారు. ఇక ప్రతీ సినిమాలలో ఒక ఐటెం సాంగ్ ఉండాలి ! వంటి మీద చాలీ చాలనట్లుగా కురచ దుస్తులతో మహిళలు నృత్యాలు ! వెనుక కల్లు తాగిన కోతుల్లా సొంగ కార్చుకుంటూ యువత ! నిజ జీవితంలో ఇలాంటివి ఉన్నాయా ? నాయిక వాలకం చూస్తే ఫుల్ఎక్స్పోజింగ్ (అశ్లీలత)! ఇది మహిళలను అవమానించడం కాదా! కించపరచడం కాదా ! ' శృంగార నైషధం ' కావ్యాన్ని రచించిన శ్రీనాథుడు ఇప్పుడు ఉండి ఉంటే ఏమి చేసే వారో ? విద్యార్థులు మద్యపానం త్రాగినా తప్పు లేదు అన్న భావంతో కొన్ని సీన్స్ ఉంటున్నాయి. 'మద్యపానం సేవించడం పొగత్రాగడం హానికరం' అని ఒక వాక్యం చూపించేస్తే సరిపో తుందా ! సినిమాలలో ఇటువంటి అశ్లీల దృశ్యాలు చూసి యువత ఎందుకు పెడతో వపట్టరు? దీనికి కారకులెవరు? వందల కోట్లు ధనాన్ని వృధా చేసి ఒక చిత్రాన్ని నిర్మించాలా? ఓకే! అది నిర్మాతలు ఇష్టం అనుకుందాం. వారు నష్టపోకుండా ఉండాలంటే కొన్ని వారాలు పాటు సినిమా టికెట్ ధరలు పెంచే వెసులుబాటు కావాలా వారికి ? వచ్చిన లాభాలుతో దేశానికి వీరు ఏమి చేస్తున్నారని రాయితీలు కావాలి ? విలువలతో కూడిన సందేశాత్మక చిత్రాలు తీసే సినిమాలను ప్రోత్సహించడానికి రాయితీలు ఇవ్వడం తప్పు కాదు. అటువంటివాటికి రాయితీలు ఇవ్వాలి కూడా. పెద్ద పెద్ద నిర్మాతలు సిండికేట్ అయి ఒక 'చిన్న సినిమా'లకు కనీసం విడుదల చేసే అవకాశం రాకుండా చేస్తున్నారు. చిన్న సినిమాలను చంపేస్తున్నారు.

సినిమా విడుదలకాక ముందే రకరకాలైన పేర్లతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ షోలలో విడుదల కాబోయే సినిమా గురించి లేనిపోని ఒక కృత్రిమ హైప్ సృష్టిస్తున్నారు. ఫట్ అయిన చిత్రాల్ని కూడా హిట్ చేసే కొన్ని ఏజెన్సీలు ఉన్నాయి. వీరు వివిధ సామాజిక మాధ్యమాల్లో చెత్త సినిమాలకోసం ఊదర కొట్టి కొట్టి మన కర్ణబేరిలకు కన్నాలు పెడుతున్నారు. " ఆహా ! ఓహో ! ఇటువంటి చిత్రం ఇంతవరకు రాలేదు ! గొప్ప స్టోరీ ! హీరో యాక్టింగ్ విరగతీసేసాడు ! " లాంటి పలుకులు పలుకుతూ సామాజిక మాధ్యమాల్లో పనికిరాని దుస్తులు ధరించిన హీరోయిన్ బొమ్మ ఒక అర సెకెను చూపిస్తారు. ఇది వీళ్ళ ట్రిక్. ఇంకా ఒక సినిమాని పార్ట్ 1, పార్ట్ 2 అని విడదీసి రెండుసార్లు ప్రేక్షకులును సినిమాహాళ్ళకు రప్పించి వాళ్ళ జేబులకు చిల్లు వేస్తున్నారు. ఏమీ తెలియని సామాన్య ప్రేక్షకులు ఇవి నిజాలని నమ్మి సినిమాలు చూసేస్తున్నారు. సెన్సార్ వాళ్ళు ఈ సినిమాలను చూసి సర్టిఫికేట్ ఇస్తున్నారా? లేక చూడకుండా ఇస్తున్నారా ? అనే సందేహం ఇటువంటి అనైతిక, అశ్లీల సినిమాలను చూసే సామాన్యుడి మెదడులో మెదులుతున్న ప్రశ్న.

ప్రభుత్వం, భారీ బడ్జెట్తో తీసిన సినిమాలపై ఎక్కువ శాతం పన్నును ప్రభుత్వం విధించాలి. ఇంకా ఎట్టి పరిస్థితులలో కూడా సినిమా టికెట్ ధరలు పెంచుకోడానికి అవకాశం ఇవ్వకూడదు. ఒక నగరంలో సగం కంటే ఎక్కువ సినిమా హాళ్లలో రిలీజ్ కాకుండా చేసి చిన్న సినిమాలను బ్రతికించాలి. ప్రి రిలీజ్ ఈవెంట్స్ జరిపేటప్పుడు ఏవైనా జరగరాని సంఘటనలు జరిగితే ఆ సినిమా యూనిట్ వారిని బాధ్యులు చేయాలి.

ప్రతీ సినిమా కొన్ని మార్గదర్శకాలను అనుగుణంగా చిత్రీకరించేటట్లుగా ప్రభుత్వాలుఉండేటట్లు చట్టం చేయాలి. అవి 'ఒక చిత్రం వినోదాత్మకంగా ఉండాలి. సమాజానికి కీడు చేసే విధంగా ఉండగూడదు. చట్ట వ్యతిరేక పనులు చేసే వారిని హీరోలుగా చూపించగూడదు. అశ్లీలతకు, అనైతికతకు తావుండగూడదు. కుటుంబ సమేతంగా చూసే విధంగా ఉండాలి. ఒక సినిమా ఒక భాగం గానే ఉండాలి. అంతే తప్ప సినిమా 1, సినిమా 2,....ఇలా సీక్వెన్స్ సినిమాలు రాకుండా చూడాలి

# కష్టాలను దాటుకుంటూ నూతన సంవత్సరం వైపు



- సుంకవల్లి సత్తిరాజు
9704903463.

■ కష్టాల కడలిలో కన్నీటి ధారలతో జీవిత నావ ఛిద్రం ■ మొద్దు బారిన ఆలోచనల పయనం అడ్డదిడ్డం ■ చేదు జ్ఞాపకాలకు పాతరేయాలన్నదే లక్ష్యం కావాలి ■ కొంగ్రొత్త ఆలోచనలకు రెక్కలు తొడిగిన నూతన వత్సరం ■ ప్రపంచ దేశాల యుద్ధ కాంక్షలకు ఈ ఏడాదైనా విరామం దొరికేనా? ■ భారతావని కోరుకునే శాంతికి ఫలితాలు లభించేనా?

చుట్టూ చిమ్మచీకట్లు కమ్ముకుంటున్న సమయంలో ఆకస్మికంగా భువిపై వెలుగు చీర పరచినట్టు ఒక చిన్న ఆశావహ దృక్పథం మనిషి మనుగడను కాపాడుతుంది. కష్టాల కడలిలో కన్నీటి ధారలు జీవిత నావను ఛిద్రం చేస్తుంటే, గమ్యానికి చేరే నావను ముంచేయడానికి సిద్ధమవుతుంటే,నావ తీరానికి దగ్గరౌతున్న కొద్దీ వేగంగా గమ్యానికి చేరాలని తొందర పడుతున్నా, నావను ముంచెత్తుతున్న నీరు ఊపిరిని సంద్రంలో కలిపేయాలని ఉత్సాహ పడుతుంటే, చావు బ్రతుకుల మధ్య జరుగుతున్న ఈ మానసిక సంఘర్షణలో హృదయం ఛిన్నాభిన్నమై పోతుంటే,మెదడు మొద్దు బారిపోయి ఆలోచనలు అడ్డదిడ్డంగా పయనిస్తుంటే, నిస్సహాయ స్థితిలో గమ్యం కోసం సాగే పయనం ఎంత భయంకరంగా ఉంటుందో!!

ప్రమాదపుటంచు నుండి బయటపడాలనే కోరిక బలీయమైతే, మొద్దుబారిన మెదడు మేల్కొని, ఆలోచన మొలకెత్తింది,గమ్యం వైపు నావ దూసుకు పోయింది. ఒడ్డున పడిన మనసు కుదుటపడి, ఆనందడోలికల్లో తేలియాడింది. చీకటి తొలగింది. వెలుతురు ప్రసరించింది. బ్రతుకు విలువను తెలిపింది. బాధ్యతను గుర్తు చేసింది. బ్రతకాలనే తలంపు జీవితాన్ని మార్చేసింది. ఎన్నో జీవితాల్లో కష్టాల కథలు దాగున్నాయి. బాధల బరువులు కన్నీటి అధ్యాయాలై, కలతకు గురిచేస్తుంటే, ఎక్కడో ఆశాదీపం తళుక్కున మెరిసింది. ఆ ఆలోచన చేదు జ్ఞాపకాలకు పాతరేయాలని సూచించింది.

కొంగ్రొత్త ఆలోచనలకు రెక్కలు తొడిగింది. నూతన సంవత్సరంగా అరుదెంచి, అలరించాలని ఉత్సాహ పడింది. జీవితంలో కష్టాలు, కన్నీళ్లు, ఆనందం, విషాదం,కలిమిలేములు చీకటి వెలుగుల్లా దోబూచులాడుకుంటాయి. వాటిని దాటుకుంటూ,మనో నిబ్బరంతో ముందుకు సాగడంలోనే స్థితప్రజ్ఞత కనిపిస్తుంది. కష్టాలను,సుఖాలను సమంగా స్వీకరించి, వెలుతురు వైపు పయనించడానికి ప్రయత్నించం లోనే నిజమైన దార్శనికత కనిపిస్తుంది. అయితే చెప్పడానికి హితోక్తులు బాగానే ఉంటాయి. కొన్ని కొన్ని సందర్భాల్లో కష్టాలను అధిగమించడం దుస్సాధ్యంగా కనిపిస్తుంది. అన్ని సమస్యలకు పరిష్కారముంటుందని పెద్దలు చెబుతుంటారు. అర్థిక సమస్యలు మనిషిని అల్లకల్లోలం చేస్తాయి.

చేతిలో చిల్లిగవ్వలేక,సంపాదించే మార్గం లేక, ఆరోగ్యం సహకరించక, బాధలను భరించలేక సతమత మయ్యే వారిని సమాజమే ఆదుకోవాలి. మానవత్వం చిగురించాలి. ఇదే వారి సమస్యకు పరిష్కారం. ప్రతీ వ్యక్తి తన స్థోమతకు మించి, అప్పులు చేసి, అసలుకు మించిన వడ్డీలతో రుణభారం భరించలేక గుండె బద్దలై మరణిస్తుంటే, మరికొంత మంది ఆత్మహత్యలకు పాల్పడుతుంటే వారి కుటుంబసభ్యులు దిక్కులేక రోదిస్తుంటే మాన వత్వం నశించిన వారంతా పిశాచాల్లా పీక్కుతింటుంటే, ఆవేదనలు ఆకాశాన్నంటుతున్నాయి. అన్నీ సమస్యలను దాటుకుంటూ, వెలుతురు వైపు పయనించడానికి ప్రయత్నించంలోనే నిజమైన దార్శనికత కనిపిస్తుంది. అయితే చెప్పడానికి హితోక్తులు బాగానే ఉంటాయి. కొన్ని కొన్ని సందర్భాల్లో కష్టాలను అధిగమించడం దుస్సాధ్యంగా కనిపిస్తుంది. వీటికి సమాజమే పరిష్కారం చూపాలి.ప్రతీ ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి.ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. ముందు చూపుతో వ్యవహరించాలి.యువత తమ బాధ్యతను గుర్తెరిగి ప్రవ ర్తించాలి. చదువులు ఉపాధికి మార్గంగా మలచు కోవాలి.

సంపా దన సక్రమంగా వినియో గిం చాలి. ఆరోగ్య సమస్యలు చుట్టిముట్టిన ప్పుడు ఆర్థిక సమస్యలతో సతమతమయ్యే పరిస్థితులు ఉత్పన్నం కారాదు. వ్యక్తినైనా, కుటుంబాన్నైనా, దేశాన్నైనా కాపాడ గలిగేది ఆర్థిక క్రమశిక్షణ. ఎన్నో దేశాలు ఆర్థిక క్రమశిక్షణ పాటించని కారణంగా, ఆర్థిక మాంద్యానికి గురై అలమటిస్తున్నాయి. పాకిస్తాన్ వంటి దేశాల్లో భిక్షాటన ఉపాధి అవకాశంగా రూపాంతరం చెందింది. తాలిబాన్ల పాలనలో ఆఫ్గనిస్తాన్ అరాచకానికి కేరాఫ్ అడ్రసుగా మారింది. శ్రీలంక అప్పులతో అస్తవ్యస్తమైనది. ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న బంగ్లాదేశ్ మత ఛాందసవాదుల ఉన్మాదంతో మొదటికొచ్చింది.

ఆయుధబలంతో సహజవనరులతో అలరాడుతున్న రష్యా ఉక్రెయిన్ దేశాలు కేవలం ఆధిపత్య భావజాలం వలన ఆర్థికంగా విధ్వంసమై యుద్ధాన్ని ఆపడానికి ఎవరైనా మధ్యవర్తిత్వం వహిస్తే బాగుంటుందని లోలోపల తహతహలాడుతున్నాయి. ఇరు దేశాల గౌరవానికి భంగం వాటిల్లకుండా ఇగో సాటిస్ఫేక్షన్ కోసం మధ్యేమార్గం అన్వేషిస్తున్నాయి. కేవలం పట్టుదలకు పోయి భావితరాల భవిష్యత్తును విధ్వంసం చేసిన ఈ ఇరుదేశాలు భవిష్యత్తులో కోలుకునే అవకాశముందా? నిర్మించడం కష్టం- విధ్వంసం సులభం.

ఈ చిన్న విషయాన్ని ఎవరూ పరిగణలోకి తీసుకోవడం లేదు. భారత్ ను దెబ్బతీయడానికి పొరుగు దేశాలు వ్యూహాలు పన్నుతున్నాయి. రష్యా- ఉక్రెయిన్ల నుంచి గుణపాఠాలు నేర్చుకోని ఇజ్రాయిల్, ఇరాన్ దేశాలు యుద్ధోన్మాదం వైపు పయనిస్తున్నాయి. ప్రపంచాన్ని కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. సరైన ఆలోచన లేకుండా, దార్శనికత కరువై, ప్రపంచాన్ని భయభ్రాంతులకు గురిచేస్తూ, ప్రజల జీవితాల్లో చీకటిని నింపుతున్న విద్వేషం అంతమయ్యేదెప్పుడు? నూతన సంవత్సరంలో నైనా ఈ ధోరణి మారాలి. ప్రజలకు విద్యా వైద్య సదుపాయాలు, జీవించడానికి మౌలిక సదుపాయాలు కల్పించాలి. వ్యక్తులు,వ్యవస్థలు, కుటుంబాలు, దేశాలు అనవసరమైన బేషజాలకు పోకుండా బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తూ, ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ, ఆనందదాయకమైన, నాణ్యమైన జీవన ప్రమాణాలతో అభివృద్ధి వైపు సాగాలి. అప్పులు లేని,ఆత్మహత్యలు లేని సమాజం రూపుదిద్దుకోవాలి. 2024 వ సంవత్సరంలో ఎదురైన సంక్షోభాలను,సమస్యలను గుణపాఠాలుగా తీసుకుని, 2025 సంవత్సరం ఆనందంగా సాగాలని ఆశిదాం.

# సామాజిక “న్యాయం కోసం” కులగణన చేయాల్సిందే


మన్నారం నాగరాజు
95508 44433

■ కుల లెక్కింపు రాజ్యాంగ రీత్యా రీత్యా అత్యవసరం....! ■ 75 ఏళ్లుగా బీసీల సమస్యలను నిర్లక్ష్యంచేయటం వల్లే ప్రస్తుత పరిస్థితి ■ దాదాపు 2550 కులాలకు ఇప్పటికీ పార్లమెంట్లోకి ప్రవేశించే అర్హత దొరకలే ■ కులంపై తొలిగా అధ్యయనం చేసిన బ్రిటీష్ సామాజిక శాస్త్రవేత్తలు ■ ఆంగ్లేయుల పాలనలో 10 సంవత్సరాల కొకసారి చొప్పున 6సార్లు కుల జనాభా గణన ■ కుల వృత్తుల అభివృద్ధికి నిర్మాణాత్మక చర్యలు చేపట్టాలి

(నిన్నటి సంచిక తరువాయి)

జెండర్ (స్త్రీ-పురుష) లెక్కలు సేకరించడంతో స్త్రీల బాలికలపై అణచివేత, వారి పట్ల వివక్షత బయటకువచ్చాయి. ఉదాహరణకు ఉత్తర, పశ్చిమ ఇండియాలో అగ్రకులాల్లో స్త్రీల జనాభా / ఆడపిల్లల జనాభా తక్కువగా వుండటంతో ఆడ పిల్లల హత్య ఆ కులాల్లో ఎక్కువగా వుందన్న విషయం బయటకువచ్చింది. అదే విధంగా కుల బహిష్కృతులు (అంటరాని వారు తదుపరి కాలంలో షెడ్యూల్డు కులాలు), షెడ్యూల్డు తెగల జనాభా లెక్కలు వెలుగులోకి వచ్చాయి. మతం ఆధారంగా వచ్చిన జనాభా లెక్కల ఆధారంగా 1909లో మింటోమార్లే సంస్కరణల ద్వారా ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గాలు. ఆ తదుపరి 1935లో షెడ్యూల్డు కులాలకు ప్రత్యేక నియోజక వర్గాలను డా॥ అంబేద్కర్ సాధించడం, మరోవైపు ద్రావిడ భాషాసిద్ధాంతం ఆధారంగా ద్రవిడ వాదం పెరియార్నాయకత్వంలో తమిళనాట ప్రారంభంకావడం. 'కులం' రాజకీయాంశంగా మారడంతో మదరాసు, బోంబే ప్రావిన్సులలో పెరియార్, డా అంబేద్కర్నాయకత్వంలో బ్రాహ్మణేతర ఉద్యమం, దళిత ఉద్యమం రూపుదిద్దుకోవడం గొలుసుకట్టుగా జరిగిన పరిణామాలు, కేవలం కుల జనాభా గణన మాత్రమే దీనికి దోహదపడిందని చెప్పలేం కానీ ప్రభావితం చేసిన అంశాల్లో కులగణన కూడా ఒకటి అని చెప్ప వచ్చు. కులం రాజకీయ పోటీని పెంచి తద్వారా రాజకీయ సమీక రణకు మూలమవ్వడం ఈ కాలంలోనే (1871-1931) జరిగింది, ఇందుకు మినహాయింపు మహాత్మ ఫూలే ఆధ్వర్యంలో జరిగిన బహుజన ఉద్యమం (1848), పంజాబ్లో దళితుల ఆది ధర్మ ఉద్య మం, పశ్చిమ బెంగాల్ నామశూద్ర ఉద్యమం (1891) అత్యంత వేగంగా ముందుకు వచ్చి నా దేశ విభజన వల్ల ఆ రెండు ఉద్యమాలూతెరమరుగైపోయాయి

కులగణన వలన కొత్త కులాలు వునికిలోకి వచ్చాయి. ఉదాహరణకు దక్షిణ దేశంలో ఆది ఆంధ్ర-ఆది ద్రావిడ కులాలు కొత్తగా 1922 సం వత్సరం నాటికి, అదే విధంగా పల్లి కులస్థులు వన్నియకుల క్షత్రియులుగా పేరుమార్చుకున్నారు. కల్లు గీత అవలంబించే షానార్లు నాడార్లుగా పేరుమార్చుకున్నారు. అంతేగాక దేవాలయ ప్రవేశం కోసం బ్రాహ్మలతో హ్నోదా కోసం పోటీపడటంతో దక్షిణ దేశాన అనేక చోట్ల కులఘర్షణలు జరిగాయి. దక్షిణ భారతాన, పశ్చిమభార తాన ముఖ్యంగా మద్రాసు, బొంబాయి ప్రావిన్సులలో 1900-20 కాలంలో కుల స్పృహ, చైతన్యాలు విపరీతంగా పెరిగాయి, హక్కుల కోసం, గౌరవం, హోదా కోసం, దేవాలయ ప్రవేశం కోసం వెనుక బడిన కులాలు, అంటరాని కులాలు డిమాండ్ చేయడం బలపడింది. విద్య, ఆర్థిక, సాంఘిక, రాజకీయ రంగాల్లో బ్రాహ్మణేతరులు వెనుకబడిన విషయాలను గుర్తించాలని ఉద్యమం మొదలైంది. విద్య, ఉద్యోగ రంగాల్లో కులగణన వలన బ్రాహ్మణులే ఆయా రంగాల్లో సిం హ భాగం ఆక్రమించారని బయటపడింది. దీంతో జస్టిస్ పార్టీ ప్రభుత్వం మద్రాసు ప్రావిన్సులో 1921, 1922, 1926లో కమ్యూనల్ జీ.వో.లు జారీ చేసింది, విద్య, ఉద్యోగ రంగాల్లో కులం ప్రస్తావన మొదలైంది. రిజర్వేషన్లు ఇటు మద్రాసు ప్రావిన్సులో, అంతకు ముందే కొల్హాపూర్ సంస్థానంలో 1908లో (ఛత్రపతి సాహు మహరాజ్ ద్వారా) ప్రారంభమయ్యాయి. 1926, డిసెంబర్ 10న సర్పెట్టి త్యాగరాయశెట్టి, నాయకర్లు” నాన్-బ్రాహ్మిన్ మేనిఫెస్టో' (బ్రాహ్మణేతర ప్రణాళిక) విడుదల చేశారు, దీంతో బ్రాహ్మణ వర్గాల్లో కలకలం మొదలైంది. హిందూ మహాసభ కుల జనాభా గణన ఆపివేయాలని డిమాండ్చేయడం మొదలు పెట్టింది, కుల స్పృహ “భారత జాతీయ వాదాన్ని” దెబ్బతీస్తుందన్న ఆందోళన భారత జాతీయ కాంగ్రెస్ బ్రాహ్మణ-బనియా వర్గాల్లో ప్రారంభమైంది. ఇదే విషయాన్ని బ్రాహ్మణ సోషియాలజిస్టులు జి.ఎస్. ఘురే నుంచి ఇప్పటి వరకూ ఆయన శిష్యులు తమ రచనల్లో ప్రస్తావిస్తూనే వున్నారు. కుల చైతన్య బహుజన వాదం బ్రాహ్మణ జాతీయవాదానికి పోటీగా మారడం (మహాత్మాపూలే పెరియార్ - అంబేద్కర్ ఉద్యమాల ద్వారా) వారి కలవరపాటుకు ప్రధాన కారణం. అంటరాని వారు షెడ్యూల్డు కులాలుగా, ఆదివాసీలు షెడ్యూల్డు ట్రైబ్స్ ప్రత్యేక అస్తిత్వవర్గాలుగా (కేటగిరీ) ఏర్పడటంతో గాంధీ స్వయంగా రంగంలోకి దిగాడు. భగవద్గీతతో హిందూ మతాన్నిపతిష్టంచేస్తూ ఉగ్రహిందూ, తిలక్, సావర్కార్లకు భిన్నంగా తేనె పూసిన కత్తిలా “వర్ణా శ్రమ ధర్మం, కర్మ సిద్ధాంతం, పునర్జన్మ, వంశపారంపర్య వృత్తి సమర్థన' ల ద్వారా దేశ జనాభాలో సగభాగం వున్న బీసీలను హిందూ మతంలోకి మరల్చేందుకు ప్రయత్నించి సఫలీకృతుడయ్యాడు. తద్వారా బీసీల వెనుకబాటుకు మతపర సమర్థన లభించింది. ఈ విధంగా మహాత్మ పూలే ప్రతిపాదించిన శూద్ర (ఓబీసి), అతిశూద్ర (ఎస్సి, ఎస్టి) ఐక్య సంఘటనకు హిందూమత తాత్విక సమర్ధన ద్వారా గాంధీ తెలివిగా అడ్డు




కట్ట వేయగలిగాడు. మరోవైపు “హరిజనోద్యమం, దేవాలయ ప్రవేశోద్యమం” ద్వారా దళితులనూ హైందవీకరించే ఎత్తుగడలకు కూడా పాల్పడి మహాత్మాఫూలే, డా॥అంబేద్కర్ సిద్ధాంత ప్రభావం ఎస్సి, బీసీలపై పడకుండా, ఎస్సి-బీసీలు కలవకుండా, రిజర్వేషన్లు బీసీలకు అందకుండా ఒక 'మహాకుట్ర'ను 1930 నాటికే రూపకల్పన చేయ గలిగారు,1939లో మద్రాసు అసెంబ్లీలో రిజర్వేషన్లను తీవ్రంగా వ్యతిరేకించే కాంగ్రెస్ నాయకుడు పి.సత్యమూర్తి “దేశాన్ని కులాల పేరుతో విభజించకూడదు”అంటూ కుల జనాభా గణనను నిలిపివేయాలని డిమాండ్ చేశాడు. అటు బ్రాహ్మణవాదులు, ఇటు కాంగ్రెస్వాదులు కూడా బీసీలు తమ పట్టునుంచి జారిపోయే ప్రమాదం గమనించి బ్రిటీషువారిపై ఒత్తిడి పెంచారు. దాంతో 1941 నుంచీ కులగణన జనాభా గణన నుంచి తొలిగించారు. దాదాపు 60 సంవత్సరాల తర్వాత మరలా 1990లో మండల్ కమిషన్ నివేదిక అమలు కావడం ఓబీసీ చైతన్యాన్ని దేశవ్యాప్తం చేసింది, దాంతో 1991 నుంచి కులగణన జనాభా గణనలో చేర్చాలన్న డిమాండ్ మొదలై 2001లో గరిష్ట స్థాయికి చేరింది, ఇపుడు 2011 జనగణన సందర్భంగా మరలా 'కులం' లెక్కలు తేల్చాలని ఓబీసీ నాయకత్వం ఉద్యమించడంతో, మరోవైపు సుప్రీంకోర్టు సూచన చేయడంతో కేంద్రం పునరాలోచనలో పడింది, మంత్రివర్గ కమిటీని ఇందుకోసం ఏర్పరచింది. బహుశా 2011 జనగణనలో కులగణన ఆనాటి ప్రభుత్వం చేసింది కానీ సమగ్రంగా జరగలేదనేది నగ్న సత్యం. ఈనాటి కూడా అవే సంఖ్యతో అభివృద్ధి అంటూ పేద ప్రజలు మోసం చేస్తున్నది పాలకులు కాదా....!

కులగణన ప్రధాన ప్రయోజనం సామాజిక న్యాయం. జనాభాలో ఎస్సి, ఎస్టి, ఒబిసిల దామాషా ప్రకారం సంక్షేమ పథకాల ప్రయోజనాలను అదే దామాషాలో అందజేయటం, మండల్ కమిషన్ సిఫారసులు అమలులోకి వచ్చాక కూడా 27 శాతం ఒబిసి రిజర్వేషన్లలో సింహభాగాన్ని ఆ కులాలలోని ఆధిక్య కులాల వారు ఎగరేసుకు పోతున్నారనే ఆరోపణలు బలపడుతున్నాయి. ఎస్సి వర్గీకరణకు కూడా ఇదే ప్రాతిపదిక, (దీన్ని సుప్రీంకోర్టు సమర్థించినా ఆ తీర్పు అమలుకు కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయలేదు, ఆంధ్ర, తెలంగాణ ప్రభుత్వాలు ఉపకులాల వర్గీకరణకు కమిషన్లు వేశాయి), బిజెపి కులగణనకు ఇంతవరకుసుముఖతతెలియజేయకపోయినా, రాజకీయ లబ్ధికోసం ఒబిసి ఆధిక్య కులాలను ఎత్తిచూపుతూ వారిలోని అత్యంత వెనుక బడిన కులాలనుపదవులఆశతో కూడగడుతున్నది. మరో చిత్రమేమంటే, కాంగ్రెస్ పార్టీ స్వప్రయోజనం కోసం ఎస్సి, ఎస్టి, ఒబిసిల్లో చీలిక తెస్తున్నదని ప్రధాని నరేంద్ర మోదీ ఝార ండ్, మహారాష్ట్ర అసెంబ్లీఎన్నికల్లో నిందా ప్రచారం చేస్తున్నారు. కాగా, తాము అధికారంలోకి రాగానే జాతీయస్థాయిలో అధికారికంగా కులగణన చేబడతాం, రిజర్వేషన్లపై 50శాతం సీలింగ్ గోడను బద్దలు కొడతాం అంటున్నారు కాంగ్రెస్నాయకుడు, లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఆయన తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారమే తెలంగాణలోని రేవంత్రెడ్డి ప్రభుత్వం 'సమగ్ర కుటుంబ సర్వే' పేరుతో కుల గణన షురూ చేసింది. ఇది దేశానికే ఆదర్శం అంటున్నారు రాహుల్గాంధి. 75 ప్రశ్నలతో కూడిన ప్రశ్నా వళిలో కుటుంబ ఆర్థిక - సామాజిక స్థితిగతులకు సంబంధించిన ప్రశ్నలకు ప్రతిఘటన ఎదురవుతోంది, ఆ సమాచారం ఉపయోగించి తాము పొందుతున్న సంక్షేమ పథకాలు ప్రయోజనాన్ని ప్రభుత్వం రద్దు చేస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఉంచుతామని, వాస్తవ పరిస్థితి బేరీజు వేసుకుని, అర్హులందరికీ ప్రయోజనాలు అందించేందుకే ఈ సర్వేఅని మంత్రులు, అధికారులు నచ్చజెబుతున్నారు. ప్రతిపక్ష బిఆర్ఎస్ కులగణనను వ్యతిరేకించకుండానే ఆ అసంతృప్తికి ఆజ్యం పోస్తున్నది,


ప్రస్తుతం తెలంగాణలో ఉన్న 112 బిసి కులాలు విద్య, ఉద్యోగాల్లో 29 శాతం రిజర్వేషన్ అనుభవిస్తున్నాయి, ముస్లిం బిసిలకిచ్చిన 4 శాతం రిజర్వేషన్ కూడా అందులో చేరి ఉంది, రానున్నస్థానికసంస్థలఎన్నికల్లోబిసిలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో వాగ్దానం చేసింది. బిసిడిక్లరేషన్లో పెట్టింది, రూపుదిద్దుకున్నాయి, బిసి కుల గణన చాలా సున్నితమైన అంశం, మండల్ కమిషన్ సిఫారసులు వెల్లడిస్తే అగ్రవర్ణాల నుంచి ఏదో కల్లోలం వస్తుందన్న భయంతో ఆ నివేదికను ఇందిరాగాంధి ప్రభుత్వం చాలా సంవత్సరాలు తొక్కిపట్టింది, 2011లో నిర్వహించిన సామాజిక -ఆర్థిక, కుల జన గణను కేంద్ర ప్రభుత్వం బయట పెట్టలేదు, కర్నాటకలో 10ఏళ్ల క్రితమే అటువంటి సర్వే నిర్వహించి, తుది నివేదికను ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు సమర్పించినా అది వెలుగు చూడలేదు. బిహార్ నితీష్కు మార్ ప్రభుత్వం కులగణన నిర్వహించి, దాని ప్రకారం బిసిలకు, అత్యంత వెనుకబడిన కులాలకు రిజర్వేషన్లు పెంచుతూ తెచ్చిన రెండు చట్టాలను పట్నా హైకోర్టు కొట్టివేసింది. తమిళనాడు ప్రభుత్వం అత్యంత వెనుక బడిన తరగతుల్లో వన్నియార్లకు 10.5 శాతం కోటా కల్పించగా, కాలం చెల్లిన సమాచారం ఆధారంగా ఈ రిజర్వేషన్కల్పించారని మద్రాసు హైకోర్టు అభిప్రాయ పడింది. ఆ అభిప్రాయాన్నిసుప్రీం కోర్టు సమర్థించింది, మరాఠాలకు రిజర్వేషన్ కల్పించిన మహారాష్ట్ర చట్టం కోర్టులో నిలవలేదు, ఉత్తరాదిన గుజ్జార్లకు రిజర్వేషన్లు కోర్టులో తిరస్కరణకు గురైనాయి. అభివృద్ధి ఫలాల్లో జనాభా దామాషాలో ఎవరి కోటా వారికి దక్కాలంటే తాజా కులగణన తప్పనిసరి. సామాజిక న్యాయం ఉద్దేశించిన ఏ చర్య అయినా అగ్రవర్ణాల వ్యతిరేకతకు గురవుతుంది. ఇవాళ ఓట్ల కోసం బిసి జపం చేస్తున్న బిజెపి, మండల్ కమిషన్ నివేదిక అమలును వి.పి.సింగ్ ప్రభుత్వ ప్రకటించగానే బిహార్ లో అగ్రవర్ణ విద్యార్థులు ప్రారంభించిన ఆందోళనకు బిజెపి ఆజ్యం పోసింది. మండల్ సిఫారసుల ప్రభావం నుండి దృష్టి మరల్చేందుకు మండలక్కు వ్యతిరేకంగా కమండల్ (అయోధ్య రామాలయం) ఆందోళన మొదలుపెట్టింది. ఆర్ఎస్ఎస్ తన పరివారాన్నిరంగంలో దించింది. ఒకవేళ జాతీయ స్థాయిలో కులగణన జరిగితే దాని తర్వాత అగ్రవర్ణాల అధికారం, ఆధిపత్యంపై తీవ్ర ప్రభావం గల అంశాలు ముందుకు రావచ్చు. ఏ మౌలికమైనా మార్పుకైనా ప్రతిఘటన తప్పదు. దాన్ని ఎదిరించేందుకు మెజారిటీ సమాజం సిద్ధపడినపుడే సామాజిక న్యాయం సిద్ధిస్తుంది. రాజకీయాల్లో జనాభా ప్రాతిపదికన వారికి అవకాశాలు లభ్యంకావడంలేదు.

దేశ జనాభాలో సగానికిపైగా వున్న కులాలకు చెందిన వ్యక్తులను తోసిరాజంటూ కేవలం రెండూ, మూడూ శాతంగా వున్నకులాలకు చెందిన వ్యక్తులే పాలకులుగా మారిరాజ్యాధికారాన్ని చెలాయిస్తున్నవేళ రాజకీయాల్లో సామాజిక సమానతను సాధించడమనే రాజ్యాంగధర్మం ప్రకారం వారి సామాజిక, ఆర్థిక స్థితిగతులు ఎలావున్నాయో తెలుసుకోవడం ద్వారా వెనుక బడిన కులాలు, తరగతుల ప్రజల అభ్యున్నతికి అవసరమైన పథకాలు, ప్రణాళికలను రచించి వాటిని అమలు పరచవచ్చు. తద్వార వివిధ కులాల ప్రజల మధ్య సామాజిక, ఆర్థిక సమానతల సాధనకు ఊపిరులూదవచ్చుననేది తన లక్ష్యంగా తెలంగాణా ప్రభుత్వం భావిస్తోంది. భారత రాజ్యాంగ నిబంధనల సాక్షిగా ఈ దేశ ప్రజలందరి మధ్య సామాజిక, ఆర్థిక సమానతల సాధన కోసం కుల గణన తోడ్పడుతుందని చెప్పకతప్పదు. రాబోయే కాలంలో భారతదేశంలో జరగబోయే జనాభా గణనలో భాగంగా కుల గణన జరిగినప్పుడే అన్ని కులాల కు చెందిన ప్రజలకు రాజ్యాంగ బద్ధమైన ప్రయోజనాలు సమానంగా అందుబాటులోకి వస్తాయనేది పాలనా నిపుణుల నిశ్చితాభిప్రాయం. దేశంలో కుల గణనకు తెలంగాణ రాష్ట్రమే రోల్మోడల్గా నిలుస్తుంది. కుల రహిత వ్యవస్థ ఏర్పడాలంటే కులగణనతప్పనిసరి అవసరం. బడుగు బలహీనవర్గాలు సామాజికంగా కాస్త పై స్థాయికి చేరుకున్నప్పుడే కులాంతర వివాహాలు జరుగుతాయి. ఆ విధంగా కుల నిర్మూలన జరుగుతుంది. రాజ్యంగం ప్రకారం పౌరులందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం లభించాలి. అవసరమైన గణాంకాలు లేకుండా సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధించగలం కులగణాంకాల మన బిడ్డల భవిష్యత్తు కొరకై ప్రభుత్వం చేపడుతున్నకులగణాంకాలను స్వాగతించాల్సిందే.

# సైబర్ నేరాలకు అడ్డా వాట్సప్

### కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ: ఈ ఇంటర్నెట్ యుగంలో సైబర్ నేరాలు నానాటికీ పెరిగిపోతున్నాయి. రోజుకో కొత్త పంథాలో నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. భారీ లాభాల పేరుతో ఆశజూపడం లేదా డిజిటల్ అరెస్టుల పేర ఓతో భయభ్రాంతులకు గురిచేస్తూ డబ్బులు గుంజుతున్నారు. ఈ మోసాలకు సైబర్ నేరగాళ్లు ఎక్కువగా మెసేజింగ్ ప్లాట్ఫాట్ 'వాట్సప్ 'నే వినియోగిస్తున్నారట..! ఈ మేరకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఓ నివేదికలో వెల్లడించింది.
వాట్సప్ వేదికగా స్కామర్లు ఎక్కువగా ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్నారని హోంమంత్రిత్వ శాఖ పేర్కొంది. ఆ తర్వాత ఈ జాబితాలో టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్ ఉన్నట్లు పేర్కొంది. 2023-24 సైబర్ మోసాల జాబితాను హోంశాఖ తాజాగా విడుదల చేసింది. 2024 తొలి మూడు నెలల్లో వాట్సప్ వేదికగా జరిగిన మోసాలకు సంబంధించి 43,797 ఫిర్యాదులు వచ్చినట్లు ఆ నివేదికలో వెల్లడించింది. ఇక, టెలిగ్రామ్లో మోసాలపై 22,680, ఇన్స్టా వేదికగా జరిగే నేరాలపై 19,800 ఫిర్యాదులు వచ్చాయని తెలిపింది. ఈ నేరాల కోసం గూగుల్ సర్వీసెస్ ప్లాట్ఫామ్లను మోసగాళ్లు ఉపయోగిస్తున్నట్లు హోంశాఖ తెలిపింది. కొంతమందిని లక్ష్యంగా చేసుకుని ప్రకటనలు చేసేందుకు గూగుల్ అడ్వర్టైజ్మెంట్ ప్లాట్ఫామ్ను వినియోగిస్తున్నట్లు తెలిపింది. ఈ తరహా మోసాల కట్టడి కోసం తాము చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. డిజిటల్ లెండింగ్ యాప్ల గురించి ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ఆయా సామాజిక మాధ్యమాలతో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపింది.



# తొలిరోజే రైతన్నపై కేంద్రం వరాల జల్లు

**■ పీఎం ఫసల్ బీమా యోజన కేటాయింపులు పెంపు.. ■ కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం ■ ప్రధాని నేతృత్వంలో సీసీఈఏ భేటీ ■ ఎరువుల బస్తాను రూ.1,350 చొప్పున ఇచ్చేందుకు రూ.3,850 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ■ 2025 మొదటి క్యాబినెట్ భేటీ రైతుల శ్రేయస్సు కోసం అంకితం అంటూ మోడీ ట్వీట్లు**





డిల్లీ: నూతన ఏడాది ప్రారంభమైన తొలి రోజే దేశవ్యాప్తంగా రైతన్నలపై కేంద్రం వరాల జల్లు కురిపించింది. రైతాంగ సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించి, కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది. దీనివల్ల దేశవ్యాప్తంగా రైతన్నలకు మేలు చేకూరుతుందని చెప్పవచ్చు. కొత్త సంవత్సరంలో కేంద్ర కేబినెట్ సమావేశాన్ని జనవరి ఒకటో తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి కేంద్ర మంత్రులందరూ, హాజరు కాగా రైతన్నలకు సంబంధించిన పలు పథకాలపై సుదీర్ఘ చర్చ సాగింది. ఇప్పటివరకు రైతన్నలకు వర్తిస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని మరింత విస్తృతం చేయాలన్న ఉద్దేశంతో, నష్టపరిహారాన్ని పెంచినట్లు కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.
ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా రూ. 69515 కోట్ల రూపాయల లబ్ధికి కేంద్రం నిర్ణయం తీసుకోవడంతో దేశ వ్యాప్తంగా 4 కోట్ల మంది రైతన్నలకు, ఆర్థిక భరోసా కలగనుంది. కేంద్రం అందించే పంట నష్ట సాయంను 23 రాష్ట్రాలు, 4 కేంద్ర పాలిత ప్రాంతాలు భాగస్వామ్యం అవుతుండగా, ఈశాన్య రాష్ట్రాలకు 90% మిగిలిన రాష్ట్రాలకు 50% కేంద్రం భరించనుంది. అంతేకాదు మరో శుభవార్తను సైతం కేంద్రం ప్రకటించింది. డీఏపీ ఎరువుల బస్తాలను కేవలం రూ. 1350 లకే అందించేందుకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. ప్రధానంగా రైతన్నలు ఏ పంట సాగుచేసినా, డీఏపీ ఎరువులను అధికంగా వినియోగిస్తారు. డీఏపీ ఎరువులపై అదనపు భారంను కేంద్రం భరించాలని కేబినెట్ మీటింగ్ లో నిర్ణయించింది. డీఏపీ ఎరువుల సబ్సిడీకి అదనంగా రూ. 3850 కోట్లను కేటాయించింది. 2014-24 వరకు ఎరువుల సబ్సిడీకి రూ. 11.9 లక్షల కోట్లు ఖర్చు చేసిన కేంద్రం, 2024 లో మూడోసారి కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 6 లక్షల కోట్ల తో 23 కీలక నిర్ణయాలను రైతుల కోసం కేంద్రం తీసుకుంది..మొత్తం మీద కేంద్రం ఎరువుల బస్తాల ధరలను తగ్గించడంపై రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2025 ఏడాదిని రైతు సంక్షేమ ఏడాదిగా కేంద్రం నిర్ణయించినట్లు కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర తొలి క్యాబినెట్ సమావేశంలో అన్నదాతల సమస్యలపై ప్రత్యేక చర్చ సాగిందన్నారు. భారతదేశానికి వెన్నెముక లాంటి రైతన్నలను ఆదుకునేందుకు కేంద్రం ఎప్పుడు ముందుంటుందని, అందులో భాగంగానే పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి ప్రకటించారు. ఏది ఏమైనా తొలి ఏడాది తొలి రోజు రైతన్నలపై కేంద్రం వరాల జల్లు కురిపించిందని చెప్పవచ్చు.
**క్యాబినెట్ నిర్ణయాలపై ప్రధాని మోదీ ట్వీట్ :** క్యాబినెట్ నిర్ణయాలపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. 'రైతుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉన్న ప్రభుత్వం మాది. దేశానికి అన్నం పెట్టేందుకు శ్రమించే మన రైతులు గర్వకారణం. 2025 మొదటి క్యాబినెట్ భేటీని రైతుల శ్రేయస్సు కోసం అంకితం చేశాం. వారి విషయంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నందుకు ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు.

# జమిలి ఎన్నికలు ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకం కాదు

**■ యుసిసి కూడా త్వరలోనే అమలు ■ రాజ్యాంగాన్ని, దేశాన్ని గౌరవించనివారు అర్థం చేసుకోలేరు ■ కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్**



న్యూఢిల్లీ : జమిలి ఎన్నికలు దేశానికి చాలా అవసరమని.. ప్రాక్టికల్ గా చూస్తే దేశ హితం కోసం అలా చేయక తప్పదని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ అన్నారు. జనవరి 8, 2025 న జాయింట్ పార్లమెంటరి కమిటీ జమిలి ఎన్నికల అంశంపై చర్చలు ప్రారంభిస్తుందని ఆయన తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం యూనిఫామ్ సివిల్ కోడ్ ని కూడా అమలు పరిచేందుకు కసరత్తు చేస్తోందని చెప్పారు.
ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "దేశం హితం కోసమే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్ణయాలు తీసుకుంటారు. తుది నిర్ణయం ఆయనది మాత్రమే అవుతుంది. జమిలి ఎన్నికలు కూడా ఆయన ఆలోచనే. ఆయన నిర్ణయమే. ఆయన రెండోసారి 2019లో దేశ ప్రధానిగా ఎన్నికైనప్పుడు అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం చేసి జమిలి ఎన్నికల అంశాన్ని చర్చించారు. ఆ సమావేశంలో అన్ని పార్టీల అధ్యక్షుడు, సీనియర్ రాజకీయ నాయకులు ఉన్నారు. ఇప్పటికే జమిలి ఎన్నికలు ఎలా నిర్వహించాలో ప్రాక్టికల్ గా దీనిపై కార్యాచరణ చేపట్టాం. ఈ పద్ధతి ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం కాదు. రాష్ట్రాల హక్కులని, రాష్ట్ర ఓటర్ల హక్కులని ఎవరూ హరించడం లేదు. రాజ్యాంగం లోని ఆర్టికల్ 368 ప్రకారామే దీని ప్రక్రియ కొనసాగుతుంది. కేంద్ర ఎన్నికల జాబితా, రాష్ట్ర ఎన్నికల జాబితాలను దృష్టిలో ఉంచుకొనే అన్ని అమలవుతాయి" అని తెలిపారు.డిసెంబర్ 18, 2024న వన్ నేషన్ వన్ ఎలక్షన్ (జమిలి ఎన్నికలు) బిల్లుని లోక్ సభలో ప్రవేశ పెట్టాం. కాని దాన్ని ప్రతిపక్ష ఇండియా కూటమి వ్యతిరేకించింది. అందుకే ఆ బిల్లుని పరిశీలించాలని 39 మంది సభ్యులు గల జాయింట్ పార్లమెంటరి కమిటీ (జెపిసి) కి పంపించారు.
**యూనిఫామ్ సివిల్ కోడ్ :** కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ యూనిఫామ్ సివిల్ కోడ్ (యుసిసి) పై కూడా మాట్లాడారు. "బిజేపీ మ్యానిఫెస్టోలో యుసిసి ఒక భాగం. మేనిఫెస్టోలో చెప్పిన అంశాలను మేము తగిన సమయంలో అమలు చేసేందుకు చర్యలు చేపతాం. కొన్ని రాష్ట్రాలు దీన్ని అమలు చేస్తున్నాయి. గోవా, ఉత్తరాఖండ్ రాష్ట్ర అసెంబ్లీలు దీన్ని ఆమోదించాయి. ఇతర రాష్ట్రాలు కూడా ఈ చట్టాన్ని తీసుకురావడానికి ఆసక్తి చూపుతున్నాయి. ఈ అంశంపై భారత లా కమిషన్ పరిశీలిస్తోంది." అని అర్జున్ మేఘ్ వాల్ చెప్పారు.డిసెంబర్ 2024 నెల ప్రారంభంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లోక్ సభలో ప్రసంగం చేస్తే.. దేశంలో సెకులర్ సివిల్ కోడ్ తీసుకురావడానికి పూర్తి బలంతో ముందుకెళుతోందని వ్యాఖ్యానించారు.
"యూనిఫామ్ సివిల్ కోడ్.. ఒక బర్నింగ్ ఇష్యూ.. నేను దీని గురించి చర్చించాలనుకుంటున్నాను. ఈ అంశాన్ని కాన్సిటిటూయెంట్ అసెంబ్లీ నిర్లక్ష్యం చేసే ప్రసక్తి లేదు. యూనిఫామ్ సివిల్ కోడ్పై కాన్సిటిటూయెంట్ అసెంబ్లీ సుదీర్ఘంగా, లోతుగా చర్చించింది, పరిశీలించింది. చర్చల్లో అన్ని అంశాలు పరిశీలించిన తరువాత తదుపరి ఏ ప్రభుత్వం అధికారంలో ని వచ్చినా యూనిఫామ్ సివిల్ కోడ్ ని దేశంలో అమలు చేయాల్సిందే.ఈ నిర్దేశాలు రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్వయంగా అప్పటి కాన్సిటిటూయెంట్ అసెంబ్లీకి నిర్దేశించారు. అయితే ఈ విషాయన్ని రాజ్యాంగాన్ని, దేశాన్ని గౌరవించనివారు అర్థం చేసుకోలేరు. వారు కేవలం అధికారం మాత్రమే తపిస్తూ ఉంటారు. అంబేద్కర్ ని వారు పూర్తిగా అర్థం చేసుకోలేరు. మతపరంగా ఉన్న వ్యక్తిగత చట్టాలను నిషేధించాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బలంగా వాదించేవారు. " అని ప్రధాని మోదీ అన్నారు.

## అయ్యప్ప భక్తుల నడక యాత్ర నిలపివేత

### ఫారెస్ట్ రూట్ స్పెషల్ పాస్లు తాత్కాలికంగా బంద్!
### ట్రావెన్కోర్ దేవస్వమ్ బోర్డు కీలక నిర్ణయం



తిరువనంతపురం షౌశబరిమల అయ్యప్ప భక్తులకు అలర్ట్. అయ్యప్ప దర్శనం కోసం అటవీ మార్గంలో కాలినడకన వెళ్లే భక్తుల కోసం జారీ చేసే ప్రత్యేక పాస్లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ట్రావెన్కోర్ దేవస్వమ్ బోర్డు (టీడీబీ) తెలిపింది. వర్చువల్ క్యూ సిస్టమ్, స్పాట్ బుకింగ్ ద్వారా పంబా మీదుగా వచ్చే భక్తులు ఎక్కువ సేపు దర్శనం కోసం వేచి ఉండకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ట్రావెన్కోర్ దేవస్వమ్ బోర్డు సభ్యుడు ఏ అజికుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు.
**అటవీ మార్గంలో భారీగా పెరిగిన భక్తులు :** అటవీ మార్గంలో నడిచివెళ్లే 5 వేల మంది భక్తులకు ప్రత్యేక పాస్లు జారీ చేసేందుకు అధికారులు ఇటీవలే ఏర్పాట్లు చేశారు. అయితే అటవీ మార్గం గుండా వచ్చే భక్తుల సంఖ్య ఐదు రెట్లు పెరిగింది. ఈ నేపథ్యంలో ప్రత్యేక పాస్ల జారీపై ఆంక్షలు విధించారు. తదుపరి నోటీసు వచ్చే వరకు ప్రత్యేక పాస్లు జారీ చేయకూడదని ట్రావెన్కోర్ దేవస్వమ్ బోర్డు (టీడీబీ) ఓ ప్రకటనలో పేర్కొంది.
**ఫారెస్ట్ రూట్లో శబరిమల వెళ్తే స్పెషల్ దర్శనం**
అటవీ మార్గాల ద్వారా నడిచి వెళ్లే యాత్రికుల కోసం ప్రత్యేక దర్శన ఏర్పాట్లను గత నెలలో చేశారు అధికారులు. నడిచి వెళ్లే భక్తులకు దర్శనం కోసం ప్రత్యేక క్యూ సహా అటవీ శాఖ జారీ చేసిన ప్రత్యేక ట్యాగ్లను అందించారు. తాజాగా ఈ ప్రత్యేక పాస్లను నిలిపివేస్తున్నట్లు ట్రావెన్కోర్ దేవస్వామ్ బోర్డు ప్రకటించింది.
**డిసెంబరు 30న తెరుచుకోనున్న ఆలయం:** మండల పూజ సీజన్ ముగిసిన తర్వాత డిసెంబరు 26న శబరిమల ఆలయాన్ని మూసివేశారు. మళ్లీ డిసెంబర్ 30న మకరవిళక్కు ఉత్సవాల కోసం శబరిమల అయ్యప్ప ఆలయాన్ని తెరిచారు. జనవరి 14వ తేదీన శబరిమలలో మకరవిళక్కు నిర్వ హిస్తారు. జనవరి 14వ తేదీన శబరిమల కొండపై అయ్యప్ప భక్తులకు మకరజ్యోతి దర్శనం ఇవ్వనుంది. ఈ ప్రత్యేక ఘట్టానికి దేశవ్యాప్తంగానే కాకుండా, విదేశాల నుంచి కూడా భక్తులు ఏటా పెద్ద సంఖ్యలో హాజరు అవుతారు.

## ఎనిమిది మంది పాక్ జాతీయులకు 20ఏళ్లు జైలు

### డ్రగ్స్ స్వాధీనం కేసులో ముంబయి కోర్టు తీర్పు

ముంబయి: డ్రగ్స్ కేసులో ముంబయి కోర్టు ఎనిమిది మంది పాకిస్థాన్ పౌరులకు జైలు శిక్ష విధించింది. 2015లో దాదాపు రూ.7కోట్ల విలువైన 200 కిలోల డ్రగ్స్ కేసులో ఒక్కొక్కరికి 20 ఏళ్ల పాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. మాదక ద్రవ్యాల నిరోధక చట్టం కింద ఎనిమిది మందిని దోషులుగా నిర్ధారించిన ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి వారికి శిక్షలు ఖరారు చేశారు. గరిష్ఠంగా 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.2లక్షల చొప్పున జరిమానా విధించారు.

# రెండు దశాబ్దాల్లో గ్లోబల్ ట్రేడ్లో భారత వాటా రెట్టింపు



### ఫారెస్ట్ రూట్ స్పెషల్ పాస్లు తాత్కాలికంగా బంద్!
### ట్రావెన్కోర్ దేవస్వమ్ బోర్డు కీలక నిర్ణయం

తిరువనంతపురం : శబరిమల అయ్యప్ప భక్తులకు అలర్ట్. అయ్యప్ప దర్శనం కోసం అటవీ మార్గంలో కాలినడకన వెళ్లే భక్తుల కోసం జారీ చేసే ప్రత్యేక పాస్లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ట్రావెన్కోర్ దేవస్వమ్ బోర్డు (టీడీబీ) తెలిపింది. వర్చువల్ క్యూ సిస్టమ్, స్పాట్ బుకింగ్ ద్వారా పంబా మీదుగా వచ్చే భక్తులు ఎక్కువ సేపు దర్శనం కోసం వేచి ఉండకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ట్రావెన్కోర్ దేవస్వమ్ బోర్డు సభ్యుడు ఏ అజికుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు.
**అటవీ మార్గంలో భారీగా పెరిగిన భక్తులు :** అటవీ మార్గంలో నడిచివెళ్లే 5 వేల మంది భక్తులకు ప్రత్యేక పాస్లు జారీ చేసేందుకు అధికారులు ఇటీవలే ఏర్పాట్లు చేశారు. అయితే అటవీ మార్గం గుండా వచ్చే భక్తుల సంఖ్య ఐదు రెట్లు పెరిగింది. ఈ నేపథ్యంలో ప్రత్యేక పాస్ల జారీపై ఆంక్షలు విధించారు. తదుపరి నోటీసు వచ్చే వరకు ప్రత్యేక పాస్లు జారీ చేయకూడదని ట్రావెన్కోర్ దేవస్వమ్ బోర్డు (టీడీబీ) ఓ ప్రకటనలో పేర్కొంది.
**ఫారెస్ట్ రూట్లో శబరిమల వెళ్తే స్పెషల్ దర్శనం :** అటవీ మార్గాల ద్వారా నడిచి వెళ్లే యాత్రికుల కోసం ప్రత్యేక దర్శన ఏర్పాట్లను గత నెలలో చేశారు అధికారులు. నడిచి వెళ్లే భక్తులకు దర్శనం కోసం ప్రత్యేక క్యూ సహా అటవీ శాఖ జారీ చేసిన ప్రత్యేక ట్యాగ్లను అందించారు. తాజాగా ఈ ప్రత్యేక పాస్లను నిలిపివేస్తున్నట్లు ట్రావెన్కోర్ దేవస్వామ్ బోర్డు ప్రకటించింది.
**డిసెంబరు 30న తెరుచుకోనున్న ఆలయం :** మండల పూజ సీజన్ ముగిసిన తర్వాత డిసెంబరు 26న శబరిమల ఆలయాన్ని మూసివేశారు. మళ్లీ డిసెంబర్ 30న మకరవిళక్కు ఉత్సవాల కోసం శబరిమల అయ్యప్ప ఆలయాన్ని తెరిచారు. జనవరి 14వ తేదీన శబరిమలలో మకరవిళక్కు నిర్వహిస్తారు. జనవరి 14వ తేదీన శబరిమల కొండపై అయ్యప్ప భక్తులకు మకరజ్యోతి దర్శనం ఇవ్వనుంది. ఈ ప్రత్యేక ఘట్టానికి దేశవ్యాప్తంగానే కాకుండా, విదేశాల నుంచి కూడా భక్తులు ఏటా పెద్ద సంఖ్యలో హాజరు అవుతారు.

# ఎనిమిది మంది పాక్ జాతీయులకు 20ఏళ్లు జైలు

### డ్రగ్స్ స్వాధీనం కేసులో ముంబయి కోర్టు తీర్పు



ముంబయి: డ్రగ్స్ కేసులో ముంబయి కోర్టు ఎనిమిది మంది పాకిస్థాన్ పౌరులకు జైలు శిక్ష విధించింది. 2015లో దాదాపు రూ.7కోట్ల విలువైన 200 కిలోల డ్రగ్స్ కేసులో ఒక్కొక్కరికి 20 ఏళ్ల పాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. మాదక ద్రవ్యాల నిరోధక చట్టం కింద ఎనిమిది మందిని దోషులుగా నిర్ధారించిన ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి వారికి శిక్షలు ఖరారు చేశారు. గరిష్ఠంగా 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.2లక్షల చొప్పున జరిమానా విధించారు.
2015లో గుజరాత్ తీరంలో హెరాయిన్ను తరలిస్తున్న బోటును భారత కోస్ట్గార్డు అధికారులు పట్టుకున్నారు. ఆ బోటులో 11 డ్రమ్ములు, గోధుమ వర్ణంలోని పొడితో కూడిన 20 ప్లాస్టిక్ పౌచ్లను గుర్తించారు. ఆ ప్యాకెట్లలోని పదార్థాన్ని గుర్తించగా.. హెరాయిన్ అని తేలింది. ఎనిమిది మంది పాకిస్థాన్ జాతీయులతో పాటు షౌయిూడు శాటిలైట్ ఫోన్లు, జీపీఎస్ నావిగేషన్ చార్ట్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను సీజ్ చేశారు. అనంతరం నిందితులను దక్షిణ ముంబయి పోలీసులకు అప్పగించారు. అయితే, ఈ కేసులో నిందితులకు గరిష్ఠంగా శిక్ష విధించాలని, మాదకద్రవ్యాల అక్రమ రవాణా చేసేవారికి ఈ తీర్పు హెచ్చరికగా ఉండేలా చూడాలని స్పెషల్ పబ్లి

## ఎంపీ రాఘవ చద్దా బాటలో బీజేపీ ఎంపీ తేజస్వి, సింగర్తో పెళ్లి.. మారుతున్న ట్రెండ్

మ్యారేజ్ విషయంలో యువతీ యువకుల అభిరుచులు మారుతున్నాయా? దేశంలో అమ్మాయిల కొరత వెంటాడుతోందా? ఒకప్పుడు రాజకీయ నేతలు.. ఆ తరహా నేతలతో వియ్య మందుకునేవారు. ఇప్పుడు ఎంపీలు సైతం గ్లామర్ ఇండస్ట్రీకి చెందిన వ్యక్తులనే మ్యారేజ్ చేసుకునేందుకు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది.
ఇటీవల జరిగిన.. జరుగుతున్న మ్యారేజ్లే ఇందుకు ఎగ్జాంపుల్.దేశంలో అన్ని కమ్యూనిటీల్లో అమ్మాయిల కొరత వెంటాడుతోంది. దీని కారణంగా పెళ్లి కాని ప్రసాదులు క్రమంగా పెరిగిపోతున్నారు. నార్తిండియాలో అయితే ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంది. పరిస్థితి గమనించిన పలువురు బిజినెస్మేన్లు సౌత్కి చెందిన హీరోయిన్లను పెళ్లి చేసుకున్న సందర్భాలు లేకపోలేదు. ఇటీవలకాలంలో ఈ సమస్య మరింత ఎక్కువైంది.ఒకప్పుడు అబ్బాయిలు నచ్చిన అమ్మాయిలను ఎంపిక చేసుకునేవారు. ట్రెండ్ మారింది.. ఇప్పుడు అమ్మాయిలు.. నచ్చిన అబ్బాయిలను ఎంపిక చేసుకునే పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా 35 ఏళ్లు దాటిగా చాలామంది ప్రసాదులకు పెళ్లి ఘడియలు రావడం లేదు. ఈ క్రమంలో అబ్బాయిల తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్న సందర్భాలు సొసైటీలో అక్కడక్కడ కనిపిస్తున్నాయి.. వినిపిస్తున్నాయి కూడా.
కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య త్వరలో ఓ ఇంటివారు కాబోతున్నారు. గాయని, శాస్త్రీయ సంగీతం, భరతనాట్య కళాకారిణి శివశ్రీ స్కంద ప్రసాద్ను వివాహం చేసుకోనున్నారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు. ఇందుకు ఇరుకుటుంబాల పెద్దలు ముహూర్తం ఫిక్స్ చేసినట్టు తెలుస్తోంది. అంతా అనుకున్నట్లుగా జరిగితే మార్చి 24న మ్యారేజ్ జరగనుంది. ఎంపీ తేజస్వి సూర్య గురించి చిన్న ఇంట్రడక్షన్. దేశంలో అతి చిన్న వయస్సులో ఎంపీ అయిన వ్యక్తుల్లో ఒకరిగా గుర్తింపు తెచ్చుకున్నారు. బెంగుళూరు దక్షిణ లోక్సభ నుంచి రెండుసార్లు ఎంపీగా గెలిచారు. తేజస్వి స్పీచ్ సైతం ప్రధాని నరేంద్రమోదీ ఆకట్టుకున్న విషయం తెల్సిందే. మోదీ 3.0 కేబినెట్లో మంత్రిగా ఆయనకు ఛాన్స్ ఇస్తారంటూ ప్రచారం సాగింది కూడా.
సింగర్ శివశ్రీ విషయానికొద్దాం.. మద్రాస్ విశ్వవిద్యాలయం నుంచి భరతనాట్యంలో ఎంఏ, మద్రాస్ సంస్కృత కళాశాలలో సంస్కృతంలో ఎంఏ పట్టా పొందారు. పొన్నియిన్ సెల్వన్ - పార్ట్ 2 కు కన్నడ వెర్షన్లో ఓ పాటకు శివశ్రీ తన గాత్రాన్ని అందించినట్లు తెలుస్తోంది. అంతేకాదు శివశ్రీకి ప్రత్యేకంగా యూట్యూబ్ ఛానెల్ ఉంది. దాదాపు 2 లక్షల మంది సబ్స్క్రైబర్ల కూడా ఉంది.ఒక్కసారి వెనక్కి వెళ్దాం.. ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా గతేడాది బాలీవుడ్ హీరోయిన్ పరిణితి చోప్రాను పెళ్లి చేసుకున్నారు. ఈ వేడుకకు కొద్దిమంది బంధు మిత్రులు మాత్రమే హాజరయ్యారు. ఏదైనా పబ్లిక్ ఈవెంట్లకు ఈ జంట కలిసే మీడియా ముందు దర్శనమిస్తున్న విషయం తెల్సిందే.

## సంజయ్ రౌత్పై సొంత పార్టీ కార్యకర్తల దాడి..?



ముంబయి: శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ పై ఆ పార్టీ కార్యకర్తలు దాడికి పాల్పడినట్లు సోషల్ మీడియాలో పలు కథనాలు వెలువడుతున్నాయి. మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే నివాసంలో జరిగిన పార్టీ సమావేశంలో భాగంగా చర్చలు జరుగుతున్న సమయంలో ఠాక్రే మద్దతుదారులు, సంజయ్ రౌత్ల మధ్య విభేదాలు వచ్చినట్లు సమాచారం. ఈనేపథ్యంలో పార్టీ కార్యకర్తలు ఆయనను కొన్ని గంటల పాటు గదిలో ఉంచి తాళం వేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. కాగా ఆయనపై దాడి జరిగిన సమయంలో ఉద్ధవ్ ఠాక్రే అక్కడే ఉన్నట్లు తెలుస్తోంది.
**అసలేమైందంటే? :** సంబంధిత వర్గాల ప్రకారం.. ముంబయిలో కొన్ని నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్రంలో పార్టీ స్థితిని అంచనా వేయడానికి పార్టీ హైకమాండ్ కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశంలో భాగంగా పలువురు కార్యకర్తలు మాట్లాడుతూ సంజయ్ రౌత్ వైఖరి, మాటల వల్ల ఇటీవల జరిగిన ఎన్నికల్లో పార్టీ చాలా నష్టపోయిందని ఆరోపించారు. దీంతో ఆయనకు, కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం నెలకొంది. అనంతరం కార్యకర్తలు సంజయ్ రౌత్ను దారుణంగా కొట్టి.. కొన్ని గంటల పాటు ఓ గదిలో బంధించారని సమాచారం.
**స్థానిక ఎన్నికల్లో యూబీటీ ఒంటరిగానే..** మహారాష్ట్రలో త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో శివసేన యూబీటీ ఒంటరిగా పోటీ చేస్తోందని పార్టీ అధికార ప్రతినిధి ఆనంద్ దూబే పేర్కొన్నారు. ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయడం వల్ల కార్యకర్తల్లో ఉత్సాహం పెరుగుతుందని.. మరింత ఎక్కువమంది అభ్యర్థులను ఎన్నికల్లో నిలిపే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ విషయంపై పార్టీ హైకమాండ్ తన నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటిస్తుందని అన్నారు.

## సంజయ్ రౌత్ పై సొంత పార్టీ కార్యకర్తల దాడి..?



ముంబయి: శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ పై ఆ పార్టీ కార్యకర్తలు దాడికి పాల్పడినట్లు సోషల్ మీడియాలో పలు కథనాలు వెలువడుతున్నాయి. మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే నివాసంలో జరిగిన పార్టీ సమావేశంలో భాగంగా చర్చలు జరుగుతున్న సమయంలో ఠాక్రే మద్దతుదారులు, సంజయ్ రౌత్ల మధ్య విభేదాలు వచ్చినట్లు సమాచారం. ఈనేపథ్యంలో పార్టీ కార్యకర్తలు ఆయనను కొన్ని గంటల పాటు గదిలో ఉంచి తాళం వేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. కాగా ఆయనపై దాడి జరిగిన సమయంలో ఉద్ధవ్ ఠాక్రే అక్కడే ఉన్నట్లు తెలుస్తోంది.
**అసలేమైందంటే? :** సంబంధిత వర్గాల ప్రకారం.. ముంబయిలో కొన్ని నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్రంలో పార్టీ స్థితిని అంచనా వేయడానికి పార్టీ హైకమాండ్ కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశంలో భాగంగా పలువురు కార్యకర్తలు మాట్లాడుతూ సంజయ్ రౌత్ వైఖరి, మాటల వల్ల ఇటీవల జరిగిన ఎన్నికల్లో పార్టీ చాలా నష్టపోయిందని ఆరోపించారు. దీంతో ఆయనకు, కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం నెలకొంది. అనంతరం కార్యకర్తలు సంజయ్ రౌత్ను దారుణంగా కొట్టి.. కొన్ని గంటల పాటు ఓ గదిలో బంధించారని సమాచారం.
**స్థానిక ఎన్నికల్లో యూబీటీ ఒంటరిగానే..** మహారాష్ట్రలో త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో శివసేన యూబీటీ ఒంటరిగా పోటీ చేస్తోందని పార్టీ అధికార ప్రతినిధి ఆనంద్ దూబే పేర్కొన్నారు. ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయడం వల్ల కార్యకర్తల్లో ఉత్సాహం పెరుగుతుందని.. మరింత ఎక్కువమంది అభ్యర్థులను ఎన్నికల్లో నిలిపే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ విషయంపై పార్టీ హైకమాండ్ తన నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటిస్తుందని అన్నారు.

# భారతీయ కాఫీ రుచి వేరబ్బా

### ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న ఆదరణ..
### ఫస్ట్ టైమ్ దాటేసిన బెంచ్ మార్క్!

న్యూఢిల్లీ: సాంప్రదాయకంగా టీ ఎగుమతిదారు, భారతదేశం గ్లోబల్ కాఫీ ఎగుమతి మార్కెట్లోకి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నవంబర్ వరకు మొత్తం ఎగుమతులతో మొదటి సారిగా ఒక బిలియన్ డాలర్ల మార్కును దాటింది. ఇందుకు సంబంధించి సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ తాజా గణాంకాలు విడుదల చేసింది. భారతీయ కాఫీకి ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతోంది. విదేశాల్లో ఇక్కడ అనిశ్చిత వాతావరణం ఉత్పత్తిని బాగా ప్రభావితం చేసింది. దీని వల్ల భారత్ లాభపడింది. ఇక ట్రెండ్ కొత్త సంవత్సరంలో కొనసాగుతుందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. 2020లో ప్రపంచ ఉత్పత్తిలో 3% వాటాతో ఉన్న భారతదేశం.. ప్రస్తుతం టాప్ 10 కాఫీ ఉత్పత్తి దేశాలలో ఒకటిగా నిలిచింది. 2022లో భారతీయ కాఫీ మార్కెట్ విలువ 478 మిలియన్ డాలర్లు, 2024-2033లో 9.87% సిఏజీఆర్ తో 2032 నాటికి 1,227.47 మిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. ప్రపంచ ఉత్పత్తిలో 40 శాతానికి పైగా వాటా కలిగిన రోబస్టా కాఫీ ధరలు పెరగడం, అలాగే యూరోపియన్ యూనియన్ కొత్త అటవీ నిర్మూలన నియంత్ర చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే అంతకుముందే నిల్వ ఉంచినడం వల్ల కాఫీ ధర పెరగడంతోపాటు అనేక ఇతర అంశాలు కూడా ఈ వృద్ధికి కారణమయ్యాయి.
2022 ఆర్థిక సంవత్సరంలో ప్రపంచ ఉత్పత్తిలో 6% వాటాతో 2021-22లో భారతదేశం ప్రపంచంలో ఐదవ అతిపెద్ద కాఫీ ఎగుమతిదారుగా అవతరించింది. 2023 నాటికి భారతీయ కాఫీ ఎగుమతుల విలువ 1.12 బిలియన్ డాలర్లు. 2023 సంవత్సరానికి కాఫీ ఎగుమతులు 2022 సంవత్సరానికి కంటే ఎక్కువగా ఉన్నాయి. ఇక ఈ ఏడాది వాణిజ్య మంత్రిత్వ శాఖ నిర్దేశించిన 1.08 బిలియన్ డాలర్ల లక్ష్యాన్ని అధిగమించాయి.

సూర్య
విజయవాడ
గురువారం
2 జనవరి 2025



# బరిలోకి కోడి పుంజులు..

## పందేలపై గుడ్ న్యూస్ చెప్పిన మాజీ ఎమ్మెల్యే వర్మ

ఏపీలో సంక్రాంతికి ముందే కోళ్ల కత్తులు దూస్తున్నాయి. పొంగల్‌కి రెండు వారాల ముందే పందెం రాయుళ్లు కాయ్ రాజా కాయ్ అంటున్నారు. బరులు గీసి బస్తీ మే సవాల్ అంటున్నారు. కాకినాడ జిల్లా పిఠాపురంలోనూ కోడి పందాలు షురూ అయ్యాయ్. నూతన సంవత్సరం సందర్భంగా పెద్దయెత్తున చేరుకున్న అభిమానులకు గుడ్‌న్యూస్ చెప్పారు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ.

13 రోజులు ముందే పిఠాపురంలో సంక్రాంతి సంబరాలను ప్రారంభించిన ఆయన.. కోడి పందాలకు పచ్చజెండా ఊపారు. కత్తులు కట్టని కోడిపుంజులను దువ్వి మరీ బరిలోకి దింపారు వర్మ. పందెంలో అలసిపోయిన కోడిపుంజుకు నోటితో నీళ్లు కొట్టి పందానికి పంపారు. అభిమానుల కేరింతల మధ్య కొద్దిసేపు కోడి పందాలను వీక్షించారు. ఈ సందర్భంగా.. సంప్రదాయాలను కూటమి ప్రభుత్వం గౌరవిస్తుందన్నారు వర్మ.పిఠాపురంలో సాంప్రదాయ కోడి పందాలు, ఎడ్ల పందాలు జరుగుతాయని ప్రకటించారు.

అయితే.. కోడిపుంజులకు కత్తులు కట్టకుండా, హింసించకుండా జరిగే సాంప్రదాయాలను మాత్రమే ప్రోత్సహిస్తామని చెప్పారు. గ్యాంబ్లింగ్ లాంటి జూదాలను ఆడకూడదని పిలుపునిచ్చారు. గ్యాంబ్లింగ్ ఆడడం చట్ట వ్యతిరేకమని స్పష్టం చేశారు మాజీ ఎమ్మెల్యే వర్మ.




# వావ్..! వాటే క్రేజీ ఐడియా.. బొకేలు, శాలువాలకి బదులు కూరగాయలు

**ఘనంగా శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు**

**ఎంపినీ కలుసుకునంన ప్రభుత్వ, ప్రైవేటు, వర్తక, వ్యాపార సంస్థలలో ఉద్యోగులు,సిబ్బంది**

శ్రీకాకుళం : శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం నిమ్మాడ గ్రామానికి కూడా బుధవారం పండగ వాతావరణం వచ్చింది. మారుమూల గ్రామమైన నిమ్మాడలో కొత్త సంవత్సరం శోభ కొట్టొచ్చినట్టు కనిపించింది. దీనికి కారణం నిమ్మాడ రాజకీయ నేపథ్యం ఉన్న కింజరాపు కుటుంభం స్వగ్రామం కావడమే. కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుల స్వస్థలం కావడంతో బుధ వారం నిమ్మాడలో సందడి నెలకొంది. తమను కలిసేందుకు వచ్చిన వారి కోసం బుధవారం తన బాబాయి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అయిన అచ్చెన్నాయుడుతో కలిసి రామ్మోహన్ నాయుడు నిమ్మాడలోనే అందుబాటులో ఉన్నారు. దీంతో కేంద్ర, రాష్ట్ర మంత్రులిద్దరికి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపేందుకు అధికారులు, కార్యకర్తలు, అభిమానులు నిమ్మాడకు భారీగా తరలివచ్చారు.అయితే నూతన సంవత్సర వేడుకలను మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, అచ్చెంనాయుడు నిమ్మాడలో వినూత్నంగా మంచి సందేశాన్ని ఇచ్చేలా జరుపుకొన్నారు. తమను కలిసి శుభాకాంక్షలు



తెలియజేసేందుకు వచ్చిన వారి నుంచి పూలు, పూలబొకేలు, శాలువాలకు బదులుగా పుస్తకాలు, పెన్నులు, మొక్కలు, కూరగాయలు మాత్రమే మంత్రులు స్వీకరించారు. కేవలం అలాంటివి మాత్రమే స్వీకరించటం వల్ల వాటికి పునర్వినియోగానికి అవకాశం ఉండటంతో పాటు, పర్యావరణానికి హాని ఉ ండదన్నది మంత్రుల భావన. అలా వచ్చిన పుస్తకాలు, పెన్నులు, కూరగాయలు విద్యార్థులు చదువుకోడానికి, పేదల ఆకలి తీర్చడానికి ఉపయోగపడతాయన్నది వారి ఆలోచన. అందుకే కొత్త సంవత్సరం సందర్భంగా తమను కలిసేందుకు వచ్చేవారెవరైన తెస్తే పేద విద్యార్థులకు పనికి వచ్చే నోట్ పుస్తకాలు, పెన్నులు తెండి కానీ బొకేలు, శాలువాలు వంటివి తేవొద్దని మంత్రి అచ్చెన్నాయుడు రెండురోజుల ముందే పత్రిక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. మంత్రి అచ్చెన్నాయుడు పిలుపుకు ప్రజల నుండి మంచి స్పందనే లభించింది. మంత్రులను కలిసేందుకు వచ్చిన అధికారులు, ప్రముఖులే కాదు సామాన్య గ్రామీణులు, సాధారణ కార్యకర్తలు సైతం నోట్ బుక్స్,పెన్నులు, కూరగాయలను తేవటం విశేషం. దివంగత నేత, కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు ప్రారంభించిన ఆనవాయితీని కొనసాగిస్తూ.. ఉ దయాన్నే కుటుంబ సభ్యులు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, అడిషనల్ ఎస్పీ (రిటైర్డ్) కింజరాపు ప్రభాకర్లతో కలిసి తమ నివాసంలో పూజలు చేశారు. అనంతరం ఎర్రన్నాయుడు చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తమకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన వారిని మంత్రులు కలుసుకున్నారు. నిమ్మాడలో మంత్రులను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు గొండు శంకర్, గౌతు శిరీష, మామిడి గోవిందరావు, ఎన్.ఈశ్వరరావు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ తదితరులు ఉన్నారు. ఇరువురు మంత్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# హైదరాబాద్ వాసులకు గుడ్ న్యూస్

హైదరాబాద్ ఉత్తర భాగం నగరవాసుల మెట్రో రైల్ కల నెరవేరబోతోంది. హైదరాబాద్ నార్త్ సిటీ వాసులకు నూతన సంవత్సర కానుకగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్యారడైజ్- మేడ్చల్ (23 కిలోమీటర్లు), జేబీఎస్- శామీర్ పేట్ (22 కిలోమీటర్లు) మెట్రో కారిడార్లకు డీపీఆర్ల తయారీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వెంటనే డీపీఆర్లను సిద్ధం చేసి మెట్రో రైల్ ఫేజ్-2 'బి' భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపించవలసిందిగా హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని ఆదేశించారు. ఈ రోజు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డితో ఈ రెండు కారిడార్లకు డీపీఆర్ తయారీ విషయంలో చర్చించి ముఖ్యమంత్రి ఈ కీలకమైన నిర్ణయం తీసుకున్నారు.

ప్యారడైజ్ మెట్రో స్టేషన్ నుండి తాడ్ బన్డ్, బోయినపల్లి, సుచిత్ర సర్కిల్, కోంపల్లి, గుండ్లపోచంపల్లి, కండ్లకోయ, ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా మేడ్చల్కు దాదాపు 23 కిలోమీటర్ల కారిడార్ ఉంటుంది. అదే విధంగా జేబీఎస్ మెట్రో స్టేషన్ నుండి విక్రంపురి, కారా  నా, తిరుమలగిరి, లోతుకుంట, ఆల్వాల్, బొల్లారం, హకింపేట్, తూముకుంట, ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా శామీర్ పేట్కు 22 కిలోమీటర్ల పొడవునా ఈ కారిడార్ విస్తరించి ఉంటుందని మెట్రో ఎండీ ముఖ్యమంత్రికి వివరించారు. గత మల్కాజ్గిరి ఎంపీగా ఈ ప్రాంతం ట్రాఫిక్ సమస్యలపై, ఈ కారిడార్ల రూట్ మ్యాప్లపై తనకు మంచి అవగాహన ఉందని, అయినా రూట్ మ్యాప్ విషయంలో ప్రస్తుత మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్కు కూడా వివరించి ఆయన సూచనలు, సలహాలను కూడా తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రి మెట్రో ఎండీని ఆదేశించారు.

డీపీఆర్ తయారీని 3 నెలల్లో పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని సీఎం సూచించినట్టు ఎండీ చెప్పారు. మెట్రో ఫేజ్-2 'ఏ' భాగం లాగే 'బి'



భాగాన్ని కూడా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ ప్రాజెక్టుగా రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్టు మెట్రో ఎండీ తెలిపారు. ఈ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, ఈ మేరకు వెంటనే డీపీఆర్ మరియు ఇతర అనుబంధ డాక్యుమెంట్ల తయారీ చేపడుతున్నట్టు మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వివరించారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు
# మరో 15 రోజులు పొడిగింపు



అమరావతి: సభ్యత్వ నమోదులో తెలుగుదేశం పార్టీ సరికొత్త రికార్డుల దిశగా దూసుకుపోతోంది. ఇప్పటివరకు దాదాపు 94 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. ఈ ఏడాది అక్టోబర్ 26వ తేదీన పార్టీ అధినేత చంద్రబాబు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గత 63 రోజుల్లో ప్రతిరోజూ సగటున లక్షన్నర మంది టీడీపీ సభ్యత్వం తీసుకున్నారు. డిసెంబర్ 31వ తేదీతో సభ్యత్వ నమోదు గడువు ముగిసినప్పటికీ పండుగ వరకు పొడిగించాల్సిందిగా అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్కు వినతులు అందాయి.

పార్టీ కేడర్తో పాటు ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందనతో మరో 15 రోజుల పాటు సభ్యత్వ నమోదు గడువు పెంచాలని అధిష్ఠానం నిర్ణయించింది. గతానికి భిన్నంగా ఈసారి పూర్తిగా డిజిటల్ విధానంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నేతృత్వంలో దేశంలో మరెక్కడా లేని విధంగా గత అయిదేళ్లలో కార్యకర్తల సంక్షేమం కోసం 138 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని నేతలు తెలిపారు.

సభ్యత్వ నమోదులో టీడీపీ రికార్డులు తిరగరాస్తోంది. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నారని తెలిపారు. సభ్యత్వ నమోదులో నెల్లూరు సిటీ మొదటి స్థానంలో నిలిచింది. నెల్లూరు సిటీ లక్ష 46 వేల 966, పాలకొల్లు లక్ష 44 వేల 992, ఆత్మకూరు లక్ష 34 వేల 584, రాజంపేట లక్ష 2 వేల 783, కుప్పం లక్ష 28 వేల 496, ఉండి లక్ష 14 వేల 443, గురజాల లక్ష 8 వేల 839, వినుకొండ లక్ష 5 వేల 158, మంగళగిరి లక్ష 4 వేల 122 సభ్యత్వాలతో ముందు వరసలో ఉన్నాయి.యువత నుంచి భారీగా స్పందన వస్తోందని, గత మూడు రోజుల్లోనే 5 లక్షల మంది సభ్యత్వాలు తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అండమాన్-నికోబార్లలో కలిపి కొత్తగా చేరిన వారితోపాటు పాత సభ్యత్వాల్ని పునరుద్ధరించుకున్న వారు ఇందులో ఉన్నారు. త్వరలోనే కోటి సభ్యత్వాలు పూర్తి చేస్తామని టీడీపీ వర్గాలు తెలిపారు.

# సమస్య ఉంటే వస్తారు..

**ఎన్నికల్లో మాత్రం పట్టించుకోరు**

**ఎమ్ఎన్ఎస్ అధినేత రాజ్ ఠాక్రే**

ముంబయి: మహారాష్ట్ర నవ్నిర్మాణ్ సేన : అధినేత రాజ్ ఠాక్రే (%=ఖుయ ఒష్ట్రుఖఎనివత్యుఎ%) కీలక వ్యాఖ్యలు చేశారు. ఏదైనా సమస్య పరిష్కారానికి తమ పార్టీ ఎమ్ఎన్ఎస్ను ఆశ్రయించేందుకు మొగ్గు చూపిన ప్రజలు ఓటింగ్ సమయంలో మాత్రం విస్మరిస్తున్నారని అన్నారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విటర్) వేదికగా ఈ వ్యాఖ్యలు చేశారు. "ఏదైనా సమస్యకు పరిష్కారం కావాలనుకున్నప్పుడు ప్రజలు మా పార్టీ గురించి ఆలోచిస్తారు. కానీ, ఎన్నికల రోజు మాత్రం పట్టించుకోవడం లేదు. అయితే.. ఎన్నికల ఫలితాలను పట్టించుకోకుండా ముందుకు సాగాలి" అని రాజ్ ఠాక్రే పోస్టు చేశారు. త్వరలోనే భవిష్యత్తు కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నట్లు పార్టీ శ్రేణులకు నూతన సంవత్సరం సందర్భంగా తెలిపారు. కాగా.. మహారాష్ట్రలో 288 అసెంబ్లీ స్థానాలుండగా 230 సీట్లను గెలుచుకుని మహాయుతి కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. అయితే.. 125 స్థానాల్లో ఎమ్ఎన్ఎస్ పోటీ చేసింది. కానీ, ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది. ముంబయిలోని మాహిం స్థానం నుంచి బరిలోకి దిగిన రాజ్ ఠాక్రే కుమారుడు అమిత్ ఠాక్రే సైతం ఓటమి చవి

# 1995 నాటి ముఖ్యమంత్రిని చూస్తారు

**మంగళగిరి టీడీపీ కార్యాలయంలో మీడియాతో బాబు చిట్ చాట్**

**తన మనోభావాలను పంచుకున్న సీఎం చంద్రబాబు**

**ఇక ముందు పాత చంద్రబాబును చూస్తారని స్పష్టీకరణ**

**2004లో తనను ఎవరూ ఓడించలేదని వెల్లడి**

**చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమైనట్టు వివరణ**

మంగళగిరి : మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీడియాతో చిట్చాట్ నిర్వహించారు. ఈ చిట్చాట్లో సీఎం చంద్రబాబు కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను గతంలో సీఎంగా ఎలా పరిపాలించానో అందరికీ తెలుసని, మరోసారి 1995 నాటి సీఎంను చూస్తారని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

"1995లో సీఎంగా నా పనితీరు చూశారు. ఇక ముందుకు కూడా ఆనాటి సీఎంను చూస్తారు. సోషల్ మీడియాలో ఇదివరకు లాగా ఇష్టమొచ్చినట్టు అసభ్యకరమైన పోస్టులు పెడితే కఠిన చర్యలు ఉంటాయి.

సెకీ ఒప్పందం మాకు లడ్డూలా దొరికిన విషయం వాస్తవమే. అయినప్పటికీ చట్టం ప్రకారమే ముందుకు వెళతాం. రికార్డులను పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

2004లో నన్ను ఎవరూ ఓడించలేదు. హైదరాబాద్ను అభివృద్ధి చేశా. నేను చేసిన అభివృద్ధి ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోయాం. ఈసారి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ... ప్రజలను నాతోపాటే తీసుకెళతాను. ఆరు నెలలల్లో వేల కోట్లు పెట్టుబడులు వచ్చాయి. గత ప్రభుత్వ హయాంలో ఇన్ని వేల కోట్లు పెట్టుబడులు రాలేదు. ఇచ్చిన హామీలైన సీపీఎస్ రద్దు, మద్య నిషేధం అమలు చేస్తామని అబద్ధాలు చెప్పాడు. అధికారంలోకి వచ్చాక... 'నాకు తెలియదు, ఇంత ఖర్చు అవుతుందని అనుకోలేదు' అంటూ మాట మార్చారు. ఎంతమంది ఉన్నా అమ్మఒడి ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదు. మేము మాత్రం ఇచ్చిన సూపర్ 6 హామీలను కచ్చితంగా అమలు చేస్తాం.

జగన్ రెడ్డి ఐదేళ్ల ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు ఎంతో భరోసా కలిగింది. జగన్ అరాచక విధానాలతో అన్ని వ్యవస్థలను విధ్వంసం చేశారు. అమరావతి, పోలవరం, ఇతర సాగునీటి ప్రాజెక్టులను సమస్యల వలయంలో నెట్టివెళ్లాడు.




కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగు సార్లకుపైగా ఢిల్లీ వెళ్లి కేంద్రం నుంచి నిధులు తేవడంతో పాటు సాంకేతిక పరమైన సమస్యలను పరిష్కరించుకున్నాం. ఉన్మాదంతో సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టిన వారిని కట్టడి చేస్తున్నాం. సమస్యల సుడిగుండంలో ఉన్న ఆంధ్రప్రదేశు ్ను గట్టెక్కించేందుకు ఒక్కో చిక్కుముడిని విప్పుకుంటూ ముందుకు వెళుతున్నాం. జగన్ రెడ్డి ప్రభుత్వ తప్పిదాలు రాష్ట్ర ప్రజలకు శాపాలుగా మారాయి. వాటిని సరిచేసేందుకు ఈ ఆరు నెలల పాటు కసరత్తు చేశాం. గత ఐదేళ్ల పాలన నేరాలు ఘోరాలకు అడ్డాగా మారింది. కూటమి ప్రభుత్వం రాగానే శాంతి భద్రతలను సక్రమంగా అమలు చేస్తూ నేరాలను తగ్గించేందుకు కృషి చేస్తున్నాం, గత పాలనంతా విధ్వంసం...మేము రిపేర్లు చేస్తూ వెళుతున్నాంమా ప్రభుత్వానికి కొన్ని ప్రాధాన్యతలు ఉన్నాయి. అందుకు అనుగుణంగానే మేం పాలన సాగిస్తున్నాం. ధ్వంసమైన వ్యవస్థలను రిపేర్ చేసుకుంటూ వేళ్తూ ప్రజల ఆశలకు అనుగుణంగా పాలన సాగిస్తున్నాం. పోలవరం ప్రాజెక్ట్, అమరావతి నిర్మాణానికి జగన్ అనేక చిక్కుముడులు వేశాడు. వాటిని విడదీస్తూ అభివృద్ధి చేసుకుంటూ వెళ్తున్నాం. పోలవరం ప్రాజెక్టుకు టెక్నికల్ కమిటీ ఫిజుబిలిటీ రిపోర్ట్ ఇచ్చింది. కేంద్రం నుంచి నిధులు రాబట్టి త్వరలో పోలవరం ప్రాజెక్ట్ పనులు ప్రాంభించి అనుకున్న సమయానికే పూర్తి చేస్తాం. నేను ఎప్పుడూ రాజకీయ కక్షలు తీర్చుకోను... తప్పు చేసిన వారిని మాత్రం వదిలేది ప్రసక్తి లేదు. ఎంతటి వారైనా చట్టం ముందు నిలబడాల్సిందే..."" అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# జగన్‌కు కొత్త ఏడాదీ కష్టాలు

అమరావతి : వైసీపీకి చేదు అనుభవాన్ని మిగిల్చింది 2024 ఏడాది. మరీ 2025 మాటేంటి? గ్రహాలన్నీ అధినేతకు అనుకూలిస్తున్నాయా? అంతా శు భమే జరుగుతుందా? ఫ్యాన్ రెట్టించిన ఉత్సాహంతో గిరగిరా తిరగడం ఖాయ-ఎమేనా? జ్యోతిష్య నిపుణులు ఏం చెబుతున్నారు? ఇదే చర్చ ఆ పార్టీ శ్రేణులను వెంటాడుతున్నాయి. 2025 ఏడాదిలోకి యావత్త ప్రపంచం అడుగుపెట్టేసింది. సాదారణ ప్రజల మాట కాసేపు పక్కనపెడితే.. పాలకులకు అనుకూలిస్తుందా? ఈ ఏడాదీ కష్టాలు తప్పవా? గ్రహాలు ఎవరికి అనుకూలంగా వ్యవహరిస్తున్నాయి? ముఖ్యంగా అధికార-విపక్షాల మాటేంటి? అధికార పార్టీకి పర్వాలేదుగానీ, విపక్షాలు మరిన్ని కష్టాలు తప్పవంటున్నారు ప్రముఖ జ్యోతిష్యులు.గడిచిన ఐదేళ్లు వైసీపీకి రాజభోగం. అధికారం కోల్పోయిన తర్వాత నేతల మాట పక్కనబెడితే.. వారి వారి పుత్రరత్నాలకు చిక్కులు తప్పడం లేదు. గతంలో వీరి చేసిన పనులే వారిని వెంటాడుతున్నాయని చెబుతున్నారు ప్రముఖ జ్యోతిష్యులు. వైసీపీ ప్రభుత్వంలో అవినీతి ఆరోపణలు, అప్పటి ప్రభుత్వానికి కీలకంగా వ్యవహరించిన ఎస్.వై.వీ.కి కష్టాలు తప్పవని చెబుతున్నారు.

జగన్ సర్కార్లో చేసిన తప్పులపై విచారణ జరుగుతోంది. ఇది మరింత ముందుకు వెళ్లే అవకాశముంది. సజ్జల, ఆయన కొడుకు భార్గవ్రెడ్డి కష్టాలు తప్పవని చెబుతున్నారు. జెత్వానీ, సోషల్ మీడియా కేసులో వ్యవహారంలో ఇప్పటికే లేనిపోని ఇబ్బందులు తెచ్చిపెట్టింది. ఈ వ్యవహారం మరింత ముదరవచ్చని చెబుతున్నారు జ్యోతిష్యులు.వైవీ సుబ్బారెడ్డి మాటకు వద్దాం. లడ్డూ కల్తీ వ్యవహారంలో ఆయనను సిట్ విచారించేం దుకు సిద్ధమవుతున్న సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. ఇక ఆయన కొడుకు కాకినాడ పోర్టు మార్పిడి వ్యవహారంలో పీకల్లోతుల్లో మునిగిపోయారు. ఆపై ఈడీ కూడా దృష్టి పెట్టింది. అంటే తండ్రీకొడుకు లిద్దరికి కష్టాలు తప్పవనే సంకేతాలు బలంగా వున్నాయి.వైసీపీ చిత్రగుప్తుడిగా విజయసాయిరెడ్డిని కొందరు రాజకీయ నేతలు వర్ణిస్తుంటారు. ఎందుకంటే నేతల లెక్కలు, చిట్టా పద్దులన్నీ ఆయనకే తెలుసని తరచూ చెబుతుంటారు. కాకినాడ పోర్టు వ్యవహారంలో ఆయన చేయి ఉన్నట్లు అధికారులు బలంగా నమ్ముతున్నారు. ఈడీ కూడా నోటీసులు ఇచ్చింది.



ప్రస్తుతం బిజీగా ఉండడం వల్ల రాలేదని రిప్లై ఇచ్చేశారు. ఈ నేతలకూ గ్రహాలు అనుకూలించలేదు.ఇక జగన్ విషయానికొద్దాం. కూటమి సర్కార్ ఆయనను టచ్ చేయలేదు. కాకపోతే ఆయన చుట్టూ ఉన్న నేతలను వెంటాడుతున్నారు. త్రిమూర్తులు ఇప్పటికే ఇరకాటంలో పడ్డారు. ఆయా నేతల ఆదేశాలతో తాము పనులు చేశామని పట్టుబడినవారు చెబుతున్నారు. ఈ లెక్కన జగన్ చుట్టూ ఉన్న నేతలు ఇరుక్కున్నట్టే. అలాగే మాజీ సీఎం జగన్ బంధువులు కడప ఎంపీ అవినాష్కు కష్టాలు తప్పవని జ్యోతిష్యుల మాట.

ఇక జగన్ విషయాని కొద్దాం. ఇటు ఫ్యామిలీ నుంచి అటు కేంద్రం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు అందలేదు. పార్టీలో జరుగుతున్న పరిణామాలతో నేతలు వలసబాట పడుతున్నారు. ముఖ్యంగా రాహు-కేతువులు జగన్ని పట్టిపీడుస్తున్నారని చెబుతున్నారు ప్రముఖ జ్యోతిష్యులు. ఒక అడుగు ముందుకేస్తే.. నాలుగు అడుగులు వెనక్కి వేయాల్సి వస్తుందన్నది వారి మాట. ఓవరాల్గా 2025 కూడా చిక్కులేనన్నమాట.

## తెలంగాణ డీజీపీ, హైదరాబాద్ సీపీకి
# ఎన్‌హెచ్‌ఆర్‌సీ నోటీసులు




హైదరాబాద్ : సంధ్య థియేటర్ ఘటనలో వివరణ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర డీజీపీ, హైదరాబాద్ పోలీస్ కమిషనర్కు జాతీయ మానవ హక్కుల కమిషన్ ) నోటీసులు జారీ చేసింది. డిసెంబరు 4న పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి న్యాయవాది రామారావు జాతీయ మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు చేశారు. ప్రీమియర్ షోకి అల్లు అర్జున్ రావడం, పోలీసులు లాఠీఛార్జ్ చేయడం వల్లే తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందిందని, ఆమె కుమారుడికి తీవ్ర గాయాలయ్యాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన కమిషన్ సంధ్య థియేటర్ ఘటనపై సీనియర్ ర్యాంక్ పోలీసు అధికారితో విచారణ జరిపించి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. ఘటనపై నాలుగు వారాల్లో నివేదిక ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి
# విస్తృతంగా తీసుకెళ్లాలి
**సీఎం రేవంత్ రెడ్డి**



హైదరాబాద్: ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, ప్రజా సంబంధాలను మెరుగు పరుచుకోవాలని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సీఎం రేవంత్రెడ్డి దిశానిర్దేశం చేశారు. నూతన సంవత్సర శు భాకాంక్షలు చెప్పేందుకు ప్రజా ప్రతినిధులతోపాటు అధికారులు, పార్టీ నాయకులు పలువురు సీఎంను కలిశారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, సీతక్క, పొన్నం ప్రభాకర్, ఎంపీలు చామల కిరణ్కుమార్ రెడ్డి, మల్లు రవి, పలువురు పార్టీ నేతలకు సీఎం దిశనిర్దేశం చేశారు.

తాజా రాజకీయ పరిణామాలతోపాటు ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడం లేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఎవరెవరు ఏం చేస్తున్నారో తమ వద్ద పూర్తి సమాచారం ఉందని చెప్పినట్టు సమాచారం. నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచనలతో ముందుకు వెళ్దామని సూచించిన సీఎం.. ప్రతి రోజు తాను కూడా ప్రజా ప్రతినిధులతో మాట్లాడతానని చెప్పినట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజాప్రతినిధులు ప్రజలకు దగ్గర కావాలని సూచించారు.

# ఫేక్ వార్తలు పచారం చేయొద్దు
**'పోస్ట్ నో ఈవిల్'పై ప్రముఖులు**




అమరావతి : సోషల్ మీడియాను మంచికి వాడుదాం అంటూ రాష్ట్ర ప్రభుత్వం వినూత్న రీతిలో చేపట్టిన ప్రచార పర్వానికి సినీ నటులు, ప్రముఖులు తమ మద్దతు తెలుపుతున్నారు. సామాజిక మాధ్యమాల్లో వ్యూస్ కోసం తప్పుడు వార్తలు ప్రచారం చేయొద్దని పిలుపునిచ్చారు. గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారంపై అవగాహన పెంచుతూ ఇప్పటికే ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పలు నగరాల్లో భారీ హోర్డింగ్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. చెడు వినొద్దు, చెడు చూడొద్దు, చెడు మాట్లాడవద్దు అనే గాంధీజీ సూక్తి కాన్సెప్ట్తో సోషల్ మీడియాపై క్యాంపెయిన్ చేపట్టారు. త్రీ మంకీస్ బొమ్మకు ఫోర్త్ మంకీ చేర్చి చెడు పోస్టులు వద్దంటూ ఆసక్తికరంగా హోర్డింగులు పెట్టారు. 'పోస్ట్ నో ఈవిల్' పేరుతో ఫోర్త్ మంకీ బొమ్మతో జరుగుతున్న ఈ ప్రచారానికి తాజాగా సినీ నటులు, ప్రముఖులు తోడవుతున్నారు.

**ఫేక్ న్యూస్ వ్యాప్తి చేయవద్దు:** సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెట్టవద్దని పలువులు ప్రముఖుల ప్రచారం చేస్తున్నారు. అభ్యంతరకర పోస్టులు, ఫేక్ న్యూస్ వ్యాప్తి చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు, సినీ నటుడు తేజ సజ్జా వీడియోలను విడుదల చేశారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలు ప్రచారం చేయటం వల్ల జరిగే అనర్థాలపై ప్రజల్ని చైతన్యపరిచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కాంపెయిన్కు మద్దతుగా నిలిచారు. ఇప్పటికే సినీ నటులు నిఖిల్, అడవి శేష్, శ్రీలీల తమ మద్దతు తెలిపుతూ వీడియోలు విడుదల చేశారు.

ప్రతి ఒక్కరు సోషల్ మీడియాని సక్రమంగా వాడుకుందాం తప్ప ఇతరుల మనసులు బాధ పడే విధంగా పోస్టులు పెట్టొద్దు. అందులోనూ ప్రత్యేకంగా కుటుంబసభ్యులు, మహిళల గురించి అసభ్యంగా పోస్టులు పెట్టకుండా ఉం డాలి **- చాగంటి కోటేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు**

ఏం కాదులే అని సోషల్ మీడియాలో ఆడపిల్లల పోస్టులకు పెట్టే కామెంట్స్ వాళ్ల మైండ్సెట్ని చాలా డిస్టర్బ్ చేస్తాయి. ఏదైనా జరగని విషయాన్ని జరిగిందని చెప్పినా తప్పుడు ప్రచారం చేసినా వాటివల్ల ఎన్నో కుటుంబాలు బాధపడతాయి. ఇకనుంచి సోషల్ మీడియాని మంచి కోసం వాడుకుందాము. తప్పుడు పోస్టులు పెట్టకుండా ఉందాము .**- తేజ సజ్జా, సినీ నటుడు**




**2025, 2026లో జరగబోయే రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు దేశ రాజకీయాలను ప్రభావితం చేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఎందుకంటే మూడ్ ఆఫ్ ది నేషన్ ఎలా ఉండబోతోందో క్లారిటీ రానుంది. జనం ఏ గట్టున ఉంటారో డిసైడ్ కాబోతోంది. ఇందులోనే జమిలి గందరగోళం నడుస్తోంది. సో ఓవరాల్ గా కథ ఎలా ముందుకెళ్తుందన్నది అత్యంత ఆసక్తికరంగా మారింది. రెండేళ్లలో ఏడు ముఖ్యమైన రాష్ట్రాల్లో జరిగే అసెంబ్లీ పోల్స్ ఎలాంటి మార్పులకు కారణం కాబోతున్నాయి? ఇందుకు సంబంధించిన వివరాలలోకి వెళితే....**




# 2025 పొలిటికల్ దంగల్

## మూడ్ ఆఫ్ ది నేషన్ - జనం ఏగట్టునుంటారో క్లారిటీ రాబోతుందా?

*కొత్త ఏడాదిలో జరిగే రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు కథ మార్చబోతున్నాయా.. దేశం భవిష్యత్ ను డిసైడ్ చేయబోతున్నాయా అంటే కచ్చితంగా అవునన్న సమాధానమే వస్తోంది. ఎందుకంటే కొత్త ఏడాది పొలిటికల్ సినిమా మామూలుగా ఉండేలా లేదు. అది దేశ రాజధాని ఢిల్లీ నుంచే అసలైన దంగల్ షురూ కాబోతోంది. అవును 2025 ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. అదే ఏడాది నవంబర్ లో బిహార్ అసెంబ్లీ పోల్స్ ఉంటాయి. ఈ రెండింటి ఫలితాలు మూడ్ ఆఫ్ ది నేషన్ సంగతి తేల్చనున్నాయి. ఇక 2026 మే సో మొన్నటిదాకా ఒక లెక్క. కొత్త ఏడాది మరో లెక్క అన్నట్లుగా పొలిటికల్ సీన్ తయారైంది. జనం కూడా కన్ఫ్యూజన్ తో లోక్ సభలో ఒకలా.. అసెంబ్లీ ఎన్నికల్లో మరోలా తీర్పులు ఇచ్చిన ఘటనలు చూశాం. కానీ భవిష్యత్ ఎన్నికలు అలా కాదు. కేంద్ర ప్రభుత్వం పట్టుబట్టి మరీ జమిలి ఎన్నికలను ముందుకు తెస్తోంది. ఇప్పటికే బిల్లు కూడా పెట్టారు. జేపీసీకి దీన్ని రివ్యూ కోసం పంపారు. అక్కడ నిర్ణయం ప్రకారం అడుగులు పడబోతున్నాయి. సో దాన్ని కూడా జనం మైండ్ లో పెట్టుకుని తీర్పులు ఇచ్చే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. ఏవైనా ఎన్నికలు వస్తే జాతీయ అంశాలు, ప్రాంతీయ అంశాలు తెరపైకి వస్తుంటాయి. వీటితో పాటు చాలా ఫ్యాక్టర్స్ పని చేస్తుంటాయి. కానీ జమిలి ఉంటే కథ మరోలా ఉండే ఛాన్సెస్ కనిపిస్తున్నాయి. అందుకే 2025, 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికలు కొత్త గేమ్ కు తెర తీయబోతున్నాయి.లో అసోం, బెంగాల్, పుదుచ్చేరి, తమిళనాడు, కేరళ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇవైతే భవిష్యత్ ఎన్నికలపై పెద్ద ఎఫెక్టే చూపబోతున్నాయి.*

### ఆప్, బీజేపీ, కాంగ్రెస్ మధ్య ట్రయాంగిల్ వార్



ఫస్ట్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వ్యవహారం చూద్దాం. 2025 ఫిబ్రవరిలో జరగబోయే ఈ ఎన్నికల కోసం పార్టీలన్నీ కసరత్తు పెంచాయి. ఓవైపు అధికార పార్టీ ఆప్, ఇంకోవైపు బీజేపీ, కాంగ్రెస్ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. అభ్యర్థుల ప్రకటనలో బిజీగా ఉన్నాయి. అరవింద్ కేజ్రీవాల్ అయితే రోజుకో స్కీం ప్రకటిస్తున్నారు. స్పీడ్ పెంచేశారు. కాంగ్రెస్ తో పొత్తు ఉండదని ముందే చెప్పేశారు. సో ఢిల్లీలో ట్రయాంగిల్ వార్ నడుస్తోంది. అక్కడి 70 అసెంబ్లీ స్థానాల చుట్టూ మ్యాటర్ తిరుగుతోంది. రాజధాని ఓటర్ల ఆదరణ తనకు ఇంకా ఉందని నిరూపించుకోవాలంటే కేజ్రీవాల్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి తీరాలి.

### కేజ్రీవాల్ ఫ్యూచర్ డిసైడ్ చేయనున్న పోల్స్



లేదంటే ఆయనతో పాటు ఆప్ ఫ్యూచర్ కూడా గందరగోళంలో పడుతుంది. ఇటీవలి లోక్సభ ఎన్నికల్లో ఆప్, కాంగ్రెస్ కలిసి పోటీ చేసినా ఢిల్లీలోని 7 లోక్సభ స్థానాల్లో ఒక్క సీటునూ గెలవలేకపోయాయి. అందుకే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఒంటరిగా బరిలో దిగాలని డిసైడ్ అయింది. దీంతో దళిత, ముస్లిం ఓట్ల విషయంలో ఆప్ నష్టపోయే అవకాశాలు కనిపిస్తున్నాయం టున్నారు. ఆప్ పాలనపై ఈ రెండు వర్గాల్లో ఉన్న అసంతృప్తి కాంగ్రెస్, బీజేపీల్లో దేనికి ప్లస్ అవుతుందోనన్న ఉత్కంఠ కనిపిస్తోంది. నిజానికి ఢిల్లీ అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ ఓటింగ్ శాతం 10శాతానికి పడిపోయింది. ఇది ఆ పార్టీకి పెద్ద సవాలే. పుంజుకుని నిలబడేలా ప్లాన్ చేసుకుంటోంది.

### *బీజేపీకి 38శాతం, కాంగ్రెస్ కు 4 శాతం ఓట్లు*

మరోవైపు ఢిల్లీ ఓటర్లు అసెంబ్లీ, లోక్సభ ఎన్నికల్లో వేర్వేరుగా తమ రిజల్ట్ ఇస్తున్నారు. 2020 ఢిల్లీ అసెం బ్లీ ఎన్నికల్లో ఆమ్ఆద్మీకి 53శాతం ఓట్లు రాగా, బీజేపీకి 38శాతం వచ్చాయి. కాంగ్రెస్ ఓట్లు నాలుగు శాతానికి పడిపోయాయి. 2015 అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ కు 54, బీజేపీకి 32, కాంగ్రెస్కు 9 శాతం ఓట్లు వచ్చాయి. మరోవైపు ఢిల్లీ పరిధిలోని లోక్ సభ సీట్లలో మాత్రం బీజేపీ మొదటి నుంచి డామినేషన్ పొజిషన్ లో ఉంది. 2024 లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి 54శాతం ఓట్లు రాగా, ఆప్కు 24, కాంగ్రెస్కు 18శాతం ఓట్లు లభించాయి.

### ఢిల్లీలో 10 – 15 శాతం మంది తటస్థ ఓటర్లు

ఢిల్లీ ఓటర్లలో 32శాతం మంది మొదటినుంచీ బీజేపీ వెనక కాన్ స్టంట్ గా నిలుస్తున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీకి 18 శాతం గ్యారెంటీ ఓట్ బ్యాంక్ కనిపిస్తోంది. మరో 10 నుంచి 15 శాతం మంది తటస్థ ఓటర్లు అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్, లోక్సభ ఎన్నికల్లో బీజేపీవైపు షిఫ్ట్ అవుతూ కనిపిస్తున్నారు. దీంతోనే అసెంబ్లీ వరకు ఆప్, లోక్సభ ఎన్నికల్లో బీజేపీ ఆధిక్యం సాధిస్తున్నాయి. రాష్ట్రంలో పాలన, నేషనల్ ఇష్యూస్ ఢిల్లీ ఓటర్లను ప్రభావితం చేస్తున్నాయి.

### ఆప్ నుంచి దళితుల మద్దతు కాంగ్రెస్ వైపు షిఫ్ట్

ఢిల్లీలో కొన్ని నియోజక వర్గాల్లో ముస్లిం ఓటర్లదే మెజారిటీ ఉంది. ఎన్నికల రిజల్ట్స్ ను ప్రభావితం చేసే కెపాసిటీ వారికి ఉంది. కాంగ్రెస్, ఆప్ల మధ్య పొత్తు లేక ముస్లిం ఓటర్లు ఆ రెండు పార్టీల మధ్య చీలతారన్న అభిప్రాయం ఉంది. అటు మొదటి నుంచి కాంగ్రెస్కు అండగా ఉన్న దళితులలో చాలామంది ఆప్ వైపు మళ్లినా, ఇటీవలి పరిణామాలు వారిలో పునరాలోచన కలిగేలా చేస్తున్నాయి. ఢిల్లీ మాజీ మంత్రి, ప్రముఖ దళిత నాయకుడు రాజేంద్రపాల్ గౌతమ్కు 2022 అక్టోబర్ లో కేజ్రీవాల్ తప్పించారు. దాంతో ఆప్ పై దళితుల ఆగ్రహం పెరిగింది. గౌతమ్ తర్వాత సామాజిక సంక్షేమ శాఖ మంత్రిగా నియమితుడైన రాజ్కుమార్ ఆనంద్ కూడా 2024 ఏప్రిల్లో ఆమ్ఆద్మీపార్టీకి రాజీనామా చేశారు. పార్టీ దళిత వ్యతిరేక విధానాలు పాటిస్తుండడంతోనే రిజైన్ చేస్తున్నానని ఆనాడు చెప్పుకొచ్చారు. మరికొందరు దళిత నాయకులు కూడా ఆప్ను వదిలి కాంగ్రెస్లో చేరారు. సో ఇదొక కీలక పరిణామం.

### కేజ్రీవాల్ పార్టీని గద్దె దింపేలా బీజేపీ యత్నాలు

ఇప్పటివరకూ ఆప్ నుంచి ఢిల్లీని చేజిక్కించుకోలేకపోయిన బీజేపీ.. కేజ్రీవాల్ను గద్దె దింపేందుకు ఏ అవకాశాన్నీ వదలడం లేదు. సో సవాళ్లు చాలానే ఉ న్నా%ౌ% తన మార్క్ సంక్షేమ పథకాలను ఆప్ కొనసాగిస్తోంది. ఇప్పుడు ఎన్నికలకు ముందు హామీల వర్షం కురిపిస్తున్నారు కేజ్రీవాల్. ఇళ్లకు ఫ్రీ కరెంట్ కొనసాగింపు, మహిళలకు ఆర్థిక సహాయం అందించే ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన, సీనియర్ సిటిజన్లకు ఉచిత ఆరోగ్య సంరక్షణ అందించే సంజీవని యోజన, ఆటో రిక్షా డ్రైవర్లకు బెనిఫిట్స్, విద్య, ఆరోగ్య సంరక్షణపై కేజ్రీవాల్ దృష్టి సారించడం కూడా ఆయన రాజకీయ విజయానికి కీలకంగా మారాయి.

### స్కీముల మీద స్కీములు ప్రకటిస్తున్న కేజ్రీవాల్

అటు పూజారులకు నెలకు 18 వేలు ఇస్తామని తాజాగా హామీ ఇచ్చారు. ఇలా అన్ని వర్గాలను ఆకట్టుకునేలా ఉచిత హామీలకు పెద్ద పీట వేస్తున్నారు కేజ్రీవాల్. 2025 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేజ్రీవాల్ చౌరస్తాలో ఉన్నట్లుగా కనిపిస్తోంది. ప్రత్యర్థి పార్టీలు ఎక్కువ పట్టుదలగా ఉన్నాయి. పైగా సవాళ్లు పెరిగాయి. బీజేపీ దూకుడు ప్రచారం, కేజ్రీవాల్ చుట్టూ వివాదాలు, అంతర్గత పార్టీ వ్యవహారాల్లో లుకలుకలు, సంకీర్ణ రాజకీయాల సంక్లిష్టత ఇవన్నీ కేజ్రీవాల్పై ఒత్తిడిని పెంచుతున్నాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కచ్చితంగా దేశ రాజకీయాల మూడ్ ఎలా ఉందో చెప్పే అవకాశాలు కనిపిస్తున్నాయంటారు.

### బిహార్ లో బీజేపీ, జేడీయూ సంకీర్ణ ప్రభుత్వం



2025లో ఎన్నికలు జరగబోయే మరో కీలక రాష్ట్రం బిహార్. ఇక్కడ బీజేపీ, జేడీయూ సంకీర్ణ ప్రభుత్వం నడుస్తోంది. ఇక్కడి రాజకీయాలు ఎప్పుడూ సంక్లిష్టంగానే ఉంటాయి. జేడీయూ ఎప్పుడు ఎవరితో ఎలా జట్టుకడుతుందో చెప్పలేని పరిస్థితులు ఉంటాయి. జంపింగ్ పాలిటిక్స్ తో కూటములు అధికారాన్ని కోల్పోయిన పరిస్థితి ఉంది. అయితే కేంద్రంలో నితీష్ కుమార్ పార్టీ సపోర్ట్ కచ్చితంగా అవసరం పడుతోంది. దీంతో బిహార్ లో నితీష్ సారథ్యంలోనే అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లాల్సిన పరిస్థితి బీజేపీకి ఉంది.

### ప్రస్తుతం కేంద్రానికి నితీష్ సపోర్ట్ చాలా కీలకం

అందుకే ఇంకా 10 నెలలు ఎన్నికలకు టైమ్ ఉన్నప్పటికీ నితీష్ కుమార్ సారథ్యంలోనే అసెంబ్లీ ఎన్నికలకు వెళ్తామని బీజేపీ క్లారిటీ ఇచ్చింది. బిహార్ లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. సభ గడువు 2025 నవంబర్ తో ముగియనుంది. సో అప్పుడు ఎలక్షన్స్ జరుగుతాయి. నిజానికి ఈ ఫలితం కూడా ఎన్డీఏకు ఎలాంటి ఫ్యూచర్ ఉండబోతోందో క్లారిటీ ఇవ్వబోతోంది. ఎలాగైనా గెలవాలన్న లక్ష్యంతోనే నితీష్ కుమార్ నేతృత్వంలోనే ఎన్నికలకు వెళ్తామని ఇప్పటి నుంచే బీజేపీ, జేడీయూ, ఎల్జేపీ సిగ్నల్స్ ఇస్తున్నాయి.

### 2026లో అసోం, బెంగాల్, పుదుచ్చేరి


2026 మే నెలలో ఏకంగా 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. అసోం, బెంగాల్, పుదుచ్చేరి, తమిళనాడు, కేరళ. ఈ రాష్ట్రాలన్నీ కీలకమే. అసోంలో 126 అసెంబ్లీ స్థానాలున్నాయి. అక్కడ హిమంత బిశ్వశర్మ కథేంటో తేలిపోనుంది. ఇక బెంగాల్ లో 294 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అక్కడ దీదీ శకం మరోసారి కంటిన్యూ అవుతుందా లేదంటే బీజేపీ లీడ్ లోకి వస్తుందా అన్నది కూడా క్లారిటీ రావడం ఖాయమే. ఇక పుదుచ్చేరిలో 30 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అక్కడ కాంగ్రెస్, బీజేపీ సవాల్ ఏంటో తేలిపోనుంది.

### ఎన్డీఏ, ఇండియా కూటముల్లో గెలిచేదెవరు?



మరోవైపు కీలకమైన తమిళనాడులో 234 అసెంబ్లీ సీట్లు ఉండగా.. ఎన్డీఏ, ఇండియా కూటముల మధ్యే టఫ్ ఫైట్ ఉంటుంది. కొత్తగా విజయ్ పార్టీ కూడా అక్కడి పాలిటిక్స్ లో యాడ్ అయింది. సో ఈ పొలిటికల్ వార్ ఎటు దారి తీస్తుందన్న ఉత్కంఠ ఉంది. అక్కడ ఏ కూటమి పార్టీ గెలిస్తే ఆ పార్టీకి ఢిల్లీ లెవెల్ లో మరింత బూస్టప్ వచ్చే ఛాన్సెస్ కనిపిస్తున్నాయి. ఇక కీలకమైన కేరళలో 140 సెగ్మెంట్లు ఉన్నాయి. అక్కడ మళ్లీ వచ్చేది లెఫ్ట్ పార్టీనా.. మరొకటా అన్నది కూడా ఇంట్రెస్టింగ్ ఫ్యాక్టర్. పైన చెప్పిన 5 రాష్ట్రాల్లోనూ ఒక్క పుదుచ్చేరి తప్ప మిగితా 4 రాష్ట్రాలు అసెంబ్లీ ఫలితాలు దేశ రాజకీయాలపై ఎఫెక్ట్ చూపడం ఖాయంగా కనిపిస్తోంది.

### మహారాష్ట్రలో మారిన ఓటరు మైండ్ సెట్



ఓటరు నాడి ఎప్పుడు ఎలా ఉంటుందో ఊహించడం కష్టమే. ఎందుకంటే 2024 మేలో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో మహారాష్ట్ర ఓటర్లు కాంగ్రెస్ కూటమికి అక్కడ పట్టం కట్టారు. సీన్ కట్ చేస్తే మొన్నటికి మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం ఎన్డీఏ కూటమికే ఓటు వేశారు. 5 నెలల గ్యాప్ లోనే కథ మొత్తం మారిపోయింది. ఒకటి అనుకుంటే ఇంకోటి జరిగింది. గత మే నెలలో జరిగిన లోక్సభ ఎన్నికల్లో 48ఎంపీ సీట్లలో కేవలం 17మాత్రమే గెలు చుకున్న మహాయుతి.. అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం ఎక్కువ సీట్లను గెలుచు కుంది. లోక్సభ ఎన్నికల్లో 2 చోట్ల పోటీచేసిన బీజేపీ 9సీట్లు మాత్రమే గెలిచింది.

### 2025,2026లో జరిగే ఎన్నికలు కొత్త టర్న్ తీసుకుంటాయా?

17 స్థానాల్లో పోటీ చేసిన కాంగ్రెస్ 13 సీట్లు కైవసం చేసుకుంది. కానీ అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం లెక్క తప్పింది. హర్యానాలో కాంగ్రెస్ కచ్చితంగా గెలుస్తుందని అంతా అంచనాలు కట్టారు. ఎగ్జిట్ పోల్స్ కూడా అదే విషయం చెప్పాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా అక్కడ చాలా ఉద్యమాలు జరిగిన తర్వాత కూడా బీజేపీనే హర్యానాలో మూడోసారి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ కు ఓటమి తప్పలేదు. అయితే ఇవే ఓటములు వరుసగా ఉండవు కదా. సో 2025, 2026లో జరిగే ఎన్నికలు కూడా ఏదైనా కొత్త మలుపు తీసుకుంటాయా అన్నది హాట్ టాపిక్ గా మారింది. కొత్త ఏడాదిలో అదృష్టం ఎలా ఉంటుందోనన్న టెన్షన్ తో పొలిటికల్ పార్టీలు ఉన్నాయి.

### 2024 ఎన్నికల్లో మిత్రపక్షాల సపోర్ట్ తో ప్రభుత్వ ఏర్పాటు

2024లో జరిగిన లోక్సభ ఎన్నికల్లో బీజేపీ 240 సీట్లు సాధించింది. ఆ పార్టీ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడింది. బీజేపీకి సొంతంగా మెజార్టీ చాలక పోవడం వల్ల ఎన్డీఏలో భాగస్వామ్య పార్టీలు ప్రధానంగా టీడీపీ, జేడీయూకి ఇంపార్టెన్స్ పెరిగింది. 2014, 2019లో బీజేపీ కేంద్రంలో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈసారి ప్రభుత్వ ఏర్పాటుకు సరిపడా మెజార్టీ సాధించలేకపోవడానికి ప్రధాని మోడీకి ప్రజాదరణ తగ్గడమే కారణమన్న అభిప్రాయాలు వినిపించాయి. కానీ మహారాష్ట్ర, హర్యానా వంటి చోట్ల గెలుపు ఈక్వల్ చేశాయి. అయితే తాజాగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల రూపంలో మోడీకి పెద్ద సవాలే ఉంది. హర్యానా, మహారాష్ట్రలో ప్రతిపక్షాలు గెలిచి ఉంటే కేంద్రంలో మోడీ ప్రభుత్వం బలహీనపడి ఉండేది. అలాగే ఎన్డీఏలో బీజేపీ ప్రభావం కూడా తగ్గిపోయుండేది. కానీ అలా జరగలేదు. అయితే 2025, 2026లో సీన్ మారుతుందని విపక్షాలు అంచనాతో ఉన్నాయి. పైగా జమిలి వ్యవహారాన్ని మోడీ ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకుంది. ఇది దేశ రాజకీయ లెక్కలను ఎలా మారుస్తుందన్నది చాలా ఆసక్తికరంగా మారింది.

### *జమిలి ఎన్నికలను సీరియస్ గా తీసుకున్న మోడీ స ర్కార్*

జమిలి ఎన్నికల వెనుక మోడీ సర్కార్ ఏదో స్కెచ్చులు వేస్తోందని విపక్షాలు అనుకుంటున్నాయి. అందుకే వాటిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయి. జమిలి ఎన్నికల బిల్లు ఎట్టకేలకు పార్లమెంట్ ముందుకు రాగా, విపక్షాలు వ్యతిరేకించడం వల్ల జేపీసీకి పంపడానికి తమకేం అభ్యంతరం లేదని పేర్కొంది కేంద్రం. 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా, కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన చట్ట సవరణ బిల్లును కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్రామ్ మేఘ్వాల్ లోక్ సభలో ప్రవేశపెట్టారు. ఎన్డీఏ మిత్ర పక్షాలు బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటించగా, కాంగ్రెస్ సహా విపక్షాలు అన్నీ తీవ్రంగా వ్యతిరేకించాయి. బిల్లు ప్రకారం, దేశంలో జమిలి ఎన్నికలు 2034 నుంచి జరిగే అవకాశముంది.

### జమిలిని పూర్తిగా వ్యతిరేకిస్తున్న విపక్షాలు

129వ రాజ్యాంగ సవరణ బిల్లు చట్టరూపం సంతరించుకున్నాక జరిగే సాధారణ ఎన్నికల అనంతరం ఏర్పడే లోక్సభ తొలి సిటింగ్ డేకు రాష్ట్రపతి నోటిఫికేషన్ జారీ చేస్తారు. అపాయింటెడ్ డేగా పిలిచే ఆ రోజు తర్వాత ఏర్పడిన అన్ని అసెంబ్లీలు కూడా లోక్సభ కాలపరిమితితోపాటే ముగుస్తాయి. ఆ తర్వాత నుంచి లోక్సభ, అసెంబ్లీల ఎన్నికలన్నీ ఏకకాలంలో జరుగుతాయి. లోక్సభగానీ, అసెంబ్లీగానీ పూర్తికాలం ముగియక ముందే రద్దయితే వాటికి 5 ఏళ్ల కాలంలో మిగిలిన సమయానికే ఎన్నికలు జరుగుతాయని బిల్లు పేర్కొంది. అందువల్ల జమిలి విధానం 2029 సార్వత్రిక ఎన్నికల తర్వాతే ఆచరణలోకి వచ్చేలా కనిపిస్తోంది.

### బిల్లు ప్రకారం 2034 నుంచి జమిలి జరిగే ఛాన్స్

ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీ ఎన్నికలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. 2004 నుంచి కూడా వాటి ఎన్నికలు లోక్సభ ఎన్నికలతో పాటే జరుగుతున్నందున 2029, 2034లోనూ అదే ప్రాసెస్ కొనసాగుతుంది. మిగితా రాష్ట్రాల అసెంబ్లీ గడువులే ఎఫెక్ట్ అవుతాయి. రాష్ట్రపతి పాలన విధించడమా.. ఆపద్ధర్మ ప్రభుత్వాలను కొనసాగించడమా అన్నది అప్పుడు తేలే విషయం. ఒకవేళ దేశం జమిలికి మారే క్రమంలో ఇది కూడా దేశ రాజకీయాల్లో పెను సంచలనంగా మారుతుంది. చాలా ఎఫెక్ట్ చూపుతుంది. ఓటర్ల మైండ్ సెట్ ఎలా ఉంటుందో గెస్ చేయడం కష్టంగా మారుతుంది. అందుకే 2025, 2026 ఎన్నికల మూడ్ ఎలాంటి టర్న్ తీసుకుంటుందన్నది ఇంట్రెస్టింగ్ ఫ్యాక్టర్ గా మారింది.



## కొన్‌స్టాస్ వైపు బలంగా కొట్టేందుకు జైస్వాల్ ప్రయత్నించాడు

: మెల్బోర్న్ టెస్టులో భారత్కు ఓటమి ఎదురైంది. ఆస్ట్రేలియా నిర్దేశించిన 340 పరుగుల లక్ష్య ఛేదనలో భారత్ 155 పరుగులకే కుప్పకూలింది. రెండో ఇన్నింగ్స్లో యశస్వి జైస్వాల్ (84) ఒక్కడే అత్యుత్తమ ప్రదర్శన చేశాడు. అయితే, అతడు క్రీజ్లో ఉన్న సమయంలో ఆసీస్ యువ ఆటగాడు సామ్ కొన్‌స్టాస్ షార్ట్ పాయింట్లో ఫీల్డింగ్ చేశాడు. అక్కడినుంచే ప్రేక్షకులను అరవాలని సైగలు చేశాడు. రన్నింగ్ కామెంట్రీ చెబుతూ యశస్వి ఏకాగ్రతను దెబ్బతీసేందుకు ప్రయత్నించాడు. అయితే, యశస్వి మాత్రం అవేవీ పట్టించుకోకుండా ఆడేశాడు. ఈక్రమంలో కొన్‌స్టాస్ వైపు బంతిని బలంగా కొట్టేందుకు యశస్వి ప్రయత్నించాడంటూ ఆసీస్ మాజీ కెప్టెన్ స్టీవ్ స్మిత్ వ్యాఖ్యానించడం గమనార్హం.
కొన్‌స్టాస్ మాట్లాడుతూనే ఉంటాడు. మెల్బోర్న్ టెస్టులోనూ అలానే ఉన్నాడు. దీంతో ఒకానొక దశలో యశస్వి జైస్వాల్ బంతిని బలంగా కొట్టేందుకు ప్రయత్నించాడు. కొన్‌స్టాస్ నోటిని మూయించేందుకే ఇలా చేసి ఉంటాడు. అయితే, ఈ యువ క్రికెటర్ మాలోనూ జోష్ తెప్పించాడు.
తొలి టెస్టులోనే నాణ్యమైన ఆటతీరు ప్రదర్శించడం అభినందనీయం. జట్టుకు మరింత ఆత్మవిశ్వాసం అందించాడు. మున్ముందు ఉన్నతమైన భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షిస్తున్నా. ఆటను ఆస్వాదించే తీరు బాగుంది అని స్మిత్ వెల్లడించాడు. తొలి ఇన్నింగ్స్లో కొన్‌స్టాస్ హాఫ్ సెంచరీ సాధించిన సంగతి తెలిసిందే. బుమ్రా బౌలింగ్లో దాదావు మూడేళ్ల తర్వాత సిక్స్ కొట్టిన బ్యాటర్గానూ నిలిచాడు.

**శుక్రవారం నుంచి చివరి టెస్టు**

బోర్డర్ – గావస్కర్ ట్రోఫీలో ( – 2024) భాగంగా చివరి టెస్టు శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. సిడ్నీ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే 2–1తో ఆసీస్ ఆధిక్యంలో ఉండగా.. ఆఖరి మ్యాచ్ను గెలిచి సిరీస్ను సమం చేయాలనే ఉద్దేశంతో టీమ్ఇండియా ఉంది.
ఆసీస్ గడ్డపై హ్యాట్రిక్ సిరీస్ విజయం సాధించాలనే ఆశలు ఎలానూ లేవు. ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్ రేసులో నిలవాలంటే భారత్కు ఈ గెలువు అత్యవసరం. ఈ మ్యాచ్ తర్వాత స్టార్ బ్యాటర్లు విరాట్, రోహిత్లో ఒకరు రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం లేకపోలేదు.



### చెస్ క్రీడా ప్రపంచంలో మరోసారి

# సత్తా చాటిన భారత్

### వరల్డ్ బ్లిట్జ్ ఛాంపియన్షిప్ లో గ్రాండ్మాస్టర్ ఆర్. వైశాలి కాంస్యం అందుకుంది

భారతదేశం మరోసారి ప్రపంచ చెస్ క్రీడలో సత్తా చాటింది. వరల్డ్ బ్లిట్జ్ ఛాంపియన్షిప్ లో భారత మహిళా గ్రాండ్మాస్టర్ ఆర్. వైశాలి కాంస్యం సాధించి దేశానికి గర్వకారణం చేకూర్చింది. ఈ ఛాంపియన్షిప్లో ఆమె కాంస్య పతకం సాధించింది. ఇది ఆమెకు మరో చిరకాలిక మైలురాయిగా నిలిచింది. మహిళల విభాగంలో వైశాలి క్వార్టర్ ఫైనల్స్లో చైనాకు చెందిన జు జినార్ ను 2.5–1.5 తేడాతో ఓడించి సెమీస్కు దూసుకెళ్లింది. ఈ విజయంతో ఆమెకు పథకం ఖాయమైంది. కానీ, సెమీస్లో చైనాకు చెందిన వెంజున్ చేతిలో 0.5–2.5 తేడాతో పరాజయం చెందింది. అయినప్పటికీ, ఆమె కాంస్యం అందుకుంది.
ఇదే వరల్డ్ ఛాంపియన్షిప్లో ర్యాపిడ్ ఈవెంట్లో భారత గ్రాండ్మాస్టర్ కోనేరు హంపి టైటిల్ను గెలిచిన విషయం తెలిసిందే. హంపి విజయం భారత చెస్ క్రీడకు మరింత ప్రోత్సాహం తీసుక వచ్చింది. వైశాలిని భారత చెస్ లెజెండ్, ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్ అయినా విశ్వనాథన్ ఆనంద్ అభినందించారు. ఆయసోషల్ మీడియా వేదికపై వరల్డ్ బ్లిట్జ్ ఛాంపియన్షిప్లో పతకం సాధించిన వైశాలికి అభినందనలు. దేశం మరింత గర్వపడేలా చేసిందని ఆయన పేర్కొన్నారు. వైశాలి విజయంపై ఆనంద్ ప్రశంసలు కురిపించారు. ఈ పోటీలలో వురుషుల విభాగం కూడా ఆసక్తికరంగా సాగింది. ప్రపంచ నంబర్వన్ ఆటగాడు మాగ్నస్ కార్ల్సన్ రష్యాకు చెందిన ఇయాన్ నెపోమ్నియాచ్ తో తలపడ్డారు. అయితే, ఈ మ్యాచ్ మూడు సార్లు గేమ్ డ్రాగా ముగిసింది. ఫలితంగా, ఇద్దరు ఆటగాళ్లు టైటిల్ను పంచుకోవాల్సి వచ్చింది. మొత్తానికి వైశాలి సాధించిన కాంస్య పతకం భారత చెస్ క్రీడకోసం ఎంతో కీలకమైన విజయంగా నిలిచింది. ఈ విజయంతో ఆమె తన ప్రతిభను మరింతగా ప్రపంచానికి చాటుకుంది. మరోవైవు, కోనేరు హంపి కూడా ర్యాపిడ్ ఈవెంట్లో టైటిల్ గెలిచిన విషయం గర్వకారణం. ఈ విజయాలు భారత చెస్ క్రీడను ప్రపంచ మాధ్యమాలలో మెరుగైన గుర్తింపు పొందించే దిశగా ముందడుగు వేసినట్లు చెప్పవచ్చు. ఈ విజయాలతో భారత చెస్ క్రీడా ప్రపంచంలో తన స్థాయిని మరింత పెంచుకుంటూ, కొత్త తరానికి ప్రేరణని ఇచ్చింది.

### ఆసీస్‌తో ఐదో టెస్టు..

# రిషభ్ పంత్‌పై వేటు?



ఆస్ట్రేలియా, భారత్ మధ్య జనవరి 3 నుంచి సిడ్నీ వేదికగా ఐదో టెస్టు మొదలవనుంది. ఈ మ్యాచ్ భారత్కు చాలా కీలకం. ఇందులో గెలిస్తేనే భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలు సజీవంగా ఉంటాయి. అంతేకాదు సిడ్నీ టెస్టులో భారత్ గెలిస్తే.. బీజీటీ సిరీస్ 2–2తో సమం అవుతుంది. ఈ నేపథ్యంలో ఐదో టెస్టు విషయంలో టీమ్ఇండియా కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకునే అవకాశమున్నట్లు తెలుస్తోంది. గత రెండు ఆస్ట్రేలియా పర్యటనల్లో అదరగొట్టిన రిషభ్ పంత్ ఈ సారి నిరాశపరుస్తున్నాడు. ఈ సిరీస్లో ఇప్పటివరకు అతను 37, 1, 21, 28, 9, 28, 30 స్కోర్లు నమోదు చేశాడు. దీంతో రిషభ్పంత్ను తుది జట్టు నుంచి తప్పించాలని టీమ్మేనేజ్మెంట్ యోచిస్తున్నట్లు సమాచారం. పంత్ స్థానంలో మరో వికెట్కీపర్ ధ్రువ్ జురెల్‌ని తీసుకోవాలనుకుంటున్నారట.
ఈ సిరీస్ ప్రారంభానికి ముందు ఆస్ట్రేలియా ఎ, ఇండియా ఎ జట్ల మధ్య జరిగిన రెండో అనధికార టెస్టులో ధ్రువ్ జురెల్ రాణించాడు. తొలి ఇన్నింగ్స్లో 80, రెండో ఇన్నింగ్స్లో 68 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. పెర్త్లో ఆసీస్తో జరిగిన తొలి టెస్టుకు రోహిత్ అందుబాటులో లేకపోవడంతో జురెల్కు తుది జట్టులో దక్కింది. కానీ, అతను నిరాశపర్చాడు. రెండు ఇన్నింగ్స్లో కలిపి 12 పరుగులే చేశాడు.

### ఐసీసీ ర్యాంకులు.. రేటింగ్‌లో

# బుమ్రా సరికొత్త రికార్డు



ఐసీసీ ర్యాంకుల్లో జస్ప్రీత్ బుమ్రా హవా కొనసాగుతోంది. ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్లో అదరగొట్టేస్తున్న అతడు మరో ఘనత సాధించాడు. ఐసీసీ బౌలర్ల ర్యాంకుల రేటింగ్లో అశ్విన్ను వెనక్కి నెట్టేశాడు. గతంలో అశ్విన్ అత్యుత్తమంగా 904 పాయింట్ల రేటింగ్ సాధించాడు. ఇప్పుడు జస్ప్రీత్ బుమ్రా 907 పాయింట్లు సాధించి అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అశ్విన్ 2016లో తన బెస్ట్ను నమోదు చేశాడు. ఇక ఐసీసీ బౌలింగ్ ర్యాంకుల్లో.. గత టెస్టులో ఆడని ఆసీస్ పేసర్ జోష్ హేజిల్వుడ్ (843) రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. పాట్ కమిన్స్ (837), కగిసో రబాడ (832), మార్కో యాన్సెన్ (803) టాప్ –5లో ఉన్నారు. దక్షిణాఫ్రికా పేసర్ మార్కో యాన్సెన్ ఆరు స్థానాలు దూసుకొచ్చాడు.

**యశస్వి ముందుకొచ్చాడు.. నితీశ్ 20 స్థానాలు ఎగబాకి**

మెల్బోర్న్ టెస్టులో యువ బ్యాటర్లు యశస్వి జైస్వాల్, నితీశ్ కుమార్ రాణించిన సంగతి తెలిసిందే. దీంతో వారి ర్యాంకులూ మెరుగుపడ్డాయి. రెండో ఇన్నింగ్స్లో 84 పరుగులు చేసిన యశస్వి (854 పాయింట్లు) ఒక ర్యాంక్కు ముందుకొచ్చి నాలుగో స్థానానికి చేరాడు. ఇక బాక్సింగ్ డే టెస్టులో తొలి సెంచరీ నమోదు చేసిన తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి (528 పాయింట్లు) ఏకంగా 20 స్థానాలు ఎగబాకాడు. ప్రస్తుతం నితీశ్ 53వ స్థానంలో నిలిచాడు. టెస్టు బ్యాటింగ్ విభాగంలో జోరూట్ (895 పాయింట్లు), హ్యారీ బ్రూక్ (876), కేన్ విలియమ్సన్ (867) తొలి మూడు స్థానాల్లో ఉన్నారు.

**టీ20ల్లో వీరే..** టీ20 విభాగం ర్యాంకులనూ ఐసీసీ అప్డేట్ చేసింది. బ్యాటర్ల జాబితాలో ట్రావిస్ హెడ్ (855), ఫిల్ సాల్ట్ (829), తిలక్ వర్మ (806), సూర్యకుమార్ యాదవ్ (788), జోస్ బట్లర్ (717) టాప్ –5లో కొనసాగుతున్నారు. బౌలింగ్ విభాగంలో భారత్ నుంచి రవి బిష్ణోయ్ (666), అర్ష్దీప్ సింగ్ (656) మాత్రమే టాప్ –10లో ఉన్నారు. బిష్ణోయ్ 6వ స్థానం, అర్ష్దీప్ ఎనిమిదో స్థానంలో నిలిచారు.

### ఇంప్రెస్ చేయడం కష్టం..

# అదే నాకొచ్చిన బెస్ట్ ప్రశంస



భార్యను ఇంప్రెస్ చేయడం చాలా కష్టమంటూ భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్గా మారాయి. తనకొచ్చిన అత్యుత్తమ ప్రశంస గురించి ఓ ఇంటర్వ్యూలో ఎదురైన ప్రశ్నకు ధోనీ ఆసక్తికర సమాధానం ఇచ్చాడు. అదే విధంగా వచ్చే ఐపీఎల్ సీజన్కు సంబంధించి కూడా అప్డేట్ ఇచ్చాడు.
మనలో చాలా మంది తమ భార్యలను ఇంప్రెస్ చేయడానికి ప్రయత్నిస్తుంటారు. నేను కూడా అలా చేసినవాడినే. నాకు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు వచ్చాయి. కానీ, నా భార్య మాత్రం జీవితంలో అన్ని బాగా చేశావు అని చెప్పింది. నాకదే అతిపెద్ద ప్రశంస. ఎందుకంటే ఎక్కువగా పొగుడుతూ ఉండదు. అందుకే, భార్యలను భర్తలు ఇంప్రెస్ చేయడానికి ప్రయత్నిస్తూనే ఉంటారు అని వ్యాఖ్యానించాడు.
అప్పుడున్నంత ఫిట్నెస్ ఉండదు..యువకుడిగా ఉన్నప్పుడు ఫిట్నెస్ స్థాయి వేరే లెవల్లో ఉంటుంది. ఇప్పుడు ఆ స్థాయిలో ఉండదు. దాని కోసం నిరంతరం కష్టపడుతూనే ఉంటా. క్రికెట్ ఆడేంత ఫిట్నెస్ సాధించేందుకు శ్రమిస్తున్నా. అయితే. నేనేమీ ఫాస్ట్ బౌలర్ను కాదు. ఆ స్థాయిలో ఉండాల్సిన అవసరం లేదు. తినడానికి, జిమ్ చేసేందుకు మధ్యలో నేను చాలా ఆటలు ఆడుతా.. టెన్నిస్, బ్యాడ్మింటన్, ఫుట్బాల్.. ఇలా నా బాడీని నిరంతరం సిద్ధం చేసుకుంటూ ఉంటా. అప్పుడు ఫిట్నెస్ మెరుగవుతుంది అని ధోనీ వెల్లడించాడు. ఐపీఎల్ 2025 సీజన్ కోసం ఎంఎస్ ధోనీని సీఎస్కే అన్క్యాప్డ్ ప్లేయర్గా తీసుకున్న సంగతి తెలిసిందే.



### టూ-టైర్ ఫార్మాట్ అవసరం..

# అప్పుడే టెస్టు క్రికెట్‌కు లైఫ్

: టెస్టు ఛాంపియన్షిప్ అంటూ ఐసీసీ ప్రవేశపెట్టిన విధానం సుదీర్ఘ ఫార్మాట్కు ప్రయోజనం ఆస్ట్రేలియా – భారత్ జట్ల మధ్య జరిగిన మెల్బోర్న్ టెస్టు రికార్డులు సృష్టించింది. అత్యధికంగా ఐదు రోజులపాటు జరిగిన ఈ మ్యాచ్ను రికార్డు స్థాయిలో 3,73,691 మంది ప్రత్యక్షంగా వీక్షించారు. అంతకుముందు 1936–37 సీజన్లో ఇదే మైదానం వేదికగా జరిగిన యాషెస్ మ్యాచ్ను 3,50,534 మంది చూశారు. అప్పుడు ఆరో రోజుల మ్యాచ్ కావడం గమనార్హం. సర్ డొనాల్డ్ బ్రాడ్మన్ కెప్టెన్గా వ్యవహరించిన మ్యాచ్. ఇప్పుడు ఆ రికార్డు బద్దలు కావడంపై భారత మాజీ ప్రధాన కోచ్, కామెంటేటర్ రవిశాస్త్రి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. కొత్త ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ టేబుల్ విభిన్నంగా ఉండాలని.. అప్పుడే సుదీర్ఘ ఫార్మాట్పై అభిమానుల్లో ఆసక్తి కొనసాగుతుందని వ్యాఖ్యానించాడు.
పెద్ద జట్లు తరచూ మ్యాచ్లు ఆడటం వల్ల టెస్టులు చూసేందుకూ అభిమానులు భారీగా వస్తారని పేర్కొన్నాడు.
దాదావు 90 ఏళ్ల రికార్డు గల్లంతైంది. అత్యుత్తమ జట్లు తలపడేటప్పుడు ఇలాంటి ఫలితాలు వస్తాయనడానికి ఇదొక ప్రత్యక్ష సాక్ష్యం. అత్యంత క్లిష్టమైన, అత్యుత్తమ ఫార్మాట్ ఇంకా బతికే ఉందంటే ఇలాంటివి జరగడం వల్లే. బెస్ట్ టీమ్లు తలపడితే ఉత్తమ ఫలితాలు వస్తాయని ఐసీసీకి గుర్తుండేలా చేసింది. అయితే, ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ పోటీలు కాస్త గందరగోళంగా ఉన్నాయని చెబుతా. ఈ మ్యాచ్తో టూ–టైర్ పద్ధతిని అమలుచేస్తే బాగుంటుంది. టాప్ 6–8 జట్లతోనే మ్యాచ్లు నిర్వహించాలి. అత్యుత్తమంగా ఆడిన జట్లు ముందుకొస్తాయి. సరిగ్గా ఆడకపోతే డిమోషన్ తీసుకొని వెనక్కి వెళ్లిపోతాయి. ఇలా భారీ సంఖ్యలో అభిమానులు మ్యాచ్లకు రావాలంటే సరైన జట్లే తలపడాలి. టెస్టుకు ఐదు రోజులు అవసరమని మెల్బోర్న్ మ్యాచ్తో తేలిపోయింది. ఒకవేళ టూ – టైర్ సిస్టమ్ లేకపోతే... ఐదు రోజుల వరకూ మ్యాచ్ను తీసుకెళ్లగలిగే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. అప్పుడే నాలుగు రోజుల టెస్టు మ్యాచ్ల గురించి చర్చ వస్తోంది అని రవిశాస్త్రి వెల్లడించాడు.

**ఫైనల్ క్వాలిఫికేషన్ సరిగ్గా లేదు: కెవిన్ పీటర్సన్**

ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ 2023–25 సీజన్ ఫైనల్కు దక్షిణాఫ్రికా వెళ్లింది.
అయితే, ఇది సరిగా అనిపించడం లేదు. ఈ సీజన్లో దక్షిణాఫ్రికా కేవలం 11 మ్యాచ్లు మాత్రమే ఆడింది. ఏడింట్లో గెలిచి ఫైనల్కు చేరుకుంది. మరోవైవు ఇంగ్లండ్ (22), భారత్ (ఇప్పటివరకు 18) అత్యధికంగా ఆడాయి. డబ్ల్యూటీసీ కోసం సౌతాఫ్రికా తమ ఎఫ్టీపీని సరిగ్గా తయారుచేయలేదనిపిస్తోంది. ఈ సమస్యను కొత్త ఐసీసీ ఛైర్మన్ జైషా సరిచేస్తారని అనుకుంటున్నా అని ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్ వ్యాఖ్యానించాడు.

### న్యూ ఇయర్ వేళ హార్దిక్ పాండ్యా

# ఎమోషనల్ పోస్ట్..

### తన మాజీ భార్య నటాషాను ఉద్దేశిస్తూ..




కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ, 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ చాలా మంది సోషల్ మీడియాలో రకరకాల పోస్టు పెట్టారు. కొందరు ఫోటోలు, వీడియోలను షేర్ చేసి సంవత్సరపు ప్రత్యేక జ్ఞాపకాలను హైలైట్ చేశారు. సెలబ్రిటీలు కూడా ఇలానే పోస్టులు షేర్ చేశారు. భారత క్రికెట్ జట్టు స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఆ పోస్ట్లో మాజీ భార్య నటాషా స్టాంకోవిక్ పేరును ప్రస్తావించకపోయినా పరోక్షంగా ఆమెను ఉద్దేశించి ఉన్నట్లు అనిపిస్తుంది. పెళ్లయిన నాలుగేళ్ల తర్వాత హార్దిక్, నటాషా విడాకులు తీసుకున్నారు. వీరిద్దరికీ అగస్త్య అనే కుమారుడు ఉన్నాడు.
హార్దిక్ షేర్ చేసిన వీడియోలో ఓ వాయిస్ వినిపిస్తోంది. ఒక సంవత్సరం గడిచిపోయినట్లుంది. కొన్ని కొత్త విషయాలు, కొత్త బోధనలు, కొత్త అనుభవాలు ఉన్నాయి. కొందరు వెళ్లిపోయారు. కొంతమంది కొత్త వ్యక్తులు వచ్చారు. ఈ సంవత్సరం నాకు చాలా నేర్పింది, అనే వాయిస్ ఈ వీడియోలో వినబడుతుంది. ఈ వీడియో కింది హార్దిక్ ఇలా క్యాప్షన్ పెట్టాడు. వెనక్కి తిరిగి చూసుకుంటే, నేను గత సంవత్సరం చాలా ఎత్తులు పైఎత్తులు చూశాను. వాటి వల్ల నేను చాలా నేర్చుకున్నాను. నా ప్రయాణంలో భాగమైనందుకు ధన్యవాదాలు. మళ్లీ మిమ్మల్ని కొత్త సంవత్సరంలో కలుస్తాను అంటూ పోస్టు షేర్ చేశాడు.
హార్దిక్ పాండ్యా వ్యక్తిగత జీవితం చాలాసార్లు చర్చనీయాంశమైంది. అతని ప్రేమకథ కూడా సినిమా కథకు తగ్గట్టుగానే ఉంటుంది. నటాషాతో అతని మొదటి సమావేశం నైట్ క్లబ్లో జరిగింది. ఆ తర్వాత స్నేహితులుగా మారి క్రమంగా ఈ స్నేహం ప్రేమగా మారింది. హార్దిక్ జనవరి 1, 2020న విహారయాత్రలో నటాషాకు ప్రపోజ్ చేశాడు. అప్పటికే నటాషా గర్భవతి.. ఆ తర్వాత జూలై 2020లో ఆమె ఒక బిడ్డకు జన్మనిచ్చింది. కొడుకు పుట్టిన మూడేళ్ల తర్వాత హార్దిక్, నటాషా హిందూ, క్రైస్తవ సంప్రదాయాల ప్రకారం ఉదయపూర్లో పెళ్లి చేసుకున్నారు. అయితే కొద్ది నెలల్లోనే వారిద్దరూ విడాకులు తీసుకుంటున్నట్లు ప్రకటించి అందరికీ షాక్ ఇచ్చారు.

# డ్రెస్సింగ్ రూమ్‌లో ఏం జరిగినా.. అది అక్కడికే పరిమితం కావాలి

బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో టీమ్ ఇండియా ఆటతీరుపై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో డ్రెస్సింగ్ రూమ్లో వాతావరణం వేడెక్కిందని.. సెలక్షన్ కమిటీ, కెప్టెన్ రోహిత్ శర్మతో గంభీర్కు విభేదాలు వచ్చినట్లు ఆ వార్తా కథనాల్లో పేర్కొన్నారు. తాజా పరిణామాలపై మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ స్పందించాడు. టీమ్ఇండియా డ్రెస్సింగ్ రూమ్లో ఏం జరిగినా ఆ విషయాలు అక్కడికే పరిమితం కావాలని.. అవి బయటకు రాకూడదని తన సోషల్ మీడియ ఖాతాలో పఠాన్ పేర్కొన్నాడు. తాజా పరిణామాల నేపథ్యంలో గంభీర్, రోహిత్ శర్మ, బీసీసీఐ సెలక్టర్లు ఒకరినొకరు చూసుకోవడానికి కూడా ఇష్టపడటం లేదని వార్తలు వచ్చాయి. జట్టులోకి హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్ ఎంపికలపై గంభీర్, రోహిత్ శర్మ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. మరోవైవు జట్టులోకి వుజారాను తీసుకోవాలని గంభీర్ సూచించినట్లు.. అందుకు సెలక్షన్ కమిటీ నో చెప్పినట్లు కూడా వార్తలు వస్తున్నాయి. ఇలాంటి విషయాలు బయటకు రావడంపై పఠాన్ తాజాగా స్పందించినట్లు తెలుస్తోంది.
మరోవైవు గత కొంత కాలంగా దారుణంగా విఫలమవుతున్న కెప్టెన్ రోహిత్ శర్మ రిటైర్మెంట్పై వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఈ సిరీస్ మధ్యలోనే అతడు ఆటకు వీడ్కోలు చెప్పే అవకాశాలు ఉన్నాయని పలువురు పేర్కొంటున్నారు. దీనిపై రోహిత్ శర్మ, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ మధ్య చర్చలు కూడా జరిగాయని అంటున్నారు. అయితే.. ఈ వార్తలేవీ నిజం కాదని.. అగార్కర్తో అలాంటి చర్చలేవీ జరగలేదని ఓ క్రీడా ఛానల్ పేర్కొంది. సిడ్నీ టెస్టుకు రోహిత్ కొనసాగుతాడని స్పష్టం చేసింది. అవసరమైతే బోర్డర్ గావస్కర్ ట్రోఫీ ముగిసిన అనంతరం హిట్మ్యాన్తో అగార్కర్ మాట్లాడే అవకాశం ఉందని వెల్లడించింది. ఇక బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో మెల్బోర్న్ టెస్టులో విజయంతో ఆస్ట్రేలియా ఇప్పటికే 2–1 ఆధిక్యంలో ఉంది. ఆఖరి టెస్టు సిడ్నీ వేదికగా జరగనుంది. ఇందులో గెలిచి సిరీస్ను భారత్ సమం చేస్తుందా.. చూడాలి.





# ‘షష్టిపూర్తి’ లోని ‘ఏదో ఏ జన్మలోదో’ సాంగ్ విడుదల

రూపేష్ కథానాయకుడిగా మా ఆయి (MAA AAI) ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించిన సినిమా ‘షష్టిపూర్తి’. నట కిరీటి డా. రాజేంద్ర ప్రసాద్, రెండు సార్లు జాతీయ ఉత్తమ నటి పురస్కారం గెలుచుకున్న అర్చన ఇందులో ప్రధాన తారాగణం. క్లాసిక్ ఫిల్మ్ ‘లేడీస్ టైలర్’ విడుదలైన 38 ఏళ్ళ తర్వాత వాళ్ళిద్దరూ కలిసి నటిస్తున్న చిత్రమిది. ఆకాంక్షా సింగ్ ఇందులో రూపేష్ సరసన కథానాయికగా నటించారు. పవన్ ప్రభ దర్శకుడు. రూపేష్ చౌదరి నిర్మాత. ఈ సినిమాలోని ‘ఏదో ఏ జన్మ లోదో’ సాంగ్ త్వరలో విడుదల చేయనున్నట్లు న్యూ ఇయర్ సందర్భంగా వెల్లడించారు. ‘ఏదో... ఏ జన్మలోదో... ఈ పరిచయం’ సాంగ్ స్పెషాలిటీ ఏమిటంటే... ఇసైజ్ఞాని ఇళయరాజా సంగీతం అందించగా, ఆస్కార్ విజేత – ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి సాహిత్యం సమకూర్చారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు పవన్ ప్రభ మాట్లాడుతూ ”మా సినిమాలో ఐదు పాటలు ఉన్నాయి. చైతన్య ప్రసాద్ కొన్ని పాటలకు సాహిత్యం అందించారు. ప్రత్యేకమైన సందర్భంలో వచ్చే ఓ పాటకు కీరవాణి అయితే బావుంటుందని అనిపించింది. చైతన్య ప్రసాద్ కి కీరవాణి క్లోజ్. ఆయన ద్వారా అప్రోచ్ అయ్యాము. లక్కీగా ఆ టైంలో కీరవాణి చెన్నైలో ఉన్నారు. లంచ్ టైంలో వెళ్లి కలిశాము. సిట్యువేషన్ చెప్పి సాంగ్ రాయమని రిక్వెస్ట్ చేయగా, ఓకే అన్నారు. రామ్, భాగ్య శ్రీ జోడీ క్యూట్ గా ఉందని అందరూ చెబుతున్నారు. సినిమాలో వీళ్లిద్దరి మధ్య వచ్చే సీన్లు హైలైట్ అవుతాయి” అని దర్శక నిర్మాతలు తెలిపారు.

## సూర్య సినిమా

suryachitramagazine@gmail.com

## జనవరి 6న హరి హర వీర మల్లు పార్ట్-1 “ మాట వినాలి”



ప్రాంతీయ భాషా చిత్రాలతోనే జాతీయ స్థాయి గుర్తింపు పొందిన అతికొద్ది మంది కథానాయకులలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఒకరు. ఆయన తన సినీ ప్రయాణంలో తొలిసారిగా ‘హరి హర వీర మల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్’ అనే పీరియాడికల్ యాక్షన్ సినిమాలో నటిస్తున్నారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్‌రావు ఈ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. యువ దర్శకుడు జ్యోతి కృష్ణ ఈ భారీ యాక్షన్ ఎపిక్‌ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న ‘హరి హర వీర మల్లు’ చిత్ర పాటల కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా అభిమానులు, ప్రేక్షకుల్లో ఉత్సాహం నింపే వార్తను తాజాగా నిర్మాతలు పంచుకున్నారు. ‘హరి హర వీర మల్లు’ నుంచి ‘మాట వినాలి’ అంటూ సాగే మొదటి గీతాన్ని జనవరి 6వ తేదీన ఉదయం 9:06 గంటలకు విడుదల చేయనున్నట్లు తెలుపుతూ ప్రత్యేక పోస్టర్ ను వదిలారు. తుఫానుకి ముందు ప్రశాంతతలా, యుద్ధానికి ముందు చిరునవ్వు చిందిస్తూ ప్రశాంతంగా కనిపిస్తున్న యోధుడిలా ఉన్న పవన్ కళ్యాణ్ లుక్ పోస్టర్‌లో ఆకట్టుకుంటోంది. పెంచల్ దాస్ సాహిత్యం అందించిన ఈ గీతాన్ని పవర్

## జనవరి 24న ‘గాంధీ తాత చెట్టు’



దర్శకుడిగా ప్రపంచస్థాయి గుర్తింపు సాధించిన ప్రముఖ దర్శకుడు సుకుమార్ బండ్రెడ్డి తనయురాలు సుకృతి వేణి బండ్రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం ‘గాంధీ తాత చెట్టు’. పద్మావతి మల్లాది దర్శకురాలు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, గోపీ టాకీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి శ్రీమతి తబితా సుకుమార్ సమర్పకురాలు. నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్, శేష సింధురావు నిర్మాతలు. ఇప్పటికే ఈ చిత్రం పలు అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శింపబడి ఎన్నో అవార్డులు కైవసం చేసుకుంది. ఉత్తమ బాల నటిగా సుకృతి వేణి కూడా పురస్కారం పొందారు. కాగా ఈ చిత్రాన్ని జనవరి 24న ప్రపంచ వ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకురాలు పద్మావతి మల్లాది మాట్లాడుతూ “ ప్రస్తుతం ప్రపంచంలో ఎక్కడా చూసిన ద్వేషాలు, అసూయ.. ఇలా ఓ నెగెటివ్ వైబ్రేషన్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా సోషల్ మీడియాలో ఒకరి మీద ఒకరు నిందలు వేసుకోవడం.. గొడవలు ఇలా ఎన్నో ఘర్షణలు కనిపిస్తున్నాయి. ఇక సాధారణంగా మనకు అహింస అనగానే మనకు మన జాతిపిత మహాత్మగాంధీ గుర్తొస్తారు. ఇలాంటి తరుణంలో గాంధీ సిద్ధాంతాలు అభిమానిస్తూ, ఆయన బాటను అనుసరించే ఓ పదమూడేళ్ల అమ్మాయి తను పుట్టిన ఊరిని కాపాడుకోవడం కోసం ఏం చేసింది? అనేది ఆసక్తికరంగా ఉంటుంది. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు చూపించాల్సిన సినిమా. అందరి హృదయాలను హత్తుకునే భావోద్వేగాలు ఈ చిత్రంలో ఉంటాయి అన్నారు.

## జనవరి 2న ‘గేమ్ చేంజర్’ థియేట్రికల్ ట్రైలర్ – పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో రామ్‌చరణ్



గ్లోబల్‌స్టార్ రామ్ చరణ్ భారీ పాన్ ఇండియా మూవీ ‘గేమ్ చేంజర్’కి కౌంట్ డౌన్ షురూ అయ్యింది. మాస్టర్ ఫిల్మ్ మేకర్ శంకర్ ఈ పొలిటికల్ యాక్షన్ డ్రామాను తెరకెక్కించారు. సినిమాపై అంచనాలు రోజు రోజుకీ పెరుగుతున్నాయి. మెగాభిమానులు, ప్రేక్షకులు సినిమాను ఎప్పుడెప్పుడు చూద్దామా! అని ఎగ్జయిట్‌మెంట్‌తో వెయిట్ చేస్తున్నారు. ఈ ఎగ్జయిట్‌మెంట్‌ను నెక్స్‌ట్ రేంజ్‌కు తీసుకెళ్లే కార్యక్రమానికి చిత్ర యూనిట్ శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా జనవరి 2న ‘గేమ్ చేంజర్’ ట్రైలర్‌ను విడుదల చేసి న్యూ ఇయర్ ట్రీట్‌ను అందించటానికి సిద్ధమైంది. ఇప్పటి వరకు ‘గేమ్ చేంజర్’ నుంచి వచ్చిన సాంగ్స్, టీజర్, పోస్టర్స్, ప్రమోషనల్ కంటెంట్‌తో ఎక్స్‌పెక్టేషన్స్ పీక్స్‌కి చేరుకున్నాయి. ఇప్పుడు ట్రైలర్ కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. స్టార్ డైరెక్టర్ శంకర్ ప్రపంచంలో గ్లోబల్ స్టార్ ఎలా ఉంటాడో చూడాలని అందరూ వెయిట్ చేస్తున్నారు. ఈ సినిమా ట్రైలర్ అంచనాలను అందుకుని ప్రేక్షకులను మెప్పిస్తుందని మేకర్స్ భావిస్తున్నారు.

## ‘HIT: The 3rd Case’ న్యూ ఇయర్ స్పెషల్ పోస్టర్



నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్, యాక్షన్ థ్రిల్లర్ HIT: The 3rd Case. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని నాని యునానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి వాల్ పోస్టర్ సినిమాపై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు, కొద్ది రోజుల క్రితం కాశ్మీర్ షెడ్యూల్‌ను పూర్తి చేశారు మేకర్స్. తాజాగా విడుదలైన న్యూ ఇయర్ పోస్టర్‌లో నాని రా అండ్ పవర్‌ఫుల్ లుక్‌లో కనిపించారు. ఇంటెన్స్ ఎక్స్ ప్రెషన్ నాని పోషిస్తున్న అర్జున్ సర్కార్ పాత్ర ఫెరోషియస్ నేచర్ ని తెలియజేస్తుంది. అర్జున్ బొటనవేలుపై కనిపించే గాయం అతని బాటిల్స్ ని సూచిస్తుంది, నెరిసిన జుట్టు క్యారెక్టర్ ని డెప్త్ ని ప్రజెంట్ చేస్తోంది. ఈ అద్భుతమైన పోస్టర్ అర్జున్ సర్కార్ జర్నీ, అతని ట్రాన్స్ పర్మేషన్ పై క్యురియాసిటీని క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తోంది.

## ‘పాంచ్ మినార్’ ఫస్ట్ లుక్



యంగ్ ట్యాలెంటెడ్ రాజ్ తరుణ్ హీరోగా రామ్ కడుముల దర్శకత్వంలో ఓ క్రైమ్ కామెడీ ఎంటర్‌టైనర్ రూపొందుతోంది. గోవింద రాజు ప్రజెంట్ చేస్తున్న ఈ చిత్రాన్ని కనెక్ట్ వంగా వీ న్ ఎల్ఎల్‌పి బ్యానర్ పై మాధవి, ఎమ్ఎస్ ఎమ్ రెడ్డి నిర్మిస్తున్నారు. అందరికీ న్యూ ఇయర్ విషెస్ తెలియ జేస్తూ మేకర్స్ ఈ మూవీ టైటిల్, ఫస్ట్ లుక్‌ని రిలీజ్ చేశారు. ఈ మూవీకి ‘పాంచ్ మినార్’ అనే ఇంట్రస్టింగ్ టైటిల్ పెట్టారు. టైటిల్ ఫాంట్ చాలా ఎట్రాక్టివ్ గా వుంది. హీరో రాజ్ తరుణ్ కార్ టాప్ పై రిలాక్స్ అవుతున్నట్లు ప్రజెంట్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ అదిరిపోయింది. చెక్ షర్ట్, బ్లూ జీన్స్ ధరించి ఎనర్జిటిక్ లుక్ లో కనిపించారు రాజ్ తరుణ్. కార్ పై ఓపెన్ చేసి సూట్ కేస్ నుంచి డబ్బు గాల్లోకి ఎగరడం ఇంట్రస్టింగ్‌గా వుంది. మోషన్ పోస్టర్ లో ప్రజెంట్ చేసి థీమ్ సినిమాపై చాలా క్యురియాసిటీని పెంచింది. ఈ చిత్రంలో రాశి సింగ్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. అజయ్ ఘోష్, బ్రహ్మాజీ, శ్రీనివాస్ రెడ్డి, నితిన్ ప్రసన్న, రవి వర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు.



## తుది దశకు చేరుకున్న ‘7జి బృందావన కాలనీ 2’ చిత్రీకరణ

దక్షిణ భాషా చిత్రాలలో కల్ట్ క్లాసిక్ సినిమాగా నిలిచిన వాటిలో ‘7జి బృందావన కాలనీ’ చిత్రం ఒకటి. సినిమా విడుదలై రెండు దశాబ్దాల వుతున్నా, ఇప్పటికీ ఎందరికో అభిమాన చిత్రంగా ఉంది. అలాంటి కల్ట్ క్లాసిక్ చిత్రానికి సీక్వెల్ గా ‘7జి బృందావన కాలనీ 2’ రూపొందుతోంది. శ్రీ సూర్య మూవీస్ పతాకంపై పలు అద్భుతమైన బ్లాక్ బస్టర్ చిత్రాలను అందించిన ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రేక్షకులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సీక్వెల్ చిత్రీకరణ తుది దశకు చేరుకుందని నూతన సంవత్సరం సందర్భంగా చిత్ర బృందం ప్రకటించింది. ‘7జి బృందావన కాలనీ 2’ చిత్రానికి ప్రముఖ దర్శకుడు సెల్వరాఘవన్ దర్శకత్వం వహిస్తున్నారు. కట్టిపడేసే కథాకథనాలు, హత్తుకునే భావోద్వేగాలతో ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని అందించేలా అద్భుతంగా ఈ సీక్వెల్‌ను తెరకెక్కిస్తున్నారు. మొదటి భాగంలో తన అద్భుతమైన నటనతో ప్రేక్షకుల మనసు గెలిచిన రవికృష్ణ, మరోసారి తనదైన శైలిలో మెప్పించడానికి సిద్ధమవుతున్నారు. ఆయన సరసన అనశ్వర రాజన్ నటిస్తున్నారు.

## ఏప్రిల్ 10న వరల్డ్ వైడ్ ‘జాక్’



డీజే టిల్లు ఫ్రాంచైజీ చిత్రాల బ్లాక్‌బస్టర్ తర్వాత స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తోన్న మరో క్రేజీ ప్రాజెక్ట్ ‘జాక్‌లి కొంచెం క్రాక్’. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బొమ్మరిల్లు దర్శకత్వం వహిస్తున్నారు. సిద్ధు జొన్నలగడ్డ, బొమ్మరిల్లు భాస్కర్ కలయికలో సరికొత్త జోనర్‌లో ‘జాక్– కొంచెం క్రాక్’ మూవీ రూపొందుతోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బివిఎస్ఎన్ ప్రసాద్ ‘జాక్– కొంచెం క్రాక్’ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 10న గ్రాండ్ లెవల్లో రిలీజ్ కానుంది. ప్రస్తు తం ఈ మూవీ చిత్రీక రణ తుది దశకు చేరుకుంది. ఈ క్రమంలో న్యూ ఇయర్ సందర్భంగా మేకర్స్ అందరికీ విషెష్ తెలియ జేస్తూ సినిమాకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్ స్టార్ బాయ్ సిద్ధు సింపుల్‌గానే కనిపిస్తున్నా స్టైలిష్ లుక్‌లో ఆకట్టుకుంటున్నారు.

# విడుదల చేసిన స్ట్రెయిగ్ ఫిల్మ్స్ వివరాలు-2024

| రిలీజ్ డేట్ | మూవీ | ప్రొడ్యూసర్ | కంపెనీ | డైరెక్టర్ | మ్యూజిక్ | ఆర్టిస్ట్ |
|---|---|---|---|---|---|---|
| 1. 01-03-2024 | సార్కారు నౌకరి | మాధవి కోవెలముడి | ఆర్. కె. టెలీషో పి. లిమిటెడ్, | శేఖర్ గగనమౌని | శాండిల్య | ఆకాష్,భావనా వజాపండల్ |
| 2. 05.01.2024 | రాఘవ రెడ్డి | శంకర్ రావు/వెంకటేశ్వరరావు | లైట్ హౌస్ సినీ మ్యాజిక్ | మెగోటి సంజీవ్ కుమార్ | సుధాకర్ మారియో | శివ కాంతమనేని, నందిత |
| 3 05.01.2024 | ధీనామ్మా జీవితం | మురలీ కృష్ణ యల్లా | యశ్వంత్రామ స్వామి క్రియేషన్స్ | యల్లా మురళీకృష్ణ | యల్లా మురళీకృష్ణ దేవ్ బల్లాని, | ప్రియా చౌహాన్, సరిత చౌహాన్ |
| 4. 05.01.2024 | షాన్ బుసా | కుమార స్వామి | కెవై ఫిల్మ్స్ బుసా | కుమార్ యాదవ్ | కొమ్మేరా సుచిత్ | సాయి బుసా కుమార్ యాదవ్, |
| 5 05.01.2024 | ప్లాంట్ మ్యాన్ | పవన్ కుమార్ మండ్యాల | డిఎం యూనివర్సల్ స్టూడియోస్ | కె. సంతోష్ బాబు | ఆనంద్ బాలాజీ | చంద్ర శేఖర్, సోనాలి, |
| 6.01.2024 | ప్రేమ కథ | మట్టపల్లి విజయ్ కుమార్ | ఎర్రబెల్లి ప్రదీప్తంగా ప్రొడక్షన్స్ | ఎల్ఎల్పి శివ | శక్తి రెడ్డిరతన్ కిషోర్ | కె. ఎస్.డి, ధియా సిట్టేపల్లి |
| 7 12.01.2024 | హనుమాన్ | కె. నిరంజన్ రెడ్డి | ప్రైమ్ షో ఎంటర్ పి లిమిటెడ్, | ప్రశాంత్ వర్మ | అనుదీప్ | దేవ్/గౌరా హరి/కృష్ణ సౌరభ్ |
| 8 12.01.2024 | గుంటూరు కారం | ఎస్. రాధాకృష్ణ | హారిక హాసిని క్రియేషన్స్ | త్రివిక్రమ శ్రీనివాస్ | ఎస్. తమన్ | మహేష్ భ బు, మీనాక్షి చౌదరి |
| 9.13.01.2024 | సెయింధావ్ | వెంకట్ బోయినపల్లి | నిహారిక ఎంటర్టైన్మెంట్స్ | శైలేష్ కోలాను | సంతోష్ నారాయణన్ | వెంకటేష్, శ్రద్ధా శ్రీనాథ్,రుహానీ |
| 10.14.01.2024 | నా సామీ రంగా | చిత్తూరు వెంకట శ్రీనివాసరావు | శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ | విజయ్ బిన్నీ | కీరవాణి | నాగార్జున, అల్లరి నరేష్, రాజ్ |
| 11.20.01.2024 | కొత్తా రంగుల ప్రాంచం | దాసరి రేఖా | శ్రీ పిఆర్ మూవీస్ | పృథ్వీ ఆదిత్య | రామ్ పృథివ్, | క్రాంతి కృష్ణ, శ్రీలు దాసరి, |
| 12.26.01.2024 | బి 4 వివాహం | వై. జగదీశ్వర్ రెడ్డి | హనుమంతుడి సృష్టి | ఎ. శ్రీధర్ రెడ్డి | పెద్దపల్లి రోహిత్ | భరత్ బండారు, హిమా శైలజ |
| 13.26.01.2024. | 05 నిమిషాలు | చంద్రశేఖర్ | బొమ్మక్ రుద్రాన్ష్ సెల్యులాయిడ్స్ | రాజు | దుస్సా | సామ్ సిఎస్ హన్సిక |
| 14.26.01.2024 | ప్రేమలో | కోదూరి రాజేష్ | డ్రీమ్ జోన్ చిత్రాలు చందు | కొడూరి సందీప్ | | కనుగుల చందు కొడూరి, |
| 15.26.01.2024 | మూడో కను | దేవులపల్లి సునీత | సెవెన్ స్టార్ క్రియేషన్స్ | సూరత్ రాంబాబు | స్వర సాయికుమార్ | శ్రీనివాస్ రెడ్డి, నిరోష |
| 16.26.01.2024 | ఆర్. ఎ. ఎం. ఎ. సూర్య | శ్రీనాథ్ | దీపికా ఎంటర్టైన్మెంట్స్ | మిహిరం వినతేయ | ఆశ్రిత్ అయ్యంగార్ | సూర్య ఎ, ధన్య బాలకృష్ణన్ |
| 17.02.02.2024 | కిస్మత్ | రాజీ రెడ్డి | కాప్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ | శ్రీనాథ్ బడినేని మార్క్ | కె. రాబిన్ అభినవ్ | గోమటం, శ్రీనివాస్ అవసరాల, |
| 18.02.02.2024 | పుస్తకం బాలరాజు | మహ్మద్ పాషా | గ్లోబల్ సినిమాలు | శ్రీ కోనేటి | భీమ్ సిసిరోలియో | సయ్యద్ సోహైల్ ర్యాన్, అనన్య |
| 19.02.02.2024 | గేమ్ ఆన్ | వెంకట రవికుమార్ కస్తూరి | కస్తూరి క్రియేషన్స్ | దయానంద్ గెడ్డం | అభిషేక్ ఏఆర్ | గీతానంద్, నేహాల్ సోలంకి |
| 20.02.02.2024 | సంతోషకరమైన ముగింపు | యోగేష్ కుమార్ | హామ్మెక్ ఫిల్మ్స్ పి. లిమిటెడ్, | కౌశిక్ భీమిడి రవి | నిడామర్తి యష్ పూరి, | ఝాన్సీ, అపూర్వ రావు |
| 21.02.02.2024 | ధీరా చదలవాడ పద్మావతి | శ్రీ తిరుమల తిరుపతి | వెంకటేశ్వర ఫిల్మ్స్ | విక్రాంత్ శ్రీనివాస్ | సాయి కార్తీక్ లక్ష్ చదలవాడ, | నేహా పటాన్, సోనియా బన్సాల్ |
| 22.02.02.2024 | యుఆర్విఐ | యాదగిరి పయ్యవుల | సంజనా ఫిల్మ్స్ | వై. కిరణ్ లక్ష్మణ్ | సాయి శ్రుతి హరహరన్, | శ్రద్ధా శ్రీనాథ్, శ్వేత పండిట్ మైత్రీ |
| 23.02.02.2024 | నేను ప్రేమను ద్వేషిస్తున్నాను | P.V. కృష్ణ/బాలకృష్ణ బాబ్జీ రవి | రవి ఆర్ట్ ప్రొడక్షన్స్ | అంజి రామ్ | కార్తీక్ కోడకండ్ల | కార్తి రాజు, మోక్ష, షెర్రీ అగర్వాల్, |
| 24.02.02.2024 | మెకానిక్ మేకల | నాగ మునీయా | తీనాశ్రీ క్రియేషన్స్ | ఎని సాహెకర | వినోద్ యజమాన్యా | మణి సైతేజా, రేఖా నిరోష |
| 25.02.02.2024 | అంబాజీ వివాహ బంధం | బాబా సైదిరాజ్ | మొగిలినేని ధీరజ్ మొగిలినేని ఎంటర్టైన్మెంట్ ఎల్ఎల్పి | ద్రుష్యంత్ | కాతికినేని శేఖర్ చంద్ర | సుహాస్, శివాని నాగరం, శరణ్య |
| 26.08.02.2024 | యాత్ర-2 | రెడ్డిమేక వెంకట శివరామి/వారణాసి రెడ్డి | మహేంద్ర శ్రీ ఆటం లీవ్స్ ఎ స్టోరీ ఎల్ఎల్పి | మహి వి. రాఘవ్ | సంతోష్ నారాయణన్ మమ్ముట్టి, | జీవా, కేతకి నారాయణ్ |
| 27.09.02.2024 | ఈగల్ | వివేకానంద | పీపుల్ మీడియా ఫ్యాక్టరీ | ఎల్ఎల్పి కార్తీక్ ఘట్టమనేని | దావ్జాండ్ రవితేజ, | నవదీప్, కావ్య తప్పర్, మధు, |

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044